ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT


బుధవారము, జూలై 24, 2002

11శా. స. VIII స. వాల్యూం -- VII సంబరు -- 2

శకసంవత్సరము - 1924, శ్రావణం - 2

**WEDNESDAY, THE 24th JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VII No. - 2**

***2- SRAVAN , 1924 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఎనిమిదవ సమావేశము : ఎనిమిదవరోజు )**

**బుధవారము, జూలై 24, 2002**

**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

------

24-7-2002

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
7. ఆర్థికశాఖామంత్రి స్టేట్‌మెంట్
   ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి గురించి
8. ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్
   చదువుల పండుగ కార్యక్రమము గురించి

////

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందింది.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, గోదావరి నదిపైన దేవాదుల లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సంవత్సరం అయిపోయినది . వెనుకబడిన తెలంగాణా ప్రాంత ప్రజలు విశ్వసించలేని స్థాయికి వస్తుంది. దయచేసి ఈ ప్రాజెక్టు

విషయంలో మనం చర్చించవలసిన అవసరం వుంది. వెంటనే చర్చించిన తర్వాత దీని పైన ప్రభుత్వం ఏమి చేసింది ఒక స్టేట్‌మెంటు ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి(మడకసిర): అధ్యక్షా, చైనా ఎలక్ట్రిక్ మీటర్సు కొనుగోలులో కోట్లాది రూపాయలు గోల్‌మాల్ జరిగింది.

(అంతరాయం)

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding purchase of single phase electronic meters with World Bank funds from M/s. Shanxi-China Company causing loss of crores of rupees to the A.P. Transco - has been disallowed.

Second Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding failure to solve various problems of government and aided school teachers in the State - has been disallowed.

Third Adjournment Motion given notice of by Sri N. Indrasena Reddy and others regarding non-taking up of Devadula Lift Irrigation Project on Godavari River, even after lapse of one year - has been disallowed and

Fourth Adjournment Motion given notice of by Sri K. Chandrasekhar Rao and others regarding purchase of single phase electronic meters with World Bank funds from M/s. Shanxi-China Company causing loss of crores of rupees to the A.P. Transco - has been disallowed.

You please come in another form, I will definetly allow you to discuss.

శ్రీ ఆర్.పాపారావు(సిరిసిల్ల): అధ్యక్షా, చైనా ఎలక్ట్రిక్ మీటర్ల కొనుగోలులో గోల్‌మాల్ జరిగింది.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, దేవాదుల ప్రాజెక్టు ఏమైనది? హడావుడిగా శంకుస్థాపన చేశారు. గోదావరి నీరు అంత సముద్రం పాలు అవుతుంది. ఇంతవరకు ఏమి చర్య తీసుకున్నారు.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి(నల్గొండ): అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి రైతులుపైన చిత్తశుద్ధి లేదు. చైనా ఎలక్ట్రిక్ మీటర్లపైన అభిమానం ఎందుకో మాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, దేవాదుల ప్రాజెక్టు పైన వెంటనే చర్చ జరగాలి. వరంగల్ జిల్లాకు మంత్రి పదవి ఇచ్చారు. మంత్రి పదవి కాదు , దేవాదుల ప్రాజెక్టు పైన స్టేట్‌మెంటు ఇప్పించాలి.

శ్రీ ఎం .ధర్మారావు(హన్మకొండ): అధ్యక్షా, దేవాదుల ప్రాజెక్టు పైన వెంటనే స్టేట్‌మెంటు ఇప్పించాలి.

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్(ఆసిఫ్‌నగర్):అధ్యక్షా, చైనా ఎలక్ట్రిక్ మీటర్లు కొనుగోలు ఇంత పెద్ద కథ ఉంది అంటే మేము చైనా వెళ్లే వాళ్లము కాదు, ఎరక్కపోయి ఇరుక్కున్నాము.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, స్టేట్‌మెంటు ఇప్పించండి.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. ప్లీజ్, సబ్జెక్టులోకి అయితే ఎవరు వెళ్లవద్దు .

SRI Y. RAMAKRISHNUDU: So far as the statement is concerned, the government is prepared to give provided they come in an appropriate form. వారిని 304, 74లోనో రమ్మనమనండి, వచ్చినప్పుడు గవర్నమెంటు ఈజ్ ప్రెపేర్డు టు ఆన్సర్.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:అధ్యక్షా, మంత్రిగారు ఇంకో ఫామ్‌లో రమ్మన్నారు. టైము లేదు, రెండు రోజులే ఉన్నది. స్టేటుమెంటు ఇవ్వడమనేది కొన్ని ఇంపార్టెంటు ఇష్యూస్‌లో ఆనవాయితీగా వస్తున్నటువంటిది. దయచేసి మంత్రిగారు పాజిటివ్‌గా రియాక్టు అయి ఎలక్ట్రిక్ మీటర్ల విషయలో స్టేట్‌మెంటు ఇవ్వమనండి. మీకు ఏమి దాపరికంలేనప్పుడు స్టేట్‌మెంటు ఇవ్వడానికి జంకాల్సిన అవసరం లేదు. యు ప్లీజ్ కమ్ అప్ విత్ ఎ స్టేట్‌మెంటు

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఇంకా 2,3 రోజుల్లో అసెంబ్లీ సమావేశాలు పూర్తి కావాల్సి వస్తున్నాయి. లాస్టు డే పెండింగ్ ప్రాజెక్ట్సు తీసుకుంటామని అన్నారు. దేవాదుల ప్రాజెక్టుల విషయంలో స్పెసిఫిక్ డిటైల్సు ఇవ్వమనండి. దాని మీద ఆ రోజు చర్చిస్తాము సరిపోతుంది.

మేడమ్ స్పీకర్: పెడింగ్ ప్రాజెక్ట్సు మీద చర్చ లేదండీ, 26వ తారీఖున క్వొశ్చన్ అవర్ తరువాత సీజనల్ కండిషన్సు మీద చర్చ, 27వ తారీఖున క్వొశ్చన్ అవర్ తరువాత ముఖ్యమంత్రి హామీల పైన చర్చ ఉన్నది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, దేవాదుల ప్రాజెక్టుపైన కూడా హామీ ఉన్నది. కాబట్టి దాని విషయంలో స్పెసిఫిక్‌గా రమ్మనమనండి సరిపోతుంది.

మేడమ్ స్పీకర్: మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడితే హువిల్ సె నో?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఆరోజు దీని విషయంలో వివరాలు తీసుకొని వచ్చి చెబితే సరిపోతుంది.

ఉ.8.40

SRI N. RAGHUVEERA REDDY: You please direct them Madam. వారెందుకు భయపడుతున్నారో నాకు అర్థంకావటంలేదు. ఈ రూ.11 కోట్లు ఎవరి జేబులలోకి వెళ్లాయి?

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి. క్వశ్చన్ అవర్ పోతుంది, 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ మాత్రమే. తరువాత షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ కూడా ఉన్నాయి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఈ రూ.11 కోట్లు దుర్వినియోగం అయిన విషయంలో మీకు బాధ ఉన్నది. మీరు బయటకు వస్తే మాకంటే బాగా మాట్లాడతారు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: Question No.4537-Q, Minister for Women and Child Welfare.

### లంబాడా తండాలలో అంగన్‌వాడి కేంద్రాల ఏర్పాటు

ప్రశ్న నెం.61 (4537-క్యు)

సర్వశ్రీ బి. సత్యనారాయణమూర్తి(పర్వాడ), కొండబాల కోటేశ్వరరావు(మధిర), రెడ్డి సత్యనారాయణ(మాడుగుల), డి. ఉమామహేశ్వరరావు(నందిగామ) – గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమశాఖామంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) లంబాడ తండాలలో, ముఖ్యంగా 200 కంటే ఎక్కువ జనాభా ఉన్న తండాలలో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) లంబాడా తండాలకు అంగన్‌వాడీలు ఉపయోగపడుతున్నందున 5500 అంగన్‌వాడి కేంద్రాలకు అనుమతి ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరిన విషయం వాస్తవమేనా?
ఇ) అయినచో, ఆ కోరికను కేంద్రప్రభుత్వం అంగీకరించిందా? ప్రస్తుతం ఆ విషయం ఏ దశలో ఉంది?

**మహిళా, శిశు సంక్షేమశాఖామంత్రి (శ్రీమతి ఎస్. సరస్వతి):**

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ) కేంద్రప్రభుత్వంనుండి ఆమోదం అందవలసి ఉంది.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి: తమరిద్వారా కొన్ని విషయాలు తెలియచేయవలసినదిగా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను. 2001-02 బడ్జెట్‌లో కేటాయించమని మనం కేంద్రప్రభుత్వానికి పంపించాము. 2002-03 బడ్జెట్‌లోనైనా సరే దీనిని ప్రతిపాదించారా? మన ముఖ్యమంత్రిగారి కృషివలన వరల్డ్‌బ్యాంక్ సహాయంతో ఐ.సి.డి.ఎస్. సెంటర్స్ ఎన్నో వచ్చాయి. జిల్లాస్థాయిలో ఎరస్ట్‌వైల్ సమితులను మనం ఏవిధంగానైతే టేకప్ చేస్తున్నామో ఆ కేటగిరీలో, ఆ గ్రాంట్స్‌తో ట్రైబల్ వెల్ఫేర్ మండలాలను మనం టేకప్ చేస్తున్నామా, లేదా? గిరిజనులకు సరైన పౌష్టికాహారం లేక మలేరియావంటి విషజ్వరాలు సోకుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఈ సీజన్‌లో వర్షాలు లేనందున వారికి ఏరకమైన పనిలేనందువలన సరైన పౌష్టికాహారం అందక శిశుమరణాలు, గర్భిణీ స్త్రీల మరణాలు సంభవిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే ఆ విషయంలో, గిరిజనులకు పౌష్టికాహారం కల్పించే విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తమరిద్వారా తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతి: గౌరవసభ్యులు సత్యనారాయణమూర్తిగారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలోని లంబాడా తండాలలో పౌష్టికాహార లోపంవలన మలేరియావంటి వ్యాధులు ఎటాక్ అవుతున్నాయని చెప్పారు. ట్రైబల్ ఏరియాస్‌లో ఈనాటివరకు 29 ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్‌లు ఏర్పాటుచేయటం జరిగింది. ఈ 29 ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్‌లలో దాదాపు 3,000 అంగన్‌వాడీ సెంటర్స్ ఉన్నాయి. అక్కడ ఉన్నటువంటి మహిళలు, పిల్లలు చాలామందికి పౌష్టికాహారం అందచేస్తున్నాము. అదేవిధంగా లంబాడా తండా ప్రాంతాల్లో, ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలోని కొన్ని ప్రాంతాల్లో ఊర్లకు దూరంగా ఉన్న తండాలలో ప్రత్యేకమైన ప్యాకేజ్ తీసుకురావాలనే ఉద్దేశ్యంతో 5500 అంగన్‌వాడీ సెంటర్స్ కోసం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాము.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ క్రింద ఎన్ని ప్రాజెక్ట్‌లు పనిచేస్తున్నాయి? ఆయా ప్రాజెక్ట్‌లలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి? ఈ కేంద్రాల్లో ఎంతమంది సూపర్‌వైజర్స్, వర్కర్స్ పనిచేస్తున్నారు? ఈ సంవత్సరం క్రొత్తగా ఎన్ని ప్రాజెక్ట్స్ ఇచ్చారు? వీటిలో నియామకాలు ఎప్పుడు పూర్తిచేస్తారు? అంగన్‌వాడీ కేంద్రాలు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎంత కేటాయిస్తున్నాయి?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మేడమ్ నేను ప్రాతినిధ్యం వహిస్తున్న మడకశిర నియోజకవర్గంలో ఎస్.సి., ఎస్.టి. పాపులేషన్ చాలా ఎక్కువగా ఉన్నది. 334 హేబిటేషన్స్ అక్కడ ఉన్నాయి. ఇప్పటికి అక్కడ 250 అంగన్‌వాడీ సెంటర్స్ ఉన్నాయి. నా నియోజకవర్గంలో దళితులు, ఎస్.సి., ఎస్.టి., గొల్లవారి, వడ్డెరవారి నివాస ప్రాంతాలు ఇంకా ఉన్నాయి. మరో 100 అంగన్‌వాడీ సెంటర్లు లేనటువంటి చోట్ల ఇవ్వాలని కోరుతున్నాను. అవన్నీ కావాలని మంత్రిగారికి ఆల్‌రెడి రిప్రజెంట్ చేశాను. ఢిల్లీ పంపామని చెప్పారు. మొన్న క్రొత్తగా వచ్చాయని తెలిసింది. క్రొత్తగా అవి వచ్చాయా, లేదా? క్రొత్తగా 100 అంగన్‌వాడీ సెంటర్స్‌ను ఎప్పటిలోగా మంజూరుచేయించగలరో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో అంగన్‌వాడీ సెంటర్స్‌లేని లంబాడా తండాలు అనేక వందలు, వేల సంఖ్యలో ఉన్నాయి. గిరిజనులు సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలు. వారికి పరిపుష్టి కలిగిన పౌష్టికాహారం అందించవలసిన అవసరం ఉన్నది. గర్భిణీ స్త్రీలకు, శిశువులకు పౌష్టికాహారం అందించే పథకం ఇది. ఖమ్మం జిల్లాలోని భద్రాచలం నియోజకవర్గంలో 616 గ్రామాలకుగాను కేవలం 350 మాత్రమే ఉన్నాయి. 200, 300 మంది జనాభా ఉన్నచోట అంగన్‌వాడీ సెంటర్స్ ఇస్తారా, లేదా? మిగిలి ఉన్న గిరిజన గ్రామాల్లో కూడా ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ సెంటర్స్ మంజూరుచేయాలని కోరుతున్నాను.

ఉ.8.50

శ్రీ కొండబాల కోటేశ్వర రావుః అధ్యక్షా, 5500 అంగన్‌వాడీ కేంద్రాలకు అనుమతి కోసం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. మా ఖమ్మం జిల్లాఎక్కువగా ఏజన్సీ ప్రాంతం. జిల్లాలో వున్న46 మండలాలో 28 మండలాలు కేవలం గిరిజన ప్రాంతాలుగా వున్నాయి. అయితే మా జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయబోయే అంగన్‌వాడి కేంద్రాలను జిల్లాలో కవర్ కాని మిగతా గిరిజన ప్రాంతాలను కవర్ చేస్తారా అని మంత్రి గారినితెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడి(సాయంపేట)ః అధ్యక్షా, లంబాడీ తాండాలలోని గిరిజనులు ఎక్కువగా తమ పిల్లలను అమ్ముకుంటున్నారు. అందుకు కారణం వాళ్లు తమ పిల్లలకు సరియైన పౌష్టికాహారం ఇవ్వలేకపోవడమే. ఎందుకంటే వాళ్ల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడమే కాక వాళ్లు వూరికి దూరంగా నివసించడం కూడా ఒక కారణం. వారి పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం ఈ కేంద్రాలను అన్ని గిరిజన తండాలలో తప్పనిసరిగా ఏర్పాటు చేసే ఆలోచన చేస్తారా అని మంత్రి గారినిఅడుగుతున్నాను. కొత్తగా ఏర్పాటు చేయతలపెట్టిన కేంద్రాల అనుమతి విషయంలో కేంద్రప్రభుత్వం వాటిని త్వరలో మంజూరు చేయడానిగి తగిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ రెడ్డి సత్యనారాయణః అధ్యక్షా, ఈ అంగన్‌వాడి కేంద్రాలు గిరిజన ప్రాంతాలలోని పిల్లలకు పౌష్టికాహారంతో పాటు పరిశుభ్రత, క్రమశిక్షణ అందించే ఒక చక్కటి కార్యక్రమం . ఇందులో చిన్నపిల్లలకు కోడిగుడ్డు, పాలు ఇచ్చినట్లయితే వాళ్ల ఆరోగ్యం ఇంకా బాగుంటుంది. ఆతరువాత వాళ్లకుఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సమయంలో డ్రాపవుట్స్ లేకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత కూడా వుంది.

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి(పెద్దపల్లి)ః అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలోని పిల్లలకు పోలియో తదితర వ్యాధుల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకున్నట్లయితే వాళ్ల భవిష్యత్తు బాగుంటుంది. కాబట్టి వాళ్లకు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకుంటున్న ఇలాంటి కేంద్రాలను అన్ని చోట్లా ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః అధ్యక్షా, రాష్ట్రంలో అంగన్‌వాడి కేంద్రాలను పాత సమితుల ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల ఈ ప్రాజెక్టు వున్నప్పటికీ కొన్ని గ్రామపంచాయతీలు కవర్ కాకుండా వున్నాయి. కాబట్టి ప్రాజక్టు వున్నప్పటికీ కవర్ కాకుండా వున్న గ్రామపంచాయతీలనన్నిటిని కూడా కవర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.వెంకటరెడ్డి(సుజాతానగర్)ః అధ్యక్షా, మా ఖమ్మం జిల్లాలోని నాలుగు డివిజన్లలోనూ మూడు డివిజన్లు గిరిజన ప్రాంతాలే. నా నియోజకవర్గంలో 200 తండాలుంటే అందులో సగం మాత్రం ఈ ప్రాజెక్టు క్రింద కవర్ అయ్యాయి. కాబట్టి కవర్ కాని మిగతా తాండాలను కూడా ఈ ప్రాజెక్టు క్రింద తీసుకురావాలని కోరుతున్నాను.

డా.జి.ఉమ(తెనాలి)ః అధ్యక్షా, కొత్తగా శాంక్షన్ అయిన ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టుల్లో తెనాలిలో కూడా అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే పాత సమితుల ప్రాతిపదికన ఏర్పాటైన సెంటర్లలో కవర్‌కాని స్లమ్ ఏరియాలను కూడా దీనికి వర్తింపచేస్తారా?

SRI YOUNIS SULTAN (Khammam): Madam Speaker, there were two units of Anganwadi Centres in my Khammam constituency which is the district headquarters. I regret to say that out of two centres, one is closed down recently. In this regard, I have given a representation to the Hon'ble Chief Minister for revival of the said closed centre. Therefore, I request the Government to kindly reopen the Anganwadi Centre immediately which is closed down.

శ్రీమతి ఆర్.శోభ (మదనపల్లి)ః అధ్యక్షా మా మదనపల్లి నియోజకవర్గంలో 120 కేంద్రాలను మంజూరు చేయవలసిందిగా గతంలో ఎన్నోసార్లు కోరడం జరిగింది. అవి ఎప్పటిలోగా మంజూరు చేస్తారు?

శ్రీ ఎమ్. ధర్మారావుః అధ్యక్షా మా వరంగల్ జిల్లాలోని హనుమకొండ డివిజన్ పరిధిలో ఈ ప్రాజక్టును మంజూరు చేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అవి ఏ దశలో వున్నాయో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. జనార్థన్(చిన్నూరు)ః అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ 5500 కేంద్రాలమంజూరుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. మనం గత బడ్జెట్‌లోనే వాటికి ప్రతిపాదనలు చేసి పంపించడం జరిగినప్పటికీ అవి ఆ బడ్జెట్‌లో ఇన్‌క్లూడ్ కాలేదు. కనీసం ఈ బడ్జెట్ అయినా ఇన్‌క్లూడ్ కావడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ బండారు సత్యానంద రావుః అధ్యక్షా, మొదటిసారిగా ఏర్పాటు చేసిన ఈ అంగన్‌వాడి కేంద్రాలను జనాభా దామాషా ప్రాతిపదికన ఏర్పాటు చేయలేదు. కాని ఆ తరువాత ఏర్పాటు చేసిన కేంద్రాలను వెయ్యి మంది జనాభాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. నా నియోజకవర్గంలో 90 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మరి ఆ వె య్యి జనాభా ప్రాతిపదికన చూసినట్లయితే ఇంకా 70 కేంద్రాలను ఏర్పాటు చెయ్యవలసివుంటుంది. కాబట్టి నా నియోజకవర్గంలో మిగతా70 కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎస్.సరస్వతిః అధ్యక్షా, గౌరవసభ్యులు సత్యనారాయణ మూర్తి గారు,రాజయ్య గారు, కొండబాల కోటేశ్వర రావు గారు, ఉమామహేశ్వర రావు గారు, రెడ్డి సత్యనారాయణ గారు, ధర్మారావు గారు, రామకృష్ణా రెడ్డి గారు, యూనిస్ సుల్తాన్ గారు, జనార్థన్ గారు, వెంకటరెడ్డి గారు, అచ్చన్నాయుడు గారు, సత్యానందరావు గారుతదితరులు ఈ ప్రశ్న గురించి వివరణలు అడగడం జరిగింది. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ఐ.సి.డి.ఎస్.ప్రాజక్టులు 351 ఉన్నాయి. అందులో 251 ప్రాజెక్టులు పాతవి. గత 17వవిడత జన్మభూమిలో మహిళాశిశు జన్మభూమిని జరపడం జరిగింది. అప్పుడుమరో వంద ప్రాజెక్టులను మంజూరు చేయడం జరిగింది. మొదటి 251 ప్రాజెక్టుల క్రింద 5 లక్షల 90 వేల మంది మహిళలు, 25 లక్షల 67 వేల మంది పిల్లలుకవర్ అయ్యారు. చాలామటుకు తాండాలలో ఎక్కువగా అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రపోజల్స్ పంపించడం జరిగింది. అందులో దాదాపుగా 471 తాండాలు కవర్‌అయ్యాయి. రెండవ సారి ఏర్పాటు చేసిన ప్రాజెక్టులో 14 లక్షల వరకు మహిళలు, 62 వేల మంది వరకు పిల్లలు కవర్ అయ్యారు. ఇందులో 351 తాండాలు కవర్ అయ్యాయి. వీటిని జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేయడం జరిగింది. అయితే జనాభా ఎక్కువగా వున్న చోట వీటిని ఎక్కువ ఏర్పాటు చేయడానికి అవకాశముంది. ఎక్కడ జనరల్ పాపులేషన్ వెయ్యి మంది వుంటే అక్కడ ఒక సెంటర్ ఏర్పాటు చెయ్యడానికి అవకాశముంది. అయితే ఎస్సీ, ఎస్టీలున్న చోట కేవలం 500 జనాభాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసే అవకాశమంది. అయితే గతంలో పాత బ్లాకుల ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అందువల్ల ఆవిధంగానే ఆ సెంటర్లు మంజూరు కావడం జరిగింది. అయితే ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసే కేంద్రాలలో అర్బన్ ప్రాంతాలు, స్లమ్స్ కూడా కవర్ అయ్యే అవకాశముందని గౌ.సభ్యులకు తెలియజేయడమైనది.
ఉ.9.00

ఆ రకంగా కూడా డిపార్టుమెంటు తరపున ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సునీతా లక్ష్మారెడ్డి మరియు ఇతర సభ్యులు మాట్లాడుతూ, ట్రైబల్ ఏరియాలలో, తండాలలో చిన్న పిల్లల విక్రయం ఎక్కువగా జరుగుతోంది, దీనిక ప్రధాన కారణం వారి వెనుకబడిన తనమని వారు చెప్పారు. ఆ ఏరియాలలో పిల్లల, మహిళల సంరక్షణ కోసం వాళ్లలో అవేర్‌నెస్‌ను తీసుకరావాలనే ఉద్దేశ్యంతో నాలుగు డిపార్టుమెంట్ల కోఆర్డినేషన్‌తో కొన్ని ప్రోగ్రాములు టేకప్ చేస్తున్నాం . పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన వెలుగు కార్యక్రమంలో కూడా కొన్ని అంగన్‌వాడీ సెంటర్లు కవర్ అయ్యే అవకాశం వుంది. ఎడ్యుకేషన్, హె ల్త్, సోషల్ వెల్ఫేర్

మరియు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్లతో కలిసి ట్రెబల్ ఏరియాలలో, తండాలలో నివశించే ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకరావడానికి కొన్ని కార్యక్రమాలు ఆ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జె. రత్నాకర్ రావు(బుగ్గారం)ః అధ్యక్షా, అధ్యక్షా, అంగన్ వాడి కార్యకర్తల నియామకానికి సంబంధించి 18సంవత్సరాల వయస్సు, ఏడవ తరగతి పాసై ఎనిమిది వరకు చదువుకుని వుంటే చాలని గతంలో వుండేది. కాని ఇప్పుడు దాన్ని మార్చి, 20 సంవత్సరాల వయస్సుండాలని, పదవ తరగతి పాస్ కావాలని అంటున్నారు. దీంతో చాలా ఇబ్బందులు వస్తున్నాయి. పదవ తరగతి పాసైన వాళ్ల లేక, చదువు చెప్పే వాళ్ల లేక, వేరే ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇంతకు ముందు వుండే వ్యవస్థనే కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతిః అధ్యక్షా, ఆ ప్రాంతంలో వున్న ఎడ్యుకేషన్, అక్కడి వారి వెనుకబడిన తనాన్ని బేస్ చేసుకుని, క్వాలిఫికేషన్స్ విషయంలో కొంత సడలింపు ఇవ్వడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## పేరుకుపోయిన చేనేత నిల్వలు

**ప్రశ్న నెం . 62(4537-డి)**

**శ్రీ నోముల నరసింహయ్య, శ్రీ సున్నం రాజయ్య** – గౌరవనీయులైన చేనేత, జౌళి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) చేనేత వస్త్రాల నిల్వలు పేరుకపోయిన విషయం , పని లేని కారణంగా చేనేత కార్మికులలో ఏర్పడిన కరువు పరిస్థితుల విషయం ప్రభుత్వానికి తెలుసునా?

ఆ) అయితే, పేరుకపోయిన సరుకును తరలించడానికై, చేనేత కార్మికులకు జీవనోపాధి ఉండేలా చూడడానికి తీసుకున్న, తీసుకోవడానికి ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

**చేనేత,జౌళి శాఖా మంత్రి(శ్రీ పడాల భూమన్న)ః**

అ) రాష్ట్రంలోని కొంతమంది చేనేత కార్మికుల వద్ద కొన్ని నిల్వలు పేరుకపోయిన మాట వాస్తవం .

ఆ) నిలువలు పేరుకపోయినట్లుగా తెలిసినపుడు వాటిని కొనుగోలు చేయవలసిందిగా ఆప్కోను ప్రభుత్వం ఆదేశించింది. సహకార పరిధిలోపల, బయట రాష్ట్రంలో వున్న కొంతమంది చేనేత కార్మికుల నుండి నిలువలను పేరుకపోయినపుడు వాటిని కొనుగోలు చేయడానికి ఆప్కోకు రివాల్వింగ్ ఫండ్‌గా రూ. 5.00 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

పేరుకపోయిన వారి నిలువలను విక్రయించడానికి వీలుగా ప్రభుత్వం 31.7.2002 వరకు ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాలకు 20 శాతం డిస్కౌంటును అనుమతించింది.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా,మంత్రిగారు 'ఎ' కు సంబంధించి అవునండీ అని కాస్త మంచి సమాధానం చెప్పారు. నేను కొన్ని విషయాలను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, వాటికి మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ నిల్వలకు సంబంధించి ఖరీదు చేసే తీరు ఒకసారి మనం గమనిస్తే, 1994లో రూ. 110కోట్ల విలువగల నిల్వలను ఖరీదు చేశారు. 98-99లో రూ. 62కోట్లు, 99-2000లో రూ. 57కోట్లు, గత సంవత్సరం రూ. 14కోట్ల విలువ గల నిల్వలను కొనుగోలు చేశారు.

ఇప్పుడేమో రూ. 5కోట్ల నిల్వలను ఖరీదు చేస్తున్నామన్నారు. మెదక్‌లో ఒక కోటి రూపాయల నిల్వలు మిగిలి పోయాయి. మరొక విషయం ఏమంటే ఈ మిల్లు రంగానికి, కోన్ యార్న్‌కు ఆరు నెలలకు మాత్రమే ఎక్సైజ్ ట్యాక్స్ పే చేసేలా వుండేది. మిల్లు, పవర్ లూమ్స్‌కు తగ్గించినట్లుగానే చిలుప నూలుకు కూడా అదే వర్తింపజేయడం జరిగింది. అయితే ఎన్‌డిఏ గవర్నమెంటు వచ్చిన తర్వాత దాన్ని వదలేసింది. ఇది నిజమా, కాదా? ఎక్సైజ్ ట్యాక్స్ 9.2శాతం వేయడం వల్ల పది శాతం ఈ ఉత్పత్తుల మీద భారం పడుతోంది. అవునా, కాదా? మార్చి 8 న సౌత్ ఇండియన్ మిల్స్ అసోసియేషన్ మీటింగు జరిగిన సందర్భంలో దొరైస్వామి గారు ఈ రకమైన వాటికి రెడక్షన్ ఇస్తామన్నారు. కాని అది జరగడం లేదు, అవునా, కాదా? ఆసుపత్రులకు, జైళ్లకు, ఆశ్రమ పాఠశాలలకు, ఆర్‌టిసికి సంబంధించినంత వరకు గతంలో రూ. 30కోట్ల విలువైన చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసేవారు. అది ఇప్పుడు అసలే లేకుండా పోయింది. నిజమా, కాదా? 1991లో సింథటిక్, ఫైబర్ తదితర మిల్ మేడ్ ఉత్పత్తుల పైన గతంలో 167శాతం దిగుమతి పన్ను వుండేది. అయితే 1995లో 40 శాతానికి, 1996లో 46శాతానికి, ఇప్పుడైతే 25శాతానికి అది తగ్గిపోయింది. ఈ వస్త్రాలకు పూర్తిగా ధరలు తగ్గిపోవడం వల్ల కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. అవునా, కాదా? ఇప్పుడున్న పరిస్థితుల్లో చేనేత రంగాన్ని, చేనేత కార్మికులను రక్షించాలంటే ఖచ్చితంగా మీరు వున్న నిల్వలన్నింటినీ కొనుగోలు చేయాలి. రూ. 300 కోట్ల విలువ గల నిల్వలు మన దగ్గర పేరుకపోయాయి. ఇప్పటికే చేనేత కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, కావున వెంటనే వాటిని కొనుగోలు చేయాలని కోరుతున్నాను. ఇప్పటివరకు దాదాపుగా మూడు వందల మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గతంలో ఖరీదు చేసినట్లుగా ఇప్పుడు కూడా చేస్తారా? లేదా? రూ. 5కోట్ల ఇస్తున్నామన్నారు, అవి ఏ మూలకు సరిపోతాయి? రూ. 300కోట్ల నిల్వలు అక్కడ వున్నాయి. పెద్ద చీర నేయడానికి ఒక చిన్న కండె సరిపోతుందా? దయచేసి మంత్రిగారు నేను అడిగిన వాటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పడాల భూమన్నః అధ్యక్షా, గౌరవ సభ్యులు నోముల నరసింహయ్య మాట్లాడుతూ, రూ. 5కోట్ల సరుకును కొనుగోలు చేస్తున్నామని చెప్పినట్లుగా వారు చెప్పారు. రూ. 5కోట్లు అన్నది రివాల్వింగ్ ఫండ్ . అధ్యక్షా, ఇప్పుడు ఆప్కో దగ్గర చాలా డబ్బులున్నాయి. రు. 20కోట్ల సేల్స్ ఇంతవరకు చేసింది. గతంలో ప్రతి సంవత్సరం రూ. 6కోట్ల నష్టాలకు గురవుతుండేది. దానికి భిన్నంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి గారి ఆధ్వర్యంలో, వారి ఆదేశాల ప్రకారం ఆప్కోను రీస్ట్రక్చర్ చేసిన తర్వాత, పది సంవత్సరాల నుంచి నష్టాలలో నడుస్తున్న సంస్థ మొట్టమొదటి సారిగా ఇప్పుడు లాభాల దిశలో నడుస్తోంది. 2000-2001 సంవత్సరంలో రూ. 20.54కోట్ల సేల్స్ అయితే, ఖర్చు మాత్రం రూ. 15.75కోట్లు మాత్రమే జరిగింది. అదే మాదిరిగా 2001-2002లో సేల్సును రూ. 60కోట్లకు పెంచడం జరిగింది. సేల్స్ పెంచడమే గాకుండా ఖర్చు ను కూడా రూ. 9.35కోట్లకు తగ్గించడం జరిగింది. గతంలో కంటె ఇప్పుడు ఖర్చును తగ్గించాము. పది సంవత్సరాల నుంచి నష్టాలలో నడుస్తున్న సంస్థ మొట్టమొదటిసారిగా ఈనాడు అది లాభాల దిశలో నడుస్తోంది. గత సంవత్సరం రూ. 17 లక్షల లాభాలతో నడిచింది. 2002-2003 ను తీసుకుంటే, ఈ క్వార్టర్‌లో, గత సంవత్సరంతో పోల్చినపుడు రూ.2.83కోట్ల సేల్స్ అయింది, పరిస్థితి ఇంకా మెరుగుపడి రూ. 10కోట్ల సేల్స్ చేయడం జరిగింది.
ఉ.9.10

గత సంవత్సరం రు.2.83 కోట్ల సేల్స్ అయితే ఈ సంవత్సరం రు.10 కోట్ల సేల్స్ చేసింది. మొదటిసారిగా కోపరేటివ్ ఫోల్డ్, అవుట్‌సైడ్ కోపరేటివ్ ఫోల్డ్‌లో వీవర్స్ దగ్గర ఉన్న అక్యుమలేటెడ్ స్టాక్స్‌ను క్లియర్ చేయడానికి చర్యలు చేపట్టలేదు. పోచంపల్లి, పెడన, మహబూబ్‌నగర్‌లోని గద్వాల్‌లో అక్యుమలేటెడ్ స్టాక్ అయిందని, అది అమ్ముడుపోవడం లేదని , వీవర్సుకు ఉపాధి కలగడం లేదని ప్రభుత్వం స్పందించి వెంటనే ఆప్కోకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారి దగ్గర ఉన్న క్యాష్ బ్యాలెన్స్ యూటిలైజ్ చేస్తే అదనంగా రు.5కోట్లు రివాల్వింగ్ ఫండ్‌గా ఇచ్చాము. రు.5 కోట్లకే పరిమితం చేశామనడం సరి అయింది కాదు. ఆంధ్రప్రదేశ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్లందరికీ, కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. వీవర్స్ దగ్గర ఉన్న నిల్వలను క్లియర్ చేయడానికి

ప్రభుత్వం ముందుకు వచ్చింది. గౌరవ సభ్యులు 1993-94లో రు.120 కోట్లు సేల్స్ అని చెప్పారు. అప్పుడు జనతా క్లాత్ స్కీమ్ ఉండేది. అప్పుడు సెంట్రల్ గవర్నమెంట్, కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు అవకతవకలు బాగా జరిగాయని, మిస్‌యూజ్ అవుతుందనే ఉద్దేశ్యంతో ఆ స్కీమ్‌ను తొలగించడం జరిగింది. హయ్యెస్టు సేల్స్ జరిగినట్టు వీవర్స్ అందరితో సంప్రదింపులు జరుపుతున్నాము. ఎక్కడా ఇబ్బందులు లేవు. వారు 20 శాతం రిబేటు కావాలని కోరుతున్నారు. సెంట్రల్ గవర్నమెంట్ రిబేటు డిస్‌కంటిన్యూ చేసింది. అయినా వీవర్స్ పవర్‌లూమ్ బట్టతో అన్‌ఈక్వల్ కాంపిటీషన్ ఎదుర్కొంటున్నారు. వారిని ఆదుకోవడానికి త్రూ అవుట్ ది ఇయర్ 20 శాతం రిబేటు ఇవ్వడం జరుగుతున్నది. సెంట్రల్ గవర్నమెంట్ హాంక్‌యార్న్ మీద ఎక్సైజ్ డ్యూటీ తొమ్మిది శాతం వేసింది. దాని గురించి ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారికి లేఖ వ్రాశారు. అందువల్ల వీవర్స్‌కు ధర ఎక్కువ అవుతుందని ప్రభుత్వం ముందుకు వచ్చి ఆప్కో ద్వారా 30 డిపోలు ఓపెన్ చేసి, ఎక్సైజ్ డ్యూటీ లేకుండా, అదనంగా చార్జ్ చేయకుండా యార్న్ సప్లై చేయడం జరుగుతున్నది. అది సెంట్రల్ గవర్నమెంట్ రీ ఇంబర్స్‌మెంట్ తీసుకునే విధంగా యార్న్ డిపోలో ఓపెన్ చేసిందని తెలియ చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు జవాబులో 1994-95లో ఆప్కో టర్నోవర్ రు.125 కోట్లు ఇప్పుడు తగ్గిపోవడానికి కారణం జనతా క్లాత్‌కు సంబంధించి సబ్సిడీ సెంట్రల్ గవర్నమెంట్ డిస్‌కంటిన్యూ చేయడమని అన్నారు. ఇదే పిరియడ్‌లో ఆప్కో టర్నోవరు రు.125 కోట్లు అయితే, కో-ఆప్‌టెక్స్ టర్నోవరు రు.115 కోట్లు ఉన్న విషయం అవాస్తవమా? 2001-02 ఆప్కో టర్నోవరు రు.19 కోట్లు అయితే తమిళనాడుకు సంబంధించి కో-ఆప్‌టెక్స్ రు.245కోట్లు పెరిగిన మాట అవాస్తవమా? ఇంత తేడా ఎందుకు వచ్చింది? మన రాష్ట్రంతోపాటు తమిళనాడుకు కూడా రిబేటు తీసివేశారు కదా. తమిళనాడుకు బడ్జెటు సపోర్టు రు.250కోట్లు ఇచ్చి చేనేత కార్మికులను ఆత్మహత్యల పరంపరలో కొనసాగకుండా ఆదుకునే కార్యక్రమం చేస్తుంటే మనమెందుకు చేయకుండా పోతున్నాము?

(అంతరాయం)

విప్‌గారికి తెలియదేమో, పోచంపల్లి, సిరిసిల్లకు ముఖ్యమంత్రిగారు కాని మరొకరు కాని వెళితే తెలుస్తుంది. చేనేత కార్మికులు పొట్ట చేతపట్టుకొని పనిచేయడానికి అవకాశం లేకుండా చనిపోతూ ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే, ఆకలి చావులు పోలేదు. ఇన్ని జరుగుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదు. తమిళనాడు ప్రభుత్వం ఇచ్చినట్లు బడ్జెట్ సపోర్టు ఇవ్వడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుంది?

శ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి)ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా కొందూరు మండలంలో పొందూరు , ములకం, ఎచ్చెర్ల మండలంలో, ఎచ్చెనకోడూరు, బొంతల కోడూరు, మునసాక గ్రామాలలో చేనేత కుటుంబాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వారి దగ్గర లుంగీలు, పంచలు, షర్ట్ క్లాత్ ఎక్కువగా నిల్వలున్నాయి. నేను ఆప్కో వారి దగ్గరకు వెళితే రు.17 లక్షలు ఖరీదు చేయడం జరిగింది. ఈ గ్రామాలలో రు.24లక్షలు నిల్వలున్నాయి. భారతదేశంలోనే ఈ గ్రామాలు చేనేతలో చాలా ప్రఖ్యాతిగాంచిన గ్రామాలు. ఈ రు.24లక్షల నిల్వలను ఎప్పటిలోగా తీసుకుంటారని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్రంలో ఇంతకు ముందు రైతులు ఆత్మహత్యలు చేసుకునే వారు. ఈ మధ్య చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎందుకంటే వాళ్ల ఉత్పత్తి చేస్తున్న సరుకు అమ్ముడుపోకపోవడం, సహకార సంఘాలలో నిల్వలు పేరుకుపోవడం , వల్ల వారికి రావలసిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుండి రాకపోవడం వల్ల అమ్మవలసిన స్థలాల్లో అమ్మడానికి అవకాశం కల్పించక పోవడం వల్ల ఇలా జరుగుతోంది. ప్రయివేటు సైడులో ఆర్గనైజ్డ్ సెక్టారులో కాకుండా అన్ ఆర్గనైజ్డ్ సెక్టారులో కూడా ఈ కాస్ట్ విపరీతంగా పెరిగిపోవడం వల్ల అమ్మకాలు జరగడం లేదు. అందువల్ల ఉత్పత్తి జరగడం లేదు.

ఉత్పత్తి లేకపోవడం వల్ల పని చేసే వారికి పని దొరకడం లేదు. అందువల్ల ఆకలితో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారిని ఆదుకోవాలంటే వారి యొక్క కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ తగ్గించాలి. దాని మీద ఈ రంగులు మిగతా వాటి మీద సబ్సిడీ ఇవ్వాలి. మన ప్రక్కన ఉన్న రాష్ట్రంలో సబ్సిడీ ఇస్తున్నారు కాబట్టి వారు ఎక్కువ అమ్మగలుగుతున్నారు. ఆ రకంగా తమిళనాడులో ఇస్తున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా రంగుల మీద సబ్సిడీ కొనసాగిస్తారా? ప్రయివేటు సెక్టారులో ఆర్గనైజ్డ్ సెక్టారులో ఉన్న నిల్వలను డిస్పోజ్ చేయడానికి రు.5కోట్లు సబ్సిడీ సరిపోదు. రెండు వైపుల ఎలా చర్య తీసుకుంటారు.. ఆర్గనైజ్డ్, అన్ఆర్గనైజ్డ్ సెక్టారులో ఉన్న నిల్వలను డిస్పోజ్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆసుపత్రి, జైలు, ఆశ్రమ పాఠశాలలు, ఆర్‌టిసి వారు రు.30కోట్లు బట్ట గతంలో కొనేవారు. ఇప్పుడు కొనడం లేదు.దయచేసి కొనడానికి చేస్తే ఈ ఉత్పత్తి పోతుంది. దీనికి సంబంధించి సమాధానం రాలేదు. రు.2 కోట్లు విలువైన బట్టలు ఎగుమతి చేస్తే మన రాష్ట్రం నుండి ఒక్కరూపాయి కూడా లేదు. బట్టల ఎగుమతిలో దీని మన ప్రయత్నం ఏమైనా ఉంటుందా? ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి మనందరం ఆలోచించాలి. 1991లో సింథటిక్ ఫైబర్ 167 శాతం పన్ను అగ్రిమెంట్ చేసుకుంటూ ఉండేది. అది 25 శాతానికి పడిపోవడంతో నేత కార్మికుల బట్టలు అమ్మక , తయారు చేసే పరిస్థితి లేదు.
ఉ. 9.20

దీని మీద పెంచమని ఒక తీర్మానం చేయడానికి– ఇది కేంద్ర ప్రభుత్వం చేయాలని గాని మన రాష్ట్రం చేయవలసింది కాదు. ఇది పెంచవలసిన అవసరం ఉంది,ఎందుకంటే 300 మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఈ రకంగా అయితే ఉన్న నేత కార్మికులంతా ఒడిసిపోతారని చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ పడాలభూమన్న ః అధ్యక్షా, ఆత్మహత్యలు అన్నవి దురదృష్టకరం . మనం అసెంబ్లీ లోపల ఆత్మహత్యల గురించి లైట్‌గా మాట్లాడుతున్నాం .....

శ్రీ ఆర్. పాపారావు ః లైట్‌గా మాట్లాడడం ఏమిటి?

శ్రీ సున్నం రాజయ్య ః మేము బాధతో మాట్లాడుతున్నాం ....

శ్రీ పడాల భూమన్న ః అధ్యక్షా, టైమ్స్ ఆఫ్ ఇండియా మే 31 వ తేదీ నాటి పేపర్ చూడండి. I would like to quote from Times of India,dated 31-5-2002.

"Glorifying suicides may trigger copycat deaths. The media should not glorify suicide attempts. Otherwise, it can lead to a spate of suicides like the copycat suicides that had happened after the Mandal Commission Report" Prof.M.A.Khan, President of Human Understanding and Tolerance Society said. However, 90% of suicides were psychological in nature while the rest were rational suicides associated with low level of self-esteem, he said. An alarming fact was that only in India, suicide attempts were on the rise among the developing countries. Ironically, Kerala, a State high in literacy has one of the highest suicide rates in the country alongwith Pondicherry", he said.

అదేవిధంగా ఈనాడు పత్రికలో కూడా వ్రాసారు, ఆత్మహత్యల వార్తలు అనవసరం అని వ్రాసారు. ఆత్మహత్యల వార్తలు దిన పత్రికలో ప్రచురించవలసిన అవసరం లేదని , దానివల్ల ఆత్మహత్యలు తగ్గకపోగా పెరిగే అవకాశం ఉందని హ్యూమన్ అండర్‌స్టాండింగ్ అండ్ టాలరెన్స్ అధ్యక్షులు ఎం ఎ. ఖాన్ అన్నారు....

ఒక గౌరవ సభ్యుడు ః ఆస్థాన కవేమో....

శ్రీ పడాలభూమన్న ః ఎక్స్‌పర్ట్ అయిన ఖాన్‌గారు చెప్పిన మాదిరిగానే ఇతరులు చెప్పారు. కర్నాటకలోని జి.కె. వీరయ్య కమిటీ అక్కడ ఫార్మర్స్ సూయిసైడ్ చేసుకొంటే రిపోర్టు తెప్పించారు. ఆ రిపోర్టు సారాంశం ఏమిటంటే ఈ రకంగా మనం ప్రచారం చేయడంవల్ల ఇంకా ప్రమాదం జరుగుతుంది. మనం డిస్ట్రిక్ట్‌వైజ్ వివరాలు చూస్తే 1997-98, 1999-2000 లో కొన్ని చోట్లనే ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఇక్కడ సీనియర్ ఎం .ఎల్.ఏ.లు ఉన్నారు, ఎక్కువ వయసు ఉన్నవారు ఉన్నారు. నాకు 65 వ సంవత్సరం నడుస్తున్నది. కాంగ్రెస్ సభ్యులతో మేము ప్రస్థావించాము. సూయిసైడ్స్‌కు,దానికి ఏమి సంబంధం అంటే ఇది రాజకీయం, మేము ఎట్లా చెప్పగలమనే మాట వారు మాట్లాడుతుంటే ఎట్లా? జిల్లాలవారీగా చూస్తే కొన్ని జిల్లాలలో మాత్రమే ఆత్మహత్యలు జరిగాయి. ఒక ప్రాంతంలో జరిగితే ఇది బాగా అలుకగా వుంటుందనే ప్రచారం జరిగి ఆ ప్రకారంగా వైరస్ తీరుగా స్ప్రెడ్ అవుతున్నది. అందువల్ల వారిలో మనో బలాన్ని, మనో ధైర్యాన్ని కలిగించవలసిన అవసరం ఉన్నది. కష్టాలు అందరికీ వస్తాయి, కష్టాలు లేనివారు నిజంగా ఉండరు. ప్రజలలోకి ఈ మెసేజ్ పోవాలి. కష్టాలు అందరికీ వస్తాయి, సూయిసైడ్ అనేది సొల్యుషన్ కాదు. విశ్వ విఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హైకింగ్‌ను మనం ఆదర్శంగా తీసుకోవాలి. స్టీఫెన్ హైకింగ్ ఎన్నో కష్టాలు పడ్డాడు. 23 సంవత్సరాల వయస్సులో ఆయన కాళ్లు నడవలేకుండా, చేతులు పని చేయకుండా, నోరు మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ ధైర్యంతో, మనో బలంతో విశ్వ విఖ్యాత భౌతిక శాస్త్రవేత్తగా ఆవిర్భవించారు. అపొజిషన్ పార్టీ వారిని నేను ఒక మాట అడగుతున్నాను, వీవర్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు మాట్లాడుతున్నారు. బడ్జెట్ పెట్టకముందు వారికి స్ట్రాటజీ పేపర్స్ ఇచ్చి మంచి సలహాలు ఇవ్వమని కోరాం . అయితే ఏం సలహాలు, సూచనలు ఇచ్చారో చెప్పండి. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరిగితే రాజకీయ లబ్ది పొందే విధంగా మాట్లాడడం కాదు. ఎక్కడైనా ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరిగితే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి నేను ఒక మాట చెపుతున్నాను. ఆత్మహత్యలు ఏవైతే సంభవించాయో అపొజిషన్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడం చేతనే ఎక్కువ అవుతున్నాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

నేను అనేది ఎక్కడైనా ఇలాంటివి జరిగితే ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి మీరు చెప్పండి. నేను అందరికీ చెపుతున్నాను. మా దగ్గర ఎం.ఎల్.ఏ. నగేష్‌గారి నియోజక వర్గానికి పోయినప్పుడు నేను ప్రజలకు చెప్పాను, మీకు ఎన్ని బకాయిలు అయినా, ప్రైవేటు అప్పులు ఉన్నాసరే పంట పండలేదని మీరు చింతించకండి, మీరు కాలుమీద కాలు వేసుకొని కూర్చోండి, మీ బకాయిలు తప్పక తీరుస్తాం, మళ్లీ పంట పండించి తీరుస్తాం అనే భావన కల్పించాను. మీరు ఈ విధమైన భావనను కల్పించండి. మా నియోజక వర్గంలో ఒక్క సూయిసైడ్ కూడా జరగకుండా వారికి మనో ధైర్యాన్ని కల్పించే విధంగా నేను ప్రతి మీటింగ్‌లో చెపితే అందరూ చప్పట్లు కొట్టారని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

ఉ.9.30

పవిత్రమైన ఆశయంతో వున్నాము . ఈ ఆత్మహత్యల గురించి మాట్లాడుతున్నాము . వాటిని నివారించాలని ప్రశ్నలు వేస్తున్నాము . చర్చ జరుగుతున్నది . కాని, దానిని ఎక్కువ చేసి, రాజకీయ లబ్ది పొందడం కాకుండా నివారించాలి . ఎక్కడైనా ఈ విధంగా జరిగితేఆల్ పార్టీ మీటింగు చెసుకోవచ్చు . అపొజిషన్ పార్టీలు ప్రాబ్లమ్స్ గురించి చర్చించాలి గాని, ఆత్మహత్యలను ప్రచారం చేసె విధంగా వుంటె, ఆత్మహత్యలు ఎక్కువ అవుతాయి కాని తగ్గవు . మీరు గవర్నమెంటును

నిలదేయండి? వారి యొక్క దుర్భర పరిస్థితి కి సంబంధించి మంచి సలహాలు, సూచనలు ఇవ్వండి? చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి సూచనలు, సలహాలు ఇస్తె బాగుంటుంది . వారి ఆర్థిక అభివృద్ధికి మిరు సలహాలు, సూచనలు ఇవ్వండి? తప్పకుండా ఇంప్లిమెంటు చెస్తాము . ఆత్మహత్యలు తగ్గించాలంటె,మనమందరం కలిసి ఎక్క డ మిటింగు జరిగినా కూడా మీరు మనోబలాన్ని ఇవ్వాలి . పంటలు పండలేదని భయపడకూడదు . నేను ఒక మాట చెప్పుతున్నాను . జిల్లాల వారిగా, సూసైడ్ కెసులు చూస్తే, కొన్ని జిల్లాలలో మాత్రమే వుంది . మేము కొన్ని జిల్లాలలో సపోర్టు ప్రైసెస్ కంటె, ఎక్కువగా ఇచ్చాము . కష్టాలు అందరికి వస్తాయి . ధైర్యం చెప్పాలి . దానిని రాజకీయం చేసి, లబ్ది పొంది, గవర్నమెంటును ఇరుకున పెడదామని మాట్లాడితే, నిజంగా, వారికి హానిచేసినట్లు అవుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి (పులివెందుల)– మై సజెషన్ – ఇప్పుడు 9.30 ని . అయింది . వచ్చే ప్రశ్నలు సింగిల్ సప్లిమెంటరీస్ వుంటాయి . కాబట్టి, వీటిని స్వల్పవ్యవధి ప్రశ్నలను కలిపి పూర్తి చేసి, మిగిలిన వాటికి పొతే బాగుంటుంది .

మేడమ్ స్పీకర్ – నేను బిగినింగులోనే శ్రీ నర్సింహయ్యగారికి చెప్పాను . క్లబ్ చెసిన తరువాత సరిపోతుంది – లేకుంటె, మిగిలిన క్వశ్చన్స్ అన్ని రావడం లెదని, ఎస్ఎన్క్యూలో అందరికి అప్పార్చునిటి ఇస్తాను అని చెప్పాను . అప్పుడు వినలేదు – వింటే మిగిలినివి అయిపోయెవి కదా?

Dr. Y.S.RAJASEKHARA REDDY: No. No. I am leaving it to you. Whatever you want you do. మనం అసెంబ్లిలో మాట్లాడిన మాటలను, మీరు –– you will have to come to our rescue. Let us not consider this as a joke. అధ్యక్షా, మంత్రిగారు అంటారు – అపొజిషన్ పార్టీవారు ప్రజలయొక్క విశ్వాసాన్ని కోల్పోయారు కాబట్టి ఆత్మహత్యలు జరుగుతున్నాయని అంటున్నారు – నాకు అర్థం కావడం లేదు . ఆయన ఆలోచన ఏమిటో , ఏమి మాట్లాడుతున్నారో, ఏమి సంగతో మాకు అర్థం కావడం లేదు . ప్రజల యొక్క విశ్వాసాన్ని కోల్పోయాము కాబట్టి, అపొజిషన్లో వున్నాము . కాబట్టి, ఆత్మహత్యలు జరుగుతున్నాయి అంటె, గవర్నమెంటుకు రెస్పాన్సిబిలిటి వుందా లేదా? ఆత్మహత్యలు జరుగకుండా వుండడానికి అందరు బాధ్యత వహించాలి . వారికి కావలసిన విధగా మనోస్థైర్యం కావాలని మాట్లాడుతున్నారు . కాదు అనడం లేదు . ఆత్మహత్యలు జరుగకుండా ధైర్యంగా వుండండి, కష్టాలు ఎదుర్కోవలసిన అవసరం వుంది . ప్రభుత్వంపై ఒత్తిడి తీవడంలో మా కృషిని చేస్తామని కూడా వారికి చెప్పాము . It is not that we want to create some confusion and see that number of suicides are encouraged. All the same the Government cannot absolve of its responsibility.

రెస్పాన్సిబిలిటికి సంబంధించి – అది లేదు అనే పద్ధతిలో మాట్లాడడం తప్పు . ఆప్కోకు సంబంధించిన ప్రశ్న ఇది . టోటల్గా ఆప్కోను రివైవ్ చేయడానికి తమిళనాడు లెవెల్లో టర్నోవరు తీసుకురావడానికి , ప్రభుత్వం ఏ కార్యక్రమం చెస్తుంది? పోయిన సంవత్సరం ఇదే క్వార్టరులో ఆప్కో టర్నోవరు రు . 10 కోట్లు వచ్చింది, అంటె, 400 పర్సెంటు ఇన్క్రీజ్ అని మంత్రిగారు మాట్లాడారు . తమిళనాడులో టర్నోవరు పోయిన సంవత్సరం రు . 240 కోట్లు అంటె క్వార్టరుకు పోయిన సంవత్సరంలో రు . 60 కోట్లు వుందని . ఈ సంవత్సరం మనం రు . 10 కోట్లు టర్నోవరు సాధించుకుని చాలా గొప్పగా అనుకునే పరిస్థితికి వచ్చాము . తమిళనాడు కంటె, తక్కువ గాని వీవర్సు ఉన్నారా? మన ఆప్కో టర్నోవరు తమిళనాడుతో సమానంగా రావాలి . తమిళనాడుతో సమానంగా రేట్సు రావాలి . తమిళనాడుతో సమానంగా బడ్జెటరి సపోర్టు కావాలి . అది ప్రాబ్లమ్గా వుంది . ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – సబ్జెక్టు మీరు చెప్పుతున్నారు. డిటేల్సు నా దగ్గర లేవు. శ్రీ భూమన్నగారు చెప్పిన దాంట్లో తప్పు లేదు. ఒక మనిషిని పట్టుకుని, పనికి రానివాడవు, పనికిరానివాడవు అని అంటె, డెఫినైట్‌గా పనికిరానివాడుగా అవుతాడు. ఈ రాష్ట్రంలో

(ఇంటరప్షన్)

ప్రతిరోజూ పట్టుకుని ఆత్మహత్యలు జరుగుతున్నాయంటె, లేనివారికి కూడా ఆ ఆలోచన వస్తుంది. ఎవరూ బాధలు లెకుండా లేరు. చాలా మంది బాధల్లో వున్నారు. ఇక్కడ చెప్పినట్లు, కెరళలో ఆర్థికంగా బాగా వున్న చోట్ల కూడా పర్ క్యాపిటా ఇన్‌కం, ఆర్థిక పరిస్థితి మెరుగ్గా వున్నా కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మిరు డాక్టరు – సైకలాజి బాగా తెలుసు. ఫలానా దగ్గర చనిపోయారు – ఆత్మహత్యలు చేసుకున్నారు అంటె, బాధల్లో వున్నవారు ఆత్మహత్యలు చేసుకొనడానికి ప్రొవోక్ చెసినట్లు అవుతుంది. శ్రీ రాజశేఖరరెడ్డిగారు మాట్లాడారు, ఇంద్రసెనారెడ్డిగారు, నోముల నర్సింహయ్యగారు, పాపారావుగారు మాట్లాడారు. ఆత్మహత్యలు చేసుకుంటునానరని అన్నారు. ఎవరు అయినా బాధల్లో వుంటె, ఇంకా మనం ఏమి చెయలెము మనం కూడా చనిపోతామనే మాట తప్ప వేరే పరిస్థి తి లేదు. ఆత్యహత్యల గురించి మాట్లాడారుకాని సమస్యలు ఏ విధంగా పరిష్కారం చేయాలనె ఆలోచన వుండాల్సిన అవసరం వుంది. ప్రజాప్రతినిధిగా వుండి, ప్రతి రోజూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారుం – వీవర్సు బాధలో వున్నారు – చనిపోయారు అక్కడ అంటె, ముందుగానె మీరు లీడ్ ఇస్తున్నారు. వెరే మార్గం లేదని, అతను కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుంది. ప్రొలాంగ్ చేయకూడదని చెప్పుతున్నాను. సమస్యలు మాట్లాడండి? డిస్కషన్ చెస్తాము. ఆ విధంగా మాట్లాడడం ప్రజలకు తెలియచేయడం, సమస్యలు పరిష్కారం చెయడంజరగాలి. మంత్రిగారు చెప్పింది కరెక్టు. ఒక ఉదాహరణ చెప్పారు. కాళ్లు లేకపోయినా, చేతులు లెకపోయినా, ఒక ఆత్మస్థైర్యంతో ముందుకు పోతున్నాడు ఒక వ్యక్తి. ఆ విధంగా పోతూ, ఇంటంప్‌నేషనల్ సైకాలజీ ఎక్సుపర్టుగా తయారయ్యాడు ఆయన. కాళ్లు, చేతులు పనిచెయడం లేదు. ఎక్సిడెంటులో పోయాయి. ఒక వెహికిలः నడుపుతూ కంప్యూటరైజేషన్ చేసి మొత్తం చేతులతో కాకుండా మోచేతులతో నడుపుతూ, చాలా సంతోషంగా వరల్డు మొత్తం తిరిగి వచ్చారు. ఆలాంటి పేషంట్సును ఏ విధంగా తయారు చేయాలి? వెహికిల్ ఎక్కాలంటె కుడా ఎక్కలెడు. హైడ్రాలిక్ పెట్టుకుని దానితో ఎవరి సహాయం లేకుండా టోటలःగా కంప్యూటరైజేషన్ చెసుకుని, ప్రపంచం మొత్తం తిరిగాడు. అక్కడ నుంచి డబ్బులు మొబిలైద్ చెసి సహాయం చెస్తునానరు. మనిషికి ఆత్మస్థైర్యాన్ని, కాన్‌ఫిడెన్సును ఇవ్వాలి. బాధలు అందరికి వున్నాయి. భయపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పిరికిత నం చూపకుండా, ధైర్యంచెప్పేవిధంగా వుండాలి. మనమందరం కూడా ఒక ఎగ్జాంపులःగా వుండాల్సిన అవసరం వుంది. అలాంటిది చేస్తే బాగా వుంటుంది. రాజశేఖరరెడ్డిగారు మీరు కూడా ఆలోచించండి? డాక్టరుగామీకు నాకంటె బాగా తెలుసు. ఆత్మవంచన చెసుకోవద్దని మిమ్మల్ని కోరుతున్నాను. డాక్టరుగా అన్ని ఆలోచించి మాట్లాడకపోతే, మనిషిలో లెనిపోని సమస్యలు వస్తాయి అని అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి – ఇంతకంటె అన్యాయమైన విషయం మరొకటి లెదు. ముఖ్యమంత్రిగారు అనర్గళంగా అర్థగంటసేపు పెట్టుబడి లేకుండా మాట్లాడారు. దయచెసి, గమనించాలని కోరుతున్నాను. ఆప్కోకు సంబంధించి టర్నోవరు తమిళనాడులో వుండే విధంగా కార్యక్రమం చెస్తారా? లేదా? తమిళనాడులో వున్న బడ్జెటరి సపోర్టు ఇక్కడి చేనేత కార్మికులకు ఇస్తారా? అని అడిగితే ఇది తప్ప మిగిలినవి అన్ని అనర్గళంగా అర్థగంట ఉపన్యాసం ఇచ్చారు. ఇది ఎక్కడి న్యాయం?

ఉ. 9.40

కంప్యూటర్‌లు, హైడ్రాలిక్‌లు పెట్టుకునే పరిస్థితి ఉంటే, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రాదు. ఆర్థిక ఇబ్బందులున్నాయి. పక్క రాష్ట్రాలలో ఈ విధంగా బడ్జెటరీ సపోర్ట్ ఇస్తున్నారు, కోఆప్టెక్స్‌లు పెద్దయెత్తున పని చేస్తున్నాయి. వాటి టర్నోవర్ బాగా ఉంది, రాబడి ఎక్కువగా ఉంది, ఆ రకంగా ఇవ్వాలంటే, ముఖ్యమంత్రిగారు అంటున్నారు, వారికి ఆత్మస్థైర్యం లేకుండా చేస్తున్నారు, ఆత్మహత్యలకు పురికొల్పుతున్నారు, వారి ఆత్మహత్యలకు కారణం మీరే అనే విధంగా మాట్లాడుతున్నారు. మహాప్రభో, మీరు మా రెస్క్యూకి రావాలి. ఈ రాష్ట్రానికి సంబంధించిన పేద ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఆలోచించండి అంటే, కారకులు మీరే అని వారు చెబుతున్నారు. ఆయన అంటారు, ప్రజల విశ్వాసాన్ని అపోజిషన్ పార్టీలు కోల్పోయాయి కనుక ఆత్మహత్యలు జరుగుతున్నాయి అంటారు. ఇదేం బాగాలేదు. సమస్యలకు సూటిగా జవాబు చెప్పాలని కోరుతున్నాము. చెప్పమనండి. తమిళనాడు స్థాయిలో ఆప్కో టర్నోవర్ తీసుకురాగలుగుతారా, లేదా? తమిళనాడు లెవెల్‌లో బడ్జెటరీ సపోర్ట్ ఇస్తారా, లేదా? రెండిటికీ సమాధానం చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య: ముఖ్యమంత్రిగారిని పరిష్కార మార్గం కోసం అడుగుతున్నాను. 1991లో 167 శాతం దిగుమతి పన్ను సింథటిక్ వాటి మీద ఉంది. ఇప్పుడు 25 శాతానికి పడిపోయింది. నిలువలు పేరుకుని పోతున్నాయి. ఆర్.టి.సి, జైల్స్ విభాగాలు రు. 30 కోట్ల నిలువ మేరకు బయట కొనుగోలు చేశారు. వీరి వద్ద కొనకపోవడం వల్ల నిలువలు పెరిగిపోతున్నాయి. ముఖ్యమంత్రిగారు నిందలు వేస్తారు. ఇంద్ర జాల, మహేంద్ర జాల లీలలు మాకు వద్దు. పరిష్కారం చూపాలి. స్టేట్ ఆన్సర్ ఇవ్వమనండి.

శ్రీ ఆర్. పాపారావు: మంత్రిగారు సమాధానం ఎట్లా ఉందంటే, రైతులలో ఆత్మస్థైర్యం పోతోంది, మతి భ్రమించి వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నట్లు చెబుతున్నారు. చేనేత కార్మికులు సైకిక్‌గా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పడం విచారకరం. ఎన్నో సార్లు పవర్‌లూమ్ కార్మికుల ఆత్మహత్యల గురించి చెప్పడం జరిగింది. దీనికి కారణం ఈ రంగానికి ప్రభుత్వం తగిన కేటాయింపులు చెయ్యకపోవడమే. ప్రక్క రాష్ట్రాల ప్రభుత్వాలను చూస్తే, తమిళనాడులో రు. 200 కోట్లు ఇస్తే, ఇక్కడ రు. 9 కోట్లు మాత్రమే కేటాయింపు ఇవ్వడం వల్ల ఈ దుస్థితి దాపురిస్తోంది. చేనేత నిల్వల గురించి నర్సింహయ్యగారు చెప్పారు. 5 సంవత్సరాల నుంచీ సిరిసిల్ల నుండి సప్లయ్ చేసిన దానికి రు. 40 లక్షలు చెల్లించవలసింది ఇప్పటికీ ఇవ్వడం లేదు. ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ఆప్కోకు సంబంధించిన ఆస్థులు అమ్మి, ఆ డబ్బు వచ్చిన తరువాత ఇవ్వడానికి చూస్తున్నారు. అప్పటి వరకూ మా రెస్క్యూకి వచ్చి, ఆదుకోవాలని, ప్రభుత్వమే చెల్లించి ఆస్థులు అమ్మిన తరువాత తిరిగి రాబట్టుకునే అవకాశం ఉంది. సిరిసిల్లలో ఇవ్వవలసిన డబ్బు ఇవ్వడం లేదు. నిరాశానిస్పృహలకు లోనయి, తిండి లేక చనిపోతుంటే, ప్రభుత్వం తల్లే దెయ్యం అయినట్లు వ్యవహరిస్తోంది. తల్లి పిల్లను చూడవలసింది పోయి, చూడకపోవడంగా ప్రభుత్వం ఉంది కనుకనే ఆత్మహత్యలు చేసుకోక, ఏం చేసుకుంటారు? ఈ చేనేత రంగానికి ఎక్కువ బడ్జెట్ ఇచ్చి, వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. తమిళనాడు ప్రభుత్వం ఈ రంగానికి రు. 200 కోట్లు ఇచ్చింది. ఆ రకంగా మీరు కూడా ఇవ్వండి. అమలు చేస్తామని మంత్రిగారు చెప్పారు. కనీసం ఈ బడ్జెట్‌లో అయినా అమలు చేస్తారా?

శ్రీ కాగిత వెంకటరావు(మల్లేశ్వరం): అధ్యక్షా, చేనేత కార్మికుల విషయంలోగతంలో కూడా ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుంది. అయితే ఇప్పుడు ఈ ప్రశ్న పేరుకుపోయిన చేనేత నిలువలను ఆప్కో ద్వారా కొనుగోలు చేయించడానికి అడిగారు. దానికి వేరే విధంగా పోయి ఆత్మహత్యల గురించి చెబుతున్నారు. 1992-93లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా ప్రకాశం జిల్లాలో ఆత్మహత్యలు జరుగుతున్నాయంటే అప్పటి ముఖ్యమంత్రిగారు ఆత్మహత్యలు చేసుకోలేదు, సారా తాగి చనిపోయారని చెప్పిన పరిస్థితి ఉంది. ఏదయినా కానీ వారికి మనోధైర్యం కల్పించవలసిన అవసరం ఉంది. వారు పేద కార్మికులు. వారిని ఏ విధంగా ఆదుకోవాలి అనేది ఆలోచించి, చర్యలు చేపట్టాలి. ఏవేవో ప్రశ్నలు వేశారు. వేసిన ప్రశ్న ఒకటి, అడిగే విధానం మరొకటిగా ఉంది. ప్రశ్నకు కన్‌ఫైన్ కండి. దీనిపై షార్ట్ డిస్కషన్ కూడా ఉంది. కాలాతీతం అవుతోంది. మంచి సూచనలు ఇస్తే, ప్రభుత్వం అమలు

చేస్తుంది. ఇప్పటికే ప్యాకేజ్ సిస్టం పెట్టడం జరిగింది. చేనేత కార్మికులకు, వీవింగ్ చేసుకోలేని వారికి పెన్షన్ సౌకర్యం కూడా కల్పించి, ఉపాధిని కల్పిస్తున్నాము. నిలువలను ఆప్కో ద్వారా కొనిపించడానికి చర్యలు తీసుకోవాలి. నా నియోజక వర్గంలోనే 12,13 సొసైటీలున్నాయి. ఆప్కో ద్వారా పూర్తిగా కొనిపించేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, బడ్జెట్ సమయంలో సలహాలు ఇవ్వాలని అడిగారు. ఇంతకు ముందు అసెంబ్లీలో తమిళనాడులో ఏ విధంగా సబ్సిడీ ఇచ్చారో, ఆ రకంగా ఇవ్వాలని సలహా ఇచ్చాము. ఆ సలహానే పాటించలేదు. ఇప్పుడయినా పాటిస్తారా? జనరల్‌గా ఆత్మహత్యల విషయంలో పబ్లిక్‌ను ఎడ్యుకేట్ చెయ్యాలనేదానికి ముఖ్యమంత్రిగారు చెప్పారు. దాని గురించి చర్చ పెట్టండి. ఎయిడ్స్ విషయంలో ఏ రకంగా కార్యక్రమం తీసుకుంటున్నారో, ఆ రకంగా దీని విషయంలో కూడా సభ ద్వారా మంచి అభిప్రాయం పంపడం బాగుంటుంది. డిస్కషన్‌కు ఎలవ్ చెయ్యండి. బాగుంటుంది. జనరల్‌గా జరుగుతున్న విషయాలు కమెంట్ చేస్తున్నాము. కానీ దీని విషయంలో పేరుకుపోయిన నిలువలకు సంబంధించి ఏం చేస్తున్నారు? సబ్సిడీ విషయం ఏం చేస్తున్నారు? డైరెక్ట్‌గా చెప్పమనండి, సరిపోతుంది.

శ్రీ పడాల భూమన్నః అధ్యక్షా, తమిళనాడు విషయం రాజశేఖర రెడ్డిగారు, మిగతా సభ్యులు చాలా మంది చెప్పారు. గత 7,8 సంవత్సరాల నుండీ ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల కోసం, మిగతా రాష్ట్రాలు ఏం చేశాయి, మనం ఏ విధంగా చేస్తున్నాము అనే దానికి రెండు, మూడు విషయాలు చెబుతాను. గత 7 సంవత్సరాల నుంచీ డెవలప్‌మెంట్ స్కీమ్స్ ప్రాజెక్ట్ ప్యాకేజ్ క్రింద రు. 30 కోట్లు మనం ఖర్చు చేస్తే, కేరళ ప్రభుత్వం రు. 15 కోట్లు, తమిళనాడు రు. 13 కోట్లు, ఈ ప్రకారంగా ఖర్చు చేశారు. అదే రకంగా హెచ్.వై.డి స్కీమ్స్ విషయంలో మన రాష్ట్రం రు. 6 కోట, 16 లక్షలు ఖర్చు చేస్తే, తమిళనాడు రు. 2 కోట్ల 11 లక్షలు ఖర్చు చేసింది. అదే విధంగా వర్క్‌షెడ్- కం-హౌసింగ్ స్కీమ్ ....

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అదేం అడగలేదు.

శ్రీ పడాల భూమన్నః తమిళనాడుతో కంపేర్ చేశారు కనుక ఇవన్నీ చెబుతున్నాను. తమిళనాడులో బడ్జెట్ ఎక్కువ, మనకు తక్కువ అన్నారు. థ్రిఫ్ట్ ఫండ్ రావాలంటే 180 రోజుల కంటే ఎక్కువ పని చేసే వారికే అక్కడ ఉంటుంది. వారికే హౌసింగ్ స్కీము ఉంటుంది. నేను అనేది కోఆప్టెక్స్ పవర్‌లూమ్ బట్ట, చేనేత బట్ట రెండూ కలిపి చేస్తున్నారు. వాస్తవంగా హ్యాండ్లూమ్ వీవర్స్‌కు ఎంత మందికి ఆ అవకాశం కల్పించారనేది ఉంది. హ్యాండ్లూమ్ వీవర్స్‌కు తమిళనాడు కానీ ఆంధ్రప్రదేశ్ కానీ ఎంత మందికి పని కల్పించారనేది చూడాలి. వర్క్ షెడ్-కం-హౌసింగ్‌స్కీమ్ క్రింద మనం రు. 24 కోట్ల 37 లక్షలు ఇస్తే, తమిళనాడు వారు రు. 13 కోట్లు ఇచ్చారు. దీని అర్థం ఏమిటి? ఇక్కడ ఎక్కువ మంది చేనేత కార్మికులు ఉన్నారు. కనీసం 180 రోజులు పని చేసిన వారికి హౌసింగ్ స్కీమ్‌కు ఎలిజిబిలిటీ ఉంటుంది. దీని అర్థం అన్ని కోట్లు వారు ఖర్చు చేసినా, తక్కువ మంది వీవర్స్‌కు ప్రయోజనం కలిగింది. మనం ఎక్కువ మంది వీవర్స్‌కు ప్రయోజనం కల్పించాము. దీని వల్ల వర్క్‌షెడ్-కం-హౌసింగ్ క్రింద రు. 24 కోట్లు మనం ఖర్చు చేస్తే, తమిళనాడు రు. 13 కోట్ల 95 లక్షలు ఖర్చు చేశారు. కర్నాటక వారు రు. 8 కోట్లు, కేరళలో అయితే రు. 3 కోట్లు ఖర్చు చేశారు. నేను అనేది తమిళనాడు ప్రభుత్వం కోఆప్టెక్స్‌లో పవర్‌లూమ్ ప్లస్ హ్యాండ్లూమ్ కలిపి చేస్తున్నారు. దాని వల్ల ఎక్కువ ప్రయోజనం పవర్‌లూమ్ వారికి కలుగుతుంది. హ్యాండ్లూమ్ వారికి కలగదు. అట్టి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మంచి సలహాలు ఇవావలని కోరుతున్నాను. వీవర్స్‌ను శాశ్వతంగా పావర్టీ లైన్ పైకి తీసుకువచ్చేందుకు దీని మీద వివరంగా చర్చ జరిపి, ఆ విధంగా ముందుకు పోవాలని మనవి చేస్తున్నాను. వీవర్స్‌తోసంప్రదింపులు చేస్తున్నాము. వారనేది, సంవత్సరం మొత్తం 20 శాతం రిబేట్ ఇవ్వాలని అన్నారు. 30 శాతం వరకూ కూడా ఇస్తున్నాము. అవుట్‌సైడ్ కోఆపరేటివ్ ఫీల్డ్‌లో కూడా వీవర్స్ ఉన్నారు. మొదటిసారిగా వారందరికీ ఈ రకంగా సహాయం చేస్తూ, నిలువలను లిఫ్ట్ చేసి, వారిని ఆదుకోవడం జరుగుతోంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు మేము అడిగిన దానికి చెప్పలేదు. రు. 300 కోట్ల విలువ గల బట్ట నిలువ ఉంది అంటే దాని గురించి చెప్పలేదు. దాని ఖరీదుకు పరిష్కార మార్గం చెప్పాము. ప్రభుత్వానికి సంబంధించి ఖరీదు చేసే విధంగా చెయ్యాలంటే, ఆర్.టి.సి వంటి సంస్థలు ఖరీదు చెయ్యాలని అంటే ఆ మాట చెప్పలేదు. రు. 2 కోట్లకు పైన ఎగుమతులు జరిగితే దానిలో ఒక్క పైసె మనది లేదు. పేరుకుపోయిన నిలువలు ఖరీదు చెయ్యకపోవడం వల్ల దివాలా తీసి, ఇబ్బందులకు గురి అవుతున్నారు. తీర్మానం పెట్టమని, కేంద్ర ప్రభుత్వం మనతో ఉందని అనడానికి చెబితే దానికీ చెప్పలేదు. సింథటిక్స్‌కు సంబంధించి 167 శాతం నుంచి 25 శాతానికి  దిగుమతి సుంకం పడిపోయిందంటే దానికీ చెప్పలేదు. తీర్మానానికి సిద్ధంగా లేరు. ఈ ప్రభుత్వం చేస్తున్నది ఏమంటే, కళ్లను వేలుతో పొడిచి, చచ్చాడా, లేదా అనేది చూస్తామంటే ఎట్లా?నిద్ర పోతున్న వారిని లేపచ్చు కానీ నిద్ర నటించే వారిని లేపలేము. ప్రభుత్వంలో ఆ రకమైన దారుణ పరిస్థితి ఉంది. దీనిపై మా నిరసన వ్యక్తం చేస్తూ, మా పార్టీ వారం వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఐ(ఎం) పార్టీ వాకవుట్ చేసింది.)

మేడమ్ స్పీకర్ః గం.9.30 అయింది, ఇంక సింగిల్ సప్లిమెంటరీస్ మాత్రమే ఎలవ్ చెయ్యడం జరుగుతుంది.
ఉ. 9.50

## ఇమ్లీబన్ బస్టాండులోని క్యాంటీన్ల లీజు

ప్రశ్న నెం.63( 4549-డబ్ల్యు)

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు)-  గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) హైదరాబాదులోని ఇమ్లిబన్ బస్‌స్టాండ్ వద్ద ఎన్ని క్యాంటీనులను కౌలుకు ఇచ్చారు?
ఆ) వాటి వివరాలు ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ బి.వి. మోహన్ రెడ్డి)**

అ) ఇమ్లిబన్ బస్‌స్టేషన్ వద్ద ప్రస్తుతం వున్న  ఒక క్యాంటీన్‌ను మాత్రమే కౌలుపై ఇవ్వడమయింది.
ఆ) మూడుసార్లు టెండర్లను కోరడం జరిగింది. మూడవసారి టెండర్లను కోరిన తరువాత సంప్రదింపులు జరిపి నెలవారీ రుసుము రు. 2.25 లక్షలతో అత్యధిక పాటదారునితో కౌలు ఒప్పందం కుదుర్చుకోవడమయింది. ఈ క్యాంటీను 5-7-2002న పని చెయ్యడం ప్రారంభించింది.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిః అధ్యక్షా, ఎంత కాలానికి ఈ క్యాంటీన్‌ను లీజుకు ఇచ్చారు? బస్‌స్టేషన్ వద్ద ఉండే క్యాంటీన్‌లో ప్రయాణీకులకు రేట్లు తక్కువగా ఉండాలి కానీ అక్కడ స్టార్ హోటల్స్ కంటే ఎక్కువ రేటు పెట్టడం వల్ల ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. రేట్లను నియంత్రించి, ప్రయాణీకులకు అనుకూలంగా పెట్టే వీలు ఉందా?

శ్రీ బి.వి. మోహన్ రెడ్డిః ఆర్.టి.సి సంస్థ గురించి చెప్పారు. టెండర్ ప్రాసెస్ స్ట్రిక్ట్‌గా ఉంటుంది. 2.10.90న శ్రీమతి యమునాబాయికి 5 సంవత్సరాలకు గాను నెలకు రు. 2,59,000లతో లైసెన్స్ ఇచ్చాము. సెప్టెంబర్,1999 నుంచీ ఫిబ్రవరి, 2000 వరకూ టెండర్ ఇచ్చిన తరువాత ఆరు నెలల అద్దె బాకీ పడ్డారు. 20.2.2000న టెండర్‌ను రద్దు చేశారు. రు. 17 లక్షల 8 వేల 120 బాకీ పడితే సెక్యూరిటీ డిపాజిట్‌లో అడ్జస్ట్ చేసుకున్నాము. 8.3.2000లో మళ్లీ టెండర్ పిలిచారు. ముగ్గురు టెండర్స్ వేశారు. ఇ.ఎం.డి కట్టకపోతే వాటిని క్యాన్సిల్ చెయ్యడం జరిగింది. 19.3.02న రెండవ సారి టెండర్స్ పిలిచారు. రెండు టెండర్స్ వచ్చాయి. ఎన్. రాఘువేంద్రరావు – రు. 1 లక్షా 6 వేలతోను, ఎం. కిషన్ అనే వ్యక్తి, రు. 91 వేలతోను వేశారు. ఇవి అంతకు ముందు కంటే తక్కువగా ఉన్నాయి. అంతకు ముందు అగ్రిమెంట్ ఫీజు రు. 2 లక్షల 9 వేలు ఉంది కనుక రెండవ సారి కూడా టెండర్‌ను రద్దు చేశాము. మూడవ సారి16.4.02న టెండర్ పిలవడం జరిగింది. నాలుగు టెండర్స్ వచ్చాయి. శ్రీ పి. కృష్ణప్రసాద్ రు. 1,91,000లతో, జి. అరవింద్ రు. 1,80,500లతో, ఎన్. రాఘువేంద్ర రావు రు. 1,61,000లతో , బి. హనుమాన్ గుప్తా రు. 1,90,000లతో వచ్చాయి. గత టెండర్‌కు దగ్గరలో ఉన్నందున టెండర్ కమిటీ నెగోషియేట్ చేసి రు. 2,80,000లకు పెంచారు. 23.5 న అలాట్ చేశారు. ప్రారంభం చేశారు. టెండర్ ప్రాసెస్ ప్రకారం చేస్తారు తప్ప మరొక రకంగా కాదు. రేట్లు తగ్గిస్తారా అన్నారు. ఆర్.టి.సికి లాభాలు రావాలి. బిజినెస్‌మ్యాన్ దక్షతతో వ్యవహరించవలసి ఉంటుంది. లాభాలు తెచ్చుకోవాలి. టెండర్ రేటు తగ్గించడం ఉండదు. నామినేషన్ పద్ధతి లేదు. దాదాపు 70 వేల మంది పాసింజర్స్ వస్తుంటారు. బిజినెస్‌మ్యాన్ దక్షతతో వ్యవహరించి, వ్యాపారం చేసుకోవాలి కనుక డబ్బు తగ్గించే అవకాశం ఉండదు.

## వరంగల్ జిల్లాలోని పాలకుర్తి మండలంలో గల పర్యాటక కేంద్రాలు

ప్రశ్న నెం. 64(4542–ఎం)

డా. ఎన్. సుధాకర రావు (చెన్నూరు)– గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) వరంగల్ జిల్లా, పాలకుర్తి మండలంలోని వాల్మిడి, బొమ్మేరు, పాలకుర్తి, నరసింహుల పేటలను వాటి ప్రాముఖ్యతలను దృష్టిలో ఉంచుకుని, పర్యాటక కేంద్రాలుగా వాటిని అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ( శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్ )**

అ) పాలకుర్తి మండలంలో పాలకుర్తి దేవాలయానికి కొన్ని సౌకర్యాలను మెరుగు పరచాలని ప్రతిపాదన ఉన్నది.
ఆ) పాలకుర్తి దేవాలయాన్ని సందర్శించే యాత్రికులు /పర్యాటకుల సౌకర్యార్థం పాలకుర్తి దేవాలయం వద్ద రు. 1.00 లక్ష వ్యయంతో పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించడమయింది.

డా. ఎన్. సుధాకర రావుః అధ్యక్షా, టూరిజంను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రిగారు చేపట్టిన చర్యలను, సర్వే సెక్టార్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చేసి, ఇన్‌డైరెక్ట్‌గా ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మా నియోజక వర్గంలోని పాలకుర్తి దేవాలయం దివ్యక్షేత్రంగా ఉంది. దాంతో పాటు, రామప్ప, వేయి స్థంభాల గుడిలను గుర్తించారు. త్వరగా వాటిని తీసుకుని టూరిజం మరియు దేవాదాయ శాఖల వారు కలసి, ప్రత్యేకంగా ఒక ప్యాకేజ్‌గా తీసుకోవాలి. వాటర్ సప్లయ్ చేయించారు. దీని విషయంలో వాటర్ స్పోర్ట్స్ గురించి అడుగుతున్నాను. దానికి అనుగుణంగా వాటర్ బాడీ ఉంది. 100

ఎకరాల వాటర్ బాడీ ఉంది. నీరు–మీరు కార్యక్రమం తరువాత ఇంకా పెరిగింది. వాల్మిడి, రామచంద్ర స్వామి దేవాలయం విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి. ఇది పురాతన దేవాలయం. వైశ్యులు పాలకుర్తి దేవాలయాన్ని, వైష్ణవులు రామచంద్రస్వామిని కొలుస్తారు. నా నియోజక వర్గంలో ఉన్నాయి. నరసింహుల పేట వెంకటేశ్వర స్వామి దేవాలయం కూడా ఉంది. పోతన జన్మస్థలం అయిన బమ్మెర ఉంది. అక్కడ స్మారక మందిరానికి ప్లాన్ ఉంది. కనుక టూరిజం, ఎండోమెంట్స్ శాఖలు సమన్వయంగా అభివృద్ధి చెయ్యాలని కోరుతున్నాను. బొమ్మూరులో 7 ఎకరాలలో పార్క్‌ను మా తండ్రి యతిరాజారావుగారి పేరుతో కట్టాలని ముఖ్యమంత్రిగారు మే నెలలో 9వ తేదీన ఫౌండేషన్ వేశారు. దానిని కూడా లుంబినీ పార్క్ మాదిరిగా చెయ్యాలని ఉంది. దానిని తీసుకోవాలని కోరుతున్నాను. నరసింహులపేట దేవాలయ విషయంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. 5.1.01న ఇచ్చారు. ఆరు నెలలలో కల్యాణమండపం కట్టించిన ఘనత వారికే దక్కుతుందని చెబుతూ వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వీటన్నిటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్‌: అధ్యక్షా, టూరిజంను ప్రమోట్ చెయ్యడానికి ప్రతి జిల్లాలో కూడా ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాము. ముఖ్యంగా సుధాకర రావుగారు చెప్పారు. వాల్మిడి లో కానీ మిగతా చోట్ల కానీ అభివృద్ధి చెయ్యాలని చెప్పారు. బొమ్మూరు ట్యాంక్ ఉంది. దానికి వాటర్ సప్లయ్ విషయంలో అక్కడ కన్సల్టెంట్‌ను నియామకం చేశాము. గౌరవ సభ్యులు వారితో పాటు ఆ ప్రాంతాలను విజిట్ చేసిన మీదట కొన్ని ముఖ్యమైన ప్రదేశాలలో అభివృద్ధి కార్యక్రమం చేపట్టడానికి సుమారు రు. 1 కోటి 33 లక్షలతో ఆ జిల్లాలో టూరిజంను ప్రమోట్ చెయ్యడానికి శాంక్షన్ చెయ్యడం జరిగింది. అదే విధంగా కొన్ని ట్యాంకుల విషయంలో ముఖ్యంగా వరంగల్ జిల్లాలో నరసింహులపేట గ్రామంలోని టెంపుల్ ట్యాంక్, బొమ్మూరు ట్యాంక్, రామప్ప ట్యాంక్‌లతో పాటు అనేక ప్రదేశాలలో టూరిజంను ప్రమోట్ చెయ్యడానికి ఆలోచిస్తున్నాము.
ఉ. 10.00

పుణ్య క్షేత్రాలను కూడా అభివృద్ధి చేయాలని సుధాకరరావు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే ఒక మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడున్న దేవాలయాల ప్రాంతాలలో యాత్రికుల సౌకర్యార్థం అన్ని విధాల ఫెసిలిటీస్ కల్పించడానికి రెండు డిపార్ట్‌మెంట్స్ కంబైండ్‌గా పనులు చేయడానికి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోబోతున్నారని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## తిరుమలలో మద్య, మాంసాల అక్రమ విక్రయం

**ప్రశ్న నెం. 65 (4545-జె)**

సర్వశ్రీ డి.వి. బాలవర్ధన రావు(గన్నవరం), కె. అచ్చన్నాయుడు – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పవిత్రమైన, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మాంసం, మద్యం విక్రయించి వినియోగించడం జరుగుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) సదరు పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తున్న భక్తులకు సంబంధించిన వస్తువులు, నగదును దొంగలు దోచుకుంటున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, అట్టి చర్యలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి. శివరామరాజు)

అ) లేదండి.
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.వి. బాలవర్ధనరావు:- అధ్యక్షా, అతి పవిత్రమైన వెంకటేశ్వర స్వామి నిలయం, అలాగే అంతర్జాతీయ ఖ్యాతి పొంది ముఖ్యంగా హిందూ ధర్మ ప్రచారానికి కేంద్రమైన తిరుమలలో మాంసం మరియు మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లుగా పేపర్లలో వార్తలు వస్తున్నాయి. ముఖ్యమైన రహదారుల మీద మాత్రమే ఈ నిఘా విభాగం ఈ రోజు పని చేస్తున్నది. కాలి దారుల గుండా, అడ్డదారుల గుండా, దొడ్డి దారుల గుండా వీటిని పైకి తీసుకువచ్చి అక్కడ అమ్మకం చేయడం జరుగుతూ వున్నది. ఈ నిఘా విభాగం వాళ్లు వాటిని కూడా చెక్ చేయవలసిన అవసరం వున్నది. అలాగే భక్తులు భగవంతుని దర్శనానికి వెళ్లినప్పుడు, పుష్కరిణిలో స్నానాలు చేసేప్పుడు చిన్న, చిన్న దొంగతనాలు జరిగి భక్తులు ఇబ్బందులకు గురి కావడం జరుగుతున్నది. మరి వీటి మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, తిరుమలలో మద్యపానాలు అమ్మడం , దొంగతనాలు అలాగే లూటింగ్‌లు, జరుగుతున్న విషయం వాస్తవమేనా అంటే లేదు అన్నాను. చట్ట ప్రకారం కొన్ని నిషేధాలున్నాయి. అవి బెగ్గింగ్ చేయకూడదు. పశువులు మరియు ఇతర జంతువులను చంప కూడదు. మద్యం వాడకూడదు. బీడీలు, సిగిరెట్లు, చుట్టలు కాల్చ కూడదు. అలాగే మాంసాహారం తిన కూడదు. అధికారాలు లేకుండా స్వతంత్రంగా ఎవరు ఎలాంటి హేర్ కట్టింగులలో పాలు పంచుకోకూడదని చట్ట రీత్యా ప్రొవిజన్స్ వున్నాయి. అయినా కొన్ని జరుగుతున్న మాట వాస్తవమే. అలాగే లూటీలు జరగడం లేదు కానీ మారు తాలాలతోటి క్వార్టర్స్ తాళాలు తీసి కొన్ని, కొన్ని దొంగతనాలు జరుగుతున్న మాట వాస్తవం. పిక్ ప్యాకెటింగ్ కొన్ని పరిస్థితులలో జరుగుతున్న మాట వాస్తవమే. అదీ గాకుండా బ్యాగులు, సూట్ కేసులు కొన్ని పరిస్థితులలో దొంగిలించబడుతున్నాయి. వీటిని అరికట్టాలి. పవిత్రమైన ఆ ప్రదేశంలో ఇలాంటివి జరగకుండా వాటికన్ సిటీ లాగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కూడా అభివృద్ధి చేయాలనే సత్ సంకల్పంతోటి వున్నాము. వాటిని ఎలా అరికడతారని గౌరవ సభ్యులు ప్రశ్న వేశారు. మూడు రకాలుగా అక్కడ ఫోర్స్‌ను పెట్టాము.

1) తిరుమల తిరుపతి దేవస్థానం క్రింద 380 మంది విజిలెన్స్ ఆఫీసర్లు పని చేస్తున్నారు. 160 మంది పోలీసు డిపార్ట్‌మెంట్ వారు, 12 మంది ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వారు పని చేస్తున్నారు. ఒక పథకం ప్రకారం జరగడానికి కో ఆర్డినేషన్ లేదు. విజిలెన్స్ ఆఫీసర్ సూపరింటెండింగ్ ర్యాంక్‌లో వున్నారు. డైరక్ట్ రిక్రూటీస్ 15 మంది పోలీసు ఆఫీసర్లే డిప్యుటేషన్ మీద విజిలెన్స్ ఆఫీసర్లుగా పని చేస్తున్నారు. అలాగే 200 మంది ఎక్స్ సర్వీస్ మెన్‌లు డైరక్ట్‌గా తిరుమల తిరుపతి దేవస్థానం ఎంపిక చేసుకుంటుంది. అలాగే 168 మందిని ఎన్‌ఫోర్స్‌మెంట్ రిక్రూట్ చేసి పంపిస్తుంది. ఈ 380 మంది మఫ్టీలో వుండి కేసులను తీసుకుని వెళ్లి అక్కడ పని చేస్తున్న పోలీసు డిపార్ట్‌మెంట్ డి.ఎస్.పి.గారికి అప్పగించాలి. వారికి స్వతంత్రమైన అధికారాలు లేవు. ఆ ప్రకారంగా ఎఫ్.ఐ.ఆర్. బుక్ చేయాలన్నా, యాక్షన్ తీసుకోవాలన్నా ఇదంతా డి.ఎస్.పి. ర్యాంక్ పోలీసు అధికారులు, ఎస్.పి.తో సమానమైన అధికారాలు కలిగి వున్నారు. విజిలెన్స్ ఆఫీసర్‌కు డైరక్ట్ అధికారాలు లేవు. అందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం పూర్తి అధికారాల తోటి అక్కడ విజిలెన్స్ ఆఫిసర్‌కు అన్ని కంట్రోల్ అధికారాలు ఇవ్వడం వల్లను, అలాగే ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు డైరక్ట్ కంట్రోల్ మనం చేయగలిగితే తప్పనిసరిగా ఇవన్నీ అరికట్టవచ్చు. ఈ దేవాలయ పవిత్రతను కాపాడడానికి అందరు సహకరించాలని అప్పీల్ చేస్తున్నాను.

## రైతులకు ఔషధీయ మొక్కల సరఫరా

ప్రశ్న నెం.66 (5034)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)- గౌరవనీయులైన చక్కెర, ఉద్యానవన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఔషధ మొక్కలను పెంచే ప్రభుత్వ నర్సరీలు ఎక్కడ ఉన్నాయి?
ఆ) ఆ మొక్కలను రైతులకు సరఫరా చేయడం జరుగుతుందా?
ఇ) ఔషధ మొక్కలు పెంచడానికై రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఏమిటి?
ఈ) ఔషధ మొక్కల ఆధారంగా ఉత్పత్తులను తయారు చేస్తున్న ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలేమిటి?

**చక్కెర, ఉద్యానవన శాఖ మంత్రి ( శ్రీ పి. నారాయణ స్వామి నాయుడు)**

అ) ఉద్యానవన శాఖలో ఔషధ మొక్కలు, సుగంధ పరిమణ మొక్కలను పెంచే ప్రభుత్వ నర్సరీలు లేవు.
ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.
ఇ) స్పష్టమైన మార్కెటింగు అవకాశాలు ఉన్న కారణంగా, నిమ్మగడ్డి, పచౌలి, ఉసిరి పంటలక, 2002-2003 సంవత్సరంలో ఒక్కొక్క లబ్దిదారులకు గరిష్టంగా హెక్టారు ఒక్కింటికి మొక్కల సామాగ్రి ధరలో 50 శాతం సబ్సిడీని సమకూర్చడం జరుగుతున్నది.
ఈ) ఔషధ, సుగంధ పరిమణ మొక్కలను పెంచి, ప్రాథమిక ప్రాసెసింగును చేసే ఉద్దేశ్యం ఉన్న చోట్ల రైతులకు శాఖ 50 శాతం సబ్సిడీపై పరికరాలను సమకూరుస్తున్నది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:- స్పీకర్ మేడమ్, క్వశ్చన్ అవర్‌లో మూడు క్వశ్చన్స్‌కే ఒకటిన్నర గంట సమయం అయిపోయింది. మొదటి క్వశ్చన్‌కు సంబంధించి 20 మంది మాట్లాడారు. గం. 8-30కు సభ ప్రారంభమైతే గం.9-30కు క్వశ్చన్ అవర్ అవ్వాలని అంటారు. ఇప్పుడు సమయం గం. 10-00లు అయింది. ఇక ఇంత తక్కువ సమయంలో మేము ఏమి మాట్లాడాలో మీరే చెప్పండమ్మా. ఒక్క నిమిషం కూడా మాట్లాడలేము. ప్రతి రోజు మేము రడీ అయి వస్తాము.

మేడమ్ స్పీకర్:- వేరే వాళ్లకు అవకాశం ఇవ్వకుండా మీరే మాట్లాడుతున్నారు. ఇప్పుడు అవకాశం దొరికింది గదా మాట్లాడండి.
ఉ. 10.10

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా, ముఖ్యంగా మూడు కారణాల వల్ల ఔషధ మొక్కల సాగుకు రైతులు ముందుకు రాలేకపోతున్నారు. ఒకటి - ఔషధ మొక్కల సాగుపట్ల రైతులలో తగిన అవగాహన లేకపోవడం . రెండు - ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం లభించకపోవడం . మూడు - మార్కెటింగ్ మార్గాలు తెలియకపోవడం . ఈ మూడు కారణాల వల్ల రైతులు ఔషధ మొక్కల పెంపకం కోసం ముందుకు రాలేకపోతున్నారు. బంజరు భూములలోను, వర్షాధార మెట్ట భూములలోను, సాగుకు

నోచుకోని పోరంబోకు భూములలోను పెంచడానికి అనువైన ఔషధ మొక్కలను గుర్తించారా? నీటి సాగుకోసం రైతులకు ఎటువంటి ప్రోత్సాహకాలను అందిస్తున్నారు? రెండు – ఏడాదిలో కొన్ని నెలలు మాత్రమే నీటి వసతి కలిగిన సారవంతమైన భూముల్లో సాగుచేయడానికి అనువైన ఔషధ మొక్కలను గుర్తించారా? అతిసారవంతమైన, నీటివసతి బాగా వున్న భూముల్లో సాగుచేయడానికి అనువైన ఔషధ మొక్కలు ఏమి వున్నాయి? ఔషధ మొక్కలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుండి ఏమి ప్రోత్సాహకాలను యిస్తున్నారు? మూడు – ఔషధ మొక్కల ద్వారా ఉత్పత్తులను తయారు చేయడానికి ప్రైవేటు వ్యక్తులు ముందుకు వస్తే , వారికి ఎటువంటి సదుపాయాలు కల్పిస్తున్నారు? ఔషధ మొక్కల నుండి ఉత్పత్తులు తయారైన తరువాత, రైతుల ఇళ్లలోనో, కళ్లాల్లోనో నిరుపయోగంగా పడి వుంటున్నాయి. ఇప్పటికే నలుగురైదుగురు ఎంఎల్ఏలు మాట్లాడుతూ వారి ప్రాంతాలలో పండించిన ఔషధ పంట నిరుపయోగంగా పడి వున్నట్లుగా చెప్పారు. మార్కెటింగ్ కేంద్రాలను జిల్లాకు ఒకటైనా యిస్తారా? గతంలో ఔషధ మొక్కలు అడవుల్లో పెరిగేవి. ప్రస్థుతం అడవులు చాలావరకు క్షీణించి పోయాయి. అందువల్ల వాణిజ్యపరంగా ఔషధ మొక్కలను పెంచవలసిన అవసరం ఏర్పడింది. రైతులు పండించే ఔషధ పంటకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం కోసం ప్రభుత్వం ద్వారా కేంద్రాలు ఏర్పాటు చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు: అధ్యక్షా, సభ్యులు రైతులకు చాలా అవసరమైన, ముఖ్యమైన ప్రశ్న అడిగారు. రాష్ట్ర స్థాయిలో ఒక ప్రత్యేకమైన బోర్డు ఏర్పాటయింది. అదిలాబాదు జిల్లాలో ఉసిరి 60 ఎకరాలలో పెంచగా ఎకరానికి రు. 2,500 చొప్పున సబ్సిడీ యిస్తున్నాము. మెదక్ జిల్లాలో 70 ఎకరాల్లో నిమ్మగడ్డి సాగు చేస్తూ వుండగా, ఎకరానికి రు.5,000 చొప్పున సబ్సిడీ యిస్తున్నాము. తూర్పుగోదావరి జిల్లాలో పచౌలీ 50 ఎకరాల్లో పెంచడం కోసం ప్లాన్ చేశారు. ఎకరానికి రు. 10,000 చొప్పున సబ్సిడీ యివ్వడం జరుగుతుంది. అదే విధంగా పశ్చిమ గోదావరి జిల్లాలో పచౌలీ 50 ఎకరాల్లో వేయడానికి ప్లాన్ చేశారు. ఎకరానికి రు. 10,000 చొప్పున సబ్సిడీ యివ్వబడుతుంది. పై జిల్లాల పరిధిలో వున్న రాజమండ్రి, తిరుపతి, ములుగు, మెదక్, అచ్యుతాపురం, ఖమ్మంలలో వన సంరక్షణ సమితుల వారు ఔషధ మొక్కలు పెంచుతున్నారు. ప్రస్థుతం అవసరమైన మొక్కలను, రైతులచే ముందుగా యిండెంట్ పెట్టించి , సొమ్ము చెల్లించినచో సప్లయ్ చేయడానికి ప్రభుత్వంలోని ఈ శాఖ ముందకు వస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: మార్కెటింగ్ సదుపాయాలను గురించి చెప్పమనండి.

మేడమ్ స్పీకర్: మార్కెటింగ్ గురించి మార్కెటింగ్ మినిష్టర్ చెబుతారు. వారు ఎలా చెబుతారు?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: మార్కెటింగ్ సదుపాయాలు లేనట్లయితే పండించిన పంటను రైతులు ఏమి చేస్తారు? ఆ ఒక్క విషయం చెప్పమనండి.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు: మార్కెటింగ్ మా వుద్దేశం కాదు. రైతులు పెంచే ఔషధ మొక్కలకు సబ్సిడీ యిచ్చి వారిని ప్రోత్సహించే పరిస్థితి తప్ప, మార్కెటింగ్ మా వుద్దేశం కాదు.

## అనంతపురం జిల్లా, నల్లచెరువు మండలంలోని త్రాగునీటి ప్రాజెక్టులు

ప్రశ్న నం . 67 (4539 – డి)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ)- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురం జిల్లా , నల్ల చెరువు మండలం లోని త్రాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పనులు చాలా మందకొడిగా కొనసాగుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) సదరు పనులను సత్వరమే పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ పి. శ్రీనివాస రెడ్డి):**

**అధ్యక్షా,**
అ) 2002 డిశంబరు నాటికి పనిని పూర్తి చేయాలని నిర్ణయించడమయింది.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: మేడమ్ స్పీకర్, నల్లచెరువు, తనకల్లు మండలాలలోని ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా కోసం రు. 20 కోట్ల వ్యయంతో బృహత్తరమైన త్రాగునీటి ప్రాజెక్టును మంజూరు చేసినందుకు నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు. భూ రత్నం అనే కంపెనీ వారు 22.6.2000 సంవత్సరంలో ఒక ఎగ్రిమెంట్ చేసుకున్నారు. 18 నెలల కాలంలో ఈ వర్క్స్ పూర్తి చేస్తామని అన్నారు. అంటే 21.12.2001 నాటికి ఈ వర్క్స్ పూర్తి కావలసి వున్నది. వీరి తీవ్ర జాప్యం, నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కాక నీటి ఎద్దడి ఏర్పడింది. వచ్చే ఐదు నెలల్లో పూర్తి చేస్తామని మంత్రిగారు హామీ యిచ్చారు. ఇప్పటికి 20 శాతం పనులు మాత్రమే పూర్తయినాయి. ఐదు నెలల్లో పూర్తి చేయడం కోసం ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? వర్క్స్ సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్ పై ఏమి చర్యలు తీసుకుంటారు? ఈ ప్రాజెక్టు పూర్తయితే ఎన్ని గ్రామాలకు త్రాగునీరు లభిస్తుంది? ఇతర గ్రామాలకు కూడా ఈ ప్రాజెక్టును విస్తరింపజేసే అవకాశం వుందా? అదేవిధంగా ఒడిసి, అమరగూరు, కదిరి రూరల్ ప్రాంతంలో డిడిపి క్రింద త్రాగునీటి ప్రాజెక్టును మంజూరు చేసిన మాట వాస్తవమా? అది ఏ దశలో వుంది? ఎప్పుడు ప్రారంభించి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఈ ప్రాజెక్టులకు వాటర్ సోర్స్ అయిన చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తు మరొక మీటర్ పెంచితే తప్ప అనుకున్న లక్ష్యం నెరవేరదు. ఆ విధంగా ఎత్తు పెంచడానికి ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? నీటి ఎద్దడి తీవ్రంగా వుంది. అనంతపురం జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, ఈ పని తప్పకుండా డిసెంబర్ 2002 నాటికి పూర్తి చేస్తాము. ఇందులో ఎటువంటి అనుమానం లేదు. ఇంతవరకు కాంట్రాక్టర్ తీసుకున్న దానిలో యంయన్‌పి క్రింద మంజూరు చేయబడింది. తిరిగి నాబార్డ్ క్రింద తీసుకొని, గత సంవత్సరమే మంజూరు యిచ్చాము. పనులు శీఘ్రంగా జరుగుతున్నాయి. డిసెంబర్ 2002 సంవత్సరం నాటికి పనులను పూర్తి చేయడం జరుగుతుంది. ఈ స్కీము పూర్తవుతే 52 గ్రామాలకు నీరు అందించగలుగుతాము. కోటి చెరువు, నల్లమడ, కదిరి, ఈ స్కీమ్ డిడిపి క్రింద శాంక్షన్ అయింది. కోటిచెరువు – నల్లమడకు రు. 8 కోట్లు, నల్లమడ – కదిరికి రు. 3 కోట్లు డిపిపి క్రింద శాంక్షన్ అయింది. రెండింటికి సోర్స్ చిత్రావతి నది. ఈ నదిపైన యిరిగేషన్ డిపార్ట్‌మెంట్ క్లియరెన్స్ యిస్తే, కట్ట ఎత్తు పెంచుకోవలసిందిగా చెప్పారు. ఆల్‌రెడీ స్కీమ్ తయారుగా వుంది. క్లియరెన్స్ రాగానే , సోర్స్ ఫైనల్ కాగానే టెండర్స్ పిలుస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## తూర్పు గోదావరి జిల్లా మామిడికుదురులో ఎం.పి.డి.ఒ. కార్యాలయ నిర్మాణం

ప్రశ్న నెం .68( 4553 -పి.)

సర్వశ్రీ అయ్యాజీ వేమా, మానేపల్లి (నగరం), కె. లక్ష్మణ్(ముషీరాబాద్), కె. హరిబాబు(విశాఖపట్నం), ఎం . ధర్మారావు, టి. వెంకటరమణా రెడ్డి(మెట్‌పల్లి), ఎం .యస్. పార్థసారథి (కదిరి)- గౌరవనీయులైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురు వద్ద ఎంపిడివో కార్యాలయ నిర్మాణం కోసం ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకుంటున్నది?
ఆ) అయితే దానిని ఎప్పుడు నిర్మిస్తారు?

**శ్రీ పి. శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా,**

అ) అవునండీ.
ఆ) ఈ విషయం పరిశీలనలో వుంది.

శ్రీ అయ్యాజీ వేమా, మానేపల్లి: అధ్యక్షా, మామిడికుదురు మండలం నగరం గ్రామం ప్రధాన గ్రామం . 1989లో మండలం ఏర్పడింది మొదలు, మండల కార్యాలయం అద్దె భవనంలో వుండడం వల్ల అసౌకర్యంగా వుంది. ఈమధ్య కాలంలో గ్రామాలలో కార్యాలయాలట ఆవశ్యకత పెరిగింది. మహిళా సంఘాలు దీపం పథకం కోసం వాడుకోవడం జరుగుతోంది. మండల సర్వసభ్య సమావేశాలు బహిరంగ ప్రదేశాలలో పెట్టడం వల్ల గ్రామాలకు సంబంధించని వ్యక్తులు కూడా, అందులో చేరడం వల్ల సర్వసభ్య సమావేశం సరిగా జరగడం లేదు. ఎప్పటిలోగా యిక్కడ ఎంపిడివో కార్యాలయం కట్టడానికి అవకాశం కల్పిస్తారు? ఆల్‌రెడీ 30 సెంట్ల భూమిని ఎంపిడివో కార్యాలయం కట్టడం కోసం ప్రభుత్వ కార్యాలయం పక్కనే కేటాయించడం జరిగింది. ఎప్పటిలోగా కార్యాలయం నిర్మాణం కోసం ఆదేశాలు యిస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.
ఉ.10.20

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- తూర్పు గోదావరి జిల్లాలో 57 మండలాలకు గాను 38 మండలాలకు బిల్డింగ్స్ ఉన్నాయి. మరొక 7 మండలాల బిల్డింగ్స్ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇంకా 12 మండలాలకు బిల్డింగ్స్ కట్టవలసి ఉంది. గౌరవ శాసనసభ్యులు చెప్పిన దానిని దృష్టిలో పెట్టుకొని, తప్పనిసరిగా త్వరలోనే బిల్డింగ్ నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుంది.

## శ్రీకాకుళం జిల్లాలో ఎర్రనల్లి తెగులు వల్ల నష్టం

ప్రశ్న. నెం . 69(4541-డబ్ల్యు)

డా. కే. రేవతిపతి (టెక్కలి) - గౌ. చక్కెర, ఉద్యానవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) శ్రీకాకుళం జిల్లాలో కొబ్బరి చెట్లకు ''ఎర్రనల్లి '' కారణంగానూ, జీడిమామిడి చెట్లకు ''టి. దోమ '' కారణంగానూ రైతులు నష్టాలకు గురవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**శ్రీ పి . నారాయణస్వామి నాయుడు :–**

అ )అవునండీ.

ఆ) రైతు సమావేశాలను నిర్వహించడం, వేరును శుద్ధి చేయడానికి సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించడం, పురుగు మందులు మొదలైనవి చల్లడానికి ఫుట్ స్ప్రేయర్లను సరఫరా చేయడం ద్వారా శ్రీకాకుళం జిల్లాలో కొబ్బరి చెట్టుపై వచ్చే ఎరియోఫైడ్ మైట్‌ను, జీడిమామిడి వంటి వాటిపై వచ్చే ''టి. దోమ'' ను నియంత్రించడానికి అవసరమైన చర్యలను తీసుకొనడమయింది.

డా. కే. రేవతిపతి :– రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్ , మంత్రిగారు రెండవ ప్రశ్నకు సమాధానం చెపుతూ శ్రీకాకుళం జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించామని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలోని 100 కి.మీ. తీరప్రాంతంలో కొబ్బరి, జీడి పంటలను అపరిమితంగా పండించడం జరుగుతున్నది. అయితే టెక్కలి నియోజకవర్గానికి వచ్చేసరికి సుమారు 30 వేల ఎకరాల్లో జీడి, 20 వేల ఎకరాల్లో కొబ్బరి పంట పండించడం జరుగుతున్నది. దురదృష్టవశాత్తూ గత మూడు సంవత్సరాలుగా జీడి పంటకు ''టి.దోమ '', కొబ్బరి పంటకు '' ఎర్రనల్లి '' వ్యాధులు సోకడం వల్ల చాల ఎక్కువుగా నష్టం జరుగుతున్నది. వీటి గురించి చాలసార్లు అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినా ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవడం లేదు. మంత్రిగారు సమాధానం చెపుతూ, జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా అవగాహన సదస్సులను నిర్వహించామన్నారు. కాని ఇంతవరకు అటువంటి సదస్సులు నిర్వహించబడలేదు. జీడి పంటకు వచ్చే టి. దోమ వ్యాధిని నివారించాలంటే మోనోక్రోటోఫాస్ మందును సబ్సిడీ మీద రైతాంగానికి సప్లయ్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అట్లాగే, కొబ్బరి పంటకు వచ్చే ఎర్రనల్లి వ్యాధి వల్ల కొబ్బరి పిందె దశలోనే రాలిపోవడం, దాని మూలంగా రైతాంగానికి చాల ఎక్కువ నష్టం జరుగుతున్నది . వ్యవసాయశాఖాధికారుల సూచనల మేరకు చూసుకొంటే, అక్టోబరు, ఫిబ్రవరి నెలల్లో ఒక ఏడాదిలో మూడుసార్లు మోనోక్రోటోఫాస్‌ను స్ప్రే చేయాలి. ఒక హెక్టారుకు ఒక లీటరు ఈ మందును సప్లయ్ చేస్తే రైతాంగానికి చాల మేలు జరుగుతుంది. కాబట్టి కొబ్బరి పంట వేసిన రైతులకు 50 శాతం సబ్సిడీ క్రింద హెక్టారుకు ఒక లీటరు మోనోక్రోటోఫాస్ మందు సప్లయ్ చేయమని మీ ద్వారా కోరుకుంటున్నాను.

వ్యాధి సోకిన జీడి పంట వల్ల, జీడి పిక్కల్లో చాల తక్కువ క్వాలిటీ ఉంటున్నది. దాని వల్ల కొనుగోలు బాగా తగ్గిపోయింది. కాబట్టి, మార్క్‌ఫెడ్ లేదా మార్కెట్ కమిటీల ద్వారా జీడి పిక్కలు కొనుగోలు చేసే ఏర్పాటు ఏమైన చేస్తారా?

పత్తి, మిరప, పొగాకు పంటలు క్రాప్ ఇన్స్యూరెన్స్ క్రింద కవర్ అవుతున్నాయి. అదే విధంగా కొబ్బరి, జీడి పంటలను కూడ ఇన్స్యూరెన్స్ క్రింద కవరేజ్ చేసి, ఆ రైతులను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు :– అధ్యక్షా, రాష్ట్రంలోని 15 జిల్లాల్లో కొబ్బరి పంటకు ఎర్రనల్లి వ్యాధి బాగా సోకి, పంటను నష్టపెట్టే పరిస్థితి ఉంది. దానికి గాను కేంద్ర ప్రభుత్వం ఇదివరకే, రూ. 3 కోట్ల 70 లక్షల నిధుల్ని ఈ వ్యాధి నివారణ చర్యలు తీసుకోవడానికి మంజూరు చేయగా, అందులో మొదటి విడతగా, 1 కోటి, 85 లక్షల రూపాయాలు విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు ఆ వ్యాధిని కొంతవరకు అదుపులో ఉంచడమయింది.

ఇక జీడి పంటను నష్టపరిచే టి. దోమ నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి రై తుల్లో అవగాహన కల్పించేందుకు గాను డిపార్టుమెంట్ వారు వివిధ గ్రామాల్లో , ప్రాంతాల్లో ఎక్కడ ఈ వ్యాధి ఎక్కువుగా ఉందో అక్కడ ఉన్నటువంటి రైతులందరినీ సమీకరించి వారికి తెలియచేయడం జరుగుతున్నది. గౌ.శాసనసభ్యులు అవగాహన సదస్సులు ఎక్కడా

నిర్వహించలేదని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో పలాస, టెక్కలి, శ్రీకాకుళం, పాలకొండ, రాజాం ప్రాంతాల్లో రైతు అవగాహన సదస్సులు నిర్వహించి, రైతులకు సూచనలివ్వడం జరిగింది.

డా.కే. రేవతిపతి :- మంత్రిగారు అవగాహన సదస్సుల గురించే చెప్పారు. జీడి పంట వేసుకున్న రైతాంగానికి సబ్సిడీ ఇస్తామని చెప్పలేదు. జీడి పంటకు వచ్చే టి.దోమ నివారణకు కావలసిన మోనోక్రోటోఫాస్ మరియు ఎండోసల్ఫాన్ మందులను 50 శాతం సబ్సిడీ క్రింద రైతాంగానికి సప్లయ్ చేస్తారా లేదా అనేది నాకు కావలసిన సమాధానం .

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు : అది ఆలోచిస్తాం .

## ఘనాపురం లోని మండల పరిషత్తు, ఎం.ఆర్.ఒ. భవనాల పునర్నిర్మాణం

ప్రశ్న నెం. 70(4543-పి)

శ్రీ పొడెం వీరయ్య (ములుగు)- గౌ.పంచాయితీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఘనపురంలోని మండలపరిషత్, మండల రెవిన్యూ కార్యాలయ భవనాలను నక్సలైట్లు పేల్చి వేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సదరు భవనాల నిర్మాణం కోసం ఏవైన చర్యలను తీసుకున్నారా?
ఇ)సదరు భవనాల పున:నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

**శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :-**

అ) అవునండీ
బి) మండల రెవిన్యూ కార్యాలయం మరమ్మతులు, పునర్నిర్మాణం కోసం మొత్తం రూ. 1.50 లక్షలను విడుదల చేయడమయింది. మండల పరిషత్ కార్యాలయ భవనం విషయం కూడ పరిశీలనలో ఉంది.
ఇ) మండల రెవిన్యూ కార్యాలయ మరమ్మతులను రోడ్లు, భవనాల శాఖ చేపడుతుంది.

శ్రీ పొడెం వీరయ్య :- అధ్యక్షా, మండల రెవెన్యూ కార్యాలయానికి గాను .1.50 లక్షలు విడుదల చేయడం జరిగిందని చెప్పినందుకు చాల సంతోషం . కాని అధ్యక్షా, ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిపాదనలు లేవు. దయచేసి దీనిని కేవలం కాగితాల మీద వరకే పరిమితం చేయకుండా వాస్తవ రూపంలోకి తీసుకొని రావలసిందిగా కోరుతున్నాను.

నాలుగు సంవత్సరాల క్రిందట గోవిందరావుపేట ఎం .పి.డి.ఓ. కార్యాలయాన్ని నక్సలైట్లు పేల్చివేశారు. దాని నిర్మాణం ఇంతవరకు చేపట్టలేదు. అదే విధంగా ఏటూరునాగారం మండల రెవిన్యూ కార్యాలయాన్ని పేల్చివేయడం జరిగింది. దాని పున : నిర్మాణానికి కూడ ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. అయిదు సంవత్సరాల క్రితం మంత్రిగారు జనగామ నియోజకవర్గంలోని దేవురావుపల్లికి వచ్చినపుడు వెనుకబడిన నా ములుగు నియోజకర్గంలో ఈ రకమైన ఇబ్బందులను గుర్తించి, అక్కడ భవనాల నిర్మాణం కొరకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. వెంటనే వాటిని విడుదల చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- గౌ.సభ్యులు చెప్పిన ప్రకారం వరంగల్ జిల్లాలో 50 మండలాలకుగాను 29 మండలాలకు బిల్డింగ్స్ ఉన్నాయి.

ఉ. 10.30

11 మండలాల్లో బిల్డింగ్సు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఇంకా 10 బిల్డింగ్సు కావాలి. ప్రత్యేకంగా ఈ ఘన్‌పురం మండలానికి సంబంధించి నక్సలైట్సు పేల్చివేయడం వల్ల ఎమ్మార్వో, ఎండీఓ ఆఫీసులు ధ్వంసం అయ్యాయి. ఎండీఓ ఆఫీసు రిపేర్సు చేయిస్తే సరిపోదు. కంప్లీట్‌గా రీస్ట్రక్చర్ చేయాల్సిన అవసరం ఉంది. దీనికి సుమారు రూ.26 లక్షలు అంచనా వేశారు. నక్సలైట్సు పేల్చివేసిన దానికి గైడ్‌లైన్సు ప్రకారం హోం డిపార్టుమెంటుతో సంప్రదిస్తున్నాం. వారిని సంప్రదించిన మీదట కొన్ని మండలాలకు హోం డిపార్టుమెంటు వారు ఇచ్చారు. అదే రీతిలో సంప్రదింపులు చేసి, నిధులు సమకూర్చుడానికి ప్రయత్నం చేస్తున్నాం. అదే విధంగా జిల్లాలో 7 చోట్ల బిల్డింగ్సు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. త్వరలో వాటిని కంప్లీట్ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ పోడెం వీరయ్య ః- అధ్యక్షా, మంత్రి గారు తప్పనిసరిగా చేస్తామని చెప్పారు. కాని పరిపాలనా పరంగా చూస్తే, చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. వీటి పునర్నిర్మాణాలు ఎప్పటి వరకూ పూర్తిచేస్తారు? టైం ఫిక్సేషను చేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి ః- అధ్యక్షా, గౌరవ సభ్యులకు మీ ద్వారా ఇప్పటికే మనవి చేశాను. నక్సలైట్సు పేల్చివేసిన బిల్డింగ్సు కు కొన్ని నిబంధనలున్నాయి. హోం డిపార్టుమెంటు వారు కొంత డబ్బు మంజూరు ఇచ్చారు. దాని ప్రకారం తెలియజేసేది, వారితో సంప్రదింపులు చేసి, ఈ రీస్ట్రక్చరింగు పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్ కర్నూలు, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజక వర్గాలకు రామన్‌పాడు నీటి సరఫరా పథకం మంజూరు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .70(ఎ)(5205 - జె)

సర్వశ్రీ జి. జైపాల్‌యాదవ్(కల్వకుర్తి), కె. దయాకర్‌రెడ్డి(అమరచింత), వై. ఎల్లారెడ్డి(మక్తల్), ఎం. చంద్రశేఖర్ (జడ్చర్ల)- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) మహబూబ్‌నగర్ జిల్లాలో నాగర్‌కర్నూలు, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాలకు నీటిని సరఫరా చేయడానికి ఉద్దేశించిన రామన్‌పాడు నీటి సరఫరా పథకం ప్రతిపాదన ప్రస్తుతం ఏ దశలో ఉంది?

ఆ) పై పథకాన్ని చేపట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**శ్రీ పి. శ్రీనివాసరెడ్డి ః**

అ) ప్రాజెక్టు రూపొందించే దశలో ఉంది.

ఆ) పై పథకానికి చెందిన కొన్ని జనావాసాలతో సహా మహబూబునగరు జిల్లాలో 241 సమస్యాత్మక జనావాస ప్రాంతాలకు వర్తింపు చేసే ఒక ప్రాజెక్టు ప్రతిపాదనను మంజూరు చేయడానికై కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. అది ప్రొసెస్‌లో ఉంది.

శ్రీ జి. జయపాల్‌యాదవ్ :- అధ్యక్షా, మహబూబునగర్ జిల్లాలో ఎక్కువ శాతం గ్రామాలలో ఫ్లోరైడ్ ఉన్నందువల్ల ఆ గ్రామాలలో ఉన్న ప్రజలకు అనేక రకాల ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు రావడం జరుగుతోంది. ముఖ్యంగా మొదటిసారిగా 1998-99 సంవత్సరంలో కృష్ణా నదీ సమీపంలో ఎల్లూరు గ్రామం సమీపంలో కోతిగుండు ప్రాంతంలో కృష్ణా నది పైన లిఫ్ట్ చేసి, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాలలో గ్రామాలకు మంచి నీరు అందించాలనే ఉద్దేశంతో అప్పుడు రూ.135 కోట్లతో ఒక ప్రాజెక్టును రూపొందించడం జరిగింది. అదే విధంగా 2000-01 సంవత్సరంలో రామన్‌పాడు నుంచి వనపర్తి ప్రాంతంలో ఉన్న గ్రామాలకు నాగర్‌కర్నూలు ప్రాంతం గ్రామాలకు కల్వకుర్తి, అచ్చంపేట అన్ని మండలాలకు ఒక్క ఆమ్రాబాద్ తప్పిస్తే, మంచి నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో రూ.172 కోట్లుతో ఒక ప్రాజెక్టు తయారు చేయడం జరిగింది. ఇప్పటివరకూ ఈ 4 నియోజకవర్గాలలో 250 ఫ్లోరైడ్ విలేజెస్ ఐడెంటిఫై చేయడం జరిగింది. 600 గ్రామాలకు సంబంధించి ఈ ప్రాజెక్టు మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించిన విషయం వాస్తవమా? మంత్రి గారిని అడుగుతున్నాను.

అదే విధంగా సత్యసాయిబాబా గారు కల్వకుర్తి ప్రాంతంలో గ్రామాలకు మంచినీరు ఇవ్వాలనే ఉద్దేశంతో దిండి ప్రాజెక్టు ద్వారా రూ.12 కోట్లు అంచనాతో డబ్బు మంజూరు చేశారు. ఇప్పటివరకూ ఆ రూ.12 కోట్లు ఖర్చు చేయలేదు. కల్వకుర్తి నియోజకవర్గానికి నీరు అందలేదు. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకువచ్చి, ఈ సంవత్సరం ఈ ప్రాజెక్టును చేపట్టి, ఆ ఫ్లోరైడ్, మంచినీరు ఇబ్బంది ఉన్న 4 నియోజకవర్గాల గ్రామాలకు నీటిని అందించడానికి ఎలాంటి చర్యలు చేపట్టిందీ చెప్పాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. గతంలో ఈ ప్రాజెక్టును వేరే జిల్లాకు తరలించారనే అపవాదు కూడా ప్రభుత్వంపై ఉంది. దయచేసి దీనిపైన సరైన సమాధానం చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, మహబూబునగరు జిల్లాలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. 3,191 గ్రామాలు జిల్లాలోఉంటే, ఇప్పటికి fully covered 2,210. Quality affected గ్రామాలు 246. partially covered గ్రామాలు 735. గౌరవ సభ్యులు జయపాల్ యాదవ్ గారు చెప్పిన స్కీం వనపర్తి, నాగర్‌కర్నూలు, అచ్చంపేట, కల్వకుర్తి లకు సంబంధించి దీనిలో మేము రీసర్వే చేయిస్తున్నాము. గ్రామాలవారీగా ఎక్కడెక్కడ ఫ్లోరైడ్ ఉందో, స్కేర్సిటీ ఉందో రీసర్వే చేయడం జరుగుతోంది. అందువల్ల వీటిని ఏదో ఒక స్కీములో ఇన్‌క్లూడ్ చేసి, ఈ ప్రాబ్లమేటిక్ విలేజెస్‌కు మంచినీరు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది.

## రాష్ట్రంలోని నేతపనివారికి సంబంధించిన సమస్యలు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.**70- B** 5208 – టి.

శ్రీ పడాల భూమన్న :- అధ్యక్షా, ఈ ప్రశ్న మీ దృష్టికి తెస్తున్నాను. ఇంతకు ముందు ఇదే అసెంబ్లీలో 22 ఫిబ్రవరి నాడు నోముల నరసింహయ్య గారు ఈ ప్రశ్న వేశారు. దీనిలో డీటెయిల్సు ఇచ్చాం. Madam Speaker, I want to quote from page 460 of Kaul and Shakdhar. " A question must not repeat in substance questions already answered or to which an answer has been refused. Repetition of questions which have already been fully answered is treated as an abuse of the right of questioning or calculated to obstruct or prejudicially affect the procedure of the House. "

SRI K. CHANDRASEKHAR RAO: How can he raise this after allowing the question by the Hon'ble Speaker?

శ్రీ పడాల భూమన్న :- నేననేది, కేవలం ఈ కౌల్ అండ్ షఢ్గర్‌లో ఉన్నదని కాదు. ఎందుకంటే, ప్రతిసారీ ఒకే ప్రశ్న వేస్తే రిపిటీషను వస్తుంది. ఎక్స్‌పర్ట్సు గాని, స్టాటిస్టిక్సు గానీ చెప్పేది ఏది తగ్గించాలనుకుంటున్నామో అది ఎక్కువ అవుతుందనే భావనతో, రిపిటీషను అయ్యిందని చెబుతున్నాను. రిపిటీషను అయినది తప్ప మిగిలినది చెబుతాను.

మేడమ్ స్పీకర్ :- నేను అడ్మిట్ చేశాను. మీరు ఆన్సర్ చేయండి.

**SMT. KONDA SUREKHA, SRI DHARMANA PRASADA RAO (Narasannapet), SRI K. SATYANARAYANA GOUD(Choppadandi) AND SRI M. HANUMANTHA RAO(Mangalagiri) -** Will the Minister for Handlooms and Textiles be pleased to state:

(a) Whether it is a fact that more than 300 weavers committed suicide during the last 3 years;
(b) Whether there is any proposal with the Government to provide full time employment and remunerative wages to weavers;
(c) Whether there is any proposal with the Government to withdraws 9.2% excise tax imposed on rock wool;
(d) Whether the Government is contemplating to allocate Rs.250 crores to save the Handloom Industry; and
(e) The steps taken by the Government to strengthen the APCO?

**SRI PADALA BHUMANNA:**

(a) No sir. 25 suicidal deaths of weavers were reported in different parts of the State.

(b) In order to provide employment opportunity and remunerative wages to weavers, enhanced production plan has been prepared by APCO with a total amount of Rs.55.00 crores involving 424 societies.
(c) Government of India was requested to withdraw 9.2% of excise duty imposed on hank yarn.
(d) An amount of Rs.42.59 crores was allotted under the Plan Budget for the year 2002-2003. In addition to this, an amount of Rs.6.50 crores was reappropriated to provide working capital support to APCO and power tariff concession to powerloom weavers.
(e) Restructuring proposal was sanctioned by Government of India under Deen Dayal Hathkargh Protshana Yojana (DDHPY) with a total outlay of Rs.40-00 crores for revamping APCO.

ఉ. 10 . 40

శ్రీ ఎం హనుమంత రావు : మేడమ్, ఈ చేనేత పరిశ్రమకు సంబంధించినంతవరకు ఉత్పన్నమయిన సమస్యల మీద గత మూడు సంవత్సరాల నుండి చర్చలు జరుగుతున్నాయిగానీ వారికి ఏ రకమైన న్యాయం జరగడంలేదనే విషయం నేను ఈ సభదృష్టికి తెస్తున్నాను . ఎందుకంటే ఈ నిల్వలు పేరుకుపోవడానికి కారణం ఏమిటి ? చేనేత నిల్వలు ఈనాడు రాష్ట్రంలో దాదాపు రు 2 కోట్ల వరకు నిల్వ ఉన్నాయి . ఆప్కో ద్వారా గతంలో రు 120 కోట్ల వరకు సేల్స్ జరిగిన మాట వాస్తవం . గత సంవత్సరం రు 19 కోట్ల వరకు వ్యాపారం చేస్తుంది . దీనివలన రాష్ట్రంలో ఉన్న ప్రైమరీ సొసైటీల దగ్గర గానీ, ప్రైవేటులో ఉండే మాస్టర్ వీవర్స్ దగ్గర గానీ, వీవర్స్ స్వంతంగా తయారుచేసుకున్నవి గాని నిల్వలు పేరుకుపోయిన మాట వాస్తవం . గతంలో ఇటువంటి పరిస్థితి ఎదురైనపుడు నిల్వ ఉన్న సరుకును ప్రభుత్వం ఆప్కో ద్వారా కొనుగోలు చేసినపుడు కొన్ని సంవత్సరాల వరకు ఇబ్బంది తీరి కొంతకాలం వరకు పరిస్థితి బాగానే ఉంది . ఈనాడు చేనేత నిల్వలు కొనుగోలు

చేయాలని ప్రభుత్వం ఆప్కోకు ఆదేశించి రెండు మాసాలు అయినా, పోచంపల్లిలో కొనుగోలు చేసి ఎగ్జిబిషన్స్ ద్వారా కొంత సరుకు అమ్మినమాట వాస్తవం . ఇతర ప్రాంతాలలో ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కొనుగోలు చేయలేదు . కొంటామని చెప్పి ఆప్కో విధానాలు మార్చుకుని ఆప్కో సేల్స్‌మెన్‌ను పంపారు . అక్కడ చీరాల, మంగళగిరి ప్రాంతాలలో సుమారు రు 10 కోట్ల సరుకు నిల్వ ఉంది . ఈ నిల్వలు కొనుగోలు చేసేదానికి 10, 15 టీములు పంపి కొనుగోలు చేస్తామని కమీషనర్‌గారు చెప్పారు . ఈనాటి వరకు ఒక్క మీటరు కూడా కొనుగోలు చేయలేదు . వారు కొనుగోలు చేసే విధానం ఎలా ఉందంటే ఇంట్లోకి కావలసినవారు 10 చీరలు, 20 చీరలు కొనుక్కునేవిధంగా వారు చేస్తున్నారు తప్ప కొనడం కుదరడంలేదు . వారికి ఉండే ఇబ్బందులు తీర్చడానికి మార్కెట్ ఫెసిలిటి లేదు . కాబట్టి ఎంతో కొంత కొనుగోలు చేసి ఆప్కో ఎగ్జిబిషన్స్ ద్వారా అమ్మకాలు చేస్తే తప్ప వారికి న్యాయం జరిగే పరిస్థితి లేదు . చేనేత కార్మికులు ఆకలిచావులకు గురై, అనేక రకాలైన ఇబ్బందులకు గురౌతున్న విషయం మంత్రిగారు ఇందాక కూడా చెప్పారు . అయినా కూడా వారు ఈ రకంగా ఇబ్బంది పడుతుంటే, మంత్రిగారు ఒకసారి ఆ చేనేత ప్రాంతాలను తిరిగి చూడాల్సిన అవసరం ఎందైనా ఉంది . దుర్భరమైన జీవితం వారు గడుపుతున్నారు అనేది వాస్తవం . మనం ఈ అసెంబ్లీలో ఏదో రకమైన నిర్ణయం తీసుకుని వారికి న్యాయం చేయకపోతే ఇంకా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను . ఈ రకమైన ఇబ్బంది ఉన్నపుడు, ఎంతో కొంత నష్టం వచ్చినా కూడా ప్రభుత్వం కొంత పెట్టుబడి పెట్టి వారిదగ్గర వున్న నిల్వలను కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందనే విషయాన్ని మంత్రిగారికి తెలియజేస్తున్నాను . ఇంతవరకు ప్రభుత్వం ఈ విధానంగా ఒక్క మీటరు కూడా కొనుగోలు చేయలేదు . ప్రైవేటులో ఉండే చీరలు గానీ, డ్రెస్ మెటీరియల్స్ గానీ చాలామంచి రంగులు, ఇండియాలో వున్న అన్ని ప్రాంతాలలో ఖర్చుయేవిధానం కలిగిన నిల్వలు ఉన్నాయి . ఇవన్నీ వారు స్వంతగా ఇతర జిల్లాల నుండి ఢిల్లీ, ముంబాయి, బెంగుళూరు లాంటి ప్రాంతాలకు వెళ్లి అమ్ముకునే పరిస్థితి వీవర్స్‌కు లేదు . అటువంటి సౌకర్యం కలిగించాలంటే ప్రభుత్వం తప్ప వేరే మార్గం లేదు . దీనిని కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని నేను ప్రభుత్వానికి విన్నవించుతున్నాను .

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి): అధ్యక్షా, వ్యవసాయ రంగం తరువాత అత్యధిక ప్రజానీకం కలిగింది చేనేత రంగం . నెల్లూరు జిల్లాలో ఈ పరిశ్రమపై 41 వేల 102 మంది ఆధారపడి వున్నారు . జౌళివిధానం ప్రభావం వలన నూలుధర పెరిగి చేనేతరంగం సంక్షోభంలో పడింది . వెంకటగిరి జరీచీరల తయారీలో చేనేత కార్మికులు సిద్ధహస్తులు . జాతీయస్థాయిలో 6 సార్లు అవార్డులు కూడా తీసుకున్నారు . పేరుగాంచిన చేనేతవస్త్రాలు తయారు చేస్తున్న వీవర్స్ కాలనీ, నారాయణ రెడ్డి పేట, సంగం, వింజమూరు, పాటూరు, బుచ్చి, కసుమూరు, వావిళ్ల, గుమ్మళ్లదిబ్బ తదితర ప్రాంతాలలో చేనేత వృత్తి మీద ఆధారపడి జీవనం చేస్తున్నారు . అసలే అమాయక బ్రతుకులు, పైన పడగళ్ల వానలాగా ముడిసరుకులపై పన్నులు రద్దుచేయాలని చేనేత కార్మికులు ముక్తకంఠంతో కోరుతున్నారు . ఇటీవల అప్పుబాధలు భరించలేక, జీనవం గడుపుకోలేని పరిస్థితిలో జెల్లి పెంచెలయ్య ఆదాయం లేక ఆత్మహత్య చేసుకున్న విషయం పత్రికలలో వచ్చింది . ఇటీవల జెల్లి వెంకటస్వామి అప్పుల బాధల వలన కన్నుమూశారు . మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . జరీపై 8 . 1 శాతం అమ్మకం పన్ను విధించిన విషయం వాస్తవమా ? 9 . 2 శాతం ఎక్సైజ్ డ్యూటీ రీఇంబర్స్‌మెంట్ విషయంలో ఆచరణసాధ్యం కాని కొన్ని షరతులు పెట్టిన విషయం వాస్తవమా ? చీరాల, మంగళగిరి ప్రాంతాలలో రు 10 విలువ కల నిల్వలు ఉన్నాయి . దీని కొనుగోలుపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ? చేనేత మంత్రిగారు ప్రకటించిన రు 250 వృద్ధాప్య పింఛనులు తాలూకు అధికారాలు జారీచేశారు . వెంకటగిరి లో 12 వేల నుండి 15 వేల మంది చేనేత కార్మికులు ఉన్నారు . అందులో 60 సంవత్సరాలు దాటినవారు 3 వేల పైగా ఉంటే 300 మందికి మాత్రమే కంటితుడుపు చర్యగా పింఛను ఇచ్చారు . 20 వేల గృహాలు చేనేత కార్మికులకు కట్టిస్తామని వాగ్దానం చేశారు . ఇప్పటికి ఎన్ని కట్టారు ? మిగిలినవి ఎప్పుడు పూర్తి చేస్తారు ? సహకార రగం, సహకారేతర రంగం ద్వారా చేనేత కార్మికుల దగ్గర వున్న నిల్వ సరుకు ఆప్కో కొనుగోలు చేస్తుందా ? మంత్రిగారు సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను . అధ్యక్షా, వీరిపై ఇక్కడ పేపర్లలో వచ్చిన వార్తలు కూడా

ఒకసారి గమనించండి . చినిగిన చేనేత బ్రతుకులు, చేతిలో కళా నైపుణ్యం, పనిలేక ఆకలిరాజ్యం, నేతలు ఎందరు మారినా, మారని నేత బ్రతుకులు, ఉరితాళ్లు పేనుతున్న వస్త్ర పరిశ్రమ . దీనిగురించి వెంటనే సరైనచర్య తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ కె సత్యనారాయణ రావు ః అధ్యక్షా, గతంలో మనం చూశాము . ఆప్కో బకాయిల కొరకు 3 సంవత్సరాలు పోరాటం చేసి వీధిన పడితే బకాయి చెల్లించడానికి ఇన్ని సంవత్సరాలు పట్టింది . ఆప్కో ద్వారా ప్రాథమిక సంఘాల నుండి కొనుగోలు చేసిన వారికి సరైన డబ్బులు ఇవ్వకపోతే వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి చేశాము. ప్రాథమిక సహకారం సంఘాలలో బట్టలు నిల్వ పేరుకుపోయి, అమ్మలేని దుస్థితిలో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు . వారికి కనీస వేతనాలు, మార్కెట్ సౌకర్యాలు కలిగించాలి . ఈ అక్టోబరు నుండి ఎక్సయిజ్ పన్ను 9 . 2 గా విధించారు . దీనిని తగ్గించాల్సిన అవసరం ఉంది . అదే సందర్భంలో ఉపాధి అవకాశాలు పెంచాల్సిన అవసరం కూడా ఉంది . గ్రామాలలో తిరిగి చూస్తుంటే ఒక్కొక్క కుటుంబం అందరూ పని చేసినా కూడా రోజుకు రు 60 లు కూడా దినసరి కూలి పడని పరిస్థితి ఉంది . ఇంతకుముందులాగే ఆప్కో నుండి కొనుగోలు చేస్తారా ? లాభాల బాటలో నడవడంలేదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దీనిని నిర్వీర్యం చేస్తున్నది . దీనికి అదనంగా డబ్బులు కేటాయించవలసిన పరిస్థితి ఉంది . ఇంతకుముందు మాదిరిగా ప్రాథమిక సొసైటీలలో కార్మికులకు పని కల్పించి, నేసిన బట్టలు ఆప్కో ద్వారా కొనుగోలు చేసి సరైన టైంలో డబ్బులు ఇచ్చే పరిస్థితి కల్పించితే తప్ప ఈ ఆత్మహత్యలు ఆగవు . దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను .

డా జి ఉమ ః అధ్యక్షా, చేనేత సహకార సంఘాలపైన ఆధారపడిన చేనేత కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉంది . మా తెనాలి ప్రాంతంలో ఆప్కో కొనుగోలు చేస్తున్న సరుకు విలువ 40 శాతం నగదు రూపంగా, 48 శాతం నూలు రూపంగా, 12 శాతం ఆప్కో నిలవ ఉంచుకుని డబ్బు సకాలంలో చెల్లించని పరిస్థితి ఉంది .
ఉ.10.50

ఈ విధంగా సహకార రంగంపై ఆధారపడిన చేనేత కార్మికులను ఆదుకోవడానికి, అదే సమయంలో చెల్లించవలసిన బకాయిల ప్రొక్యూర్‌మెంట్ విలువ కూడా మొత్తం చెల్లించడానికి ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

**డా. ఎం.ఎస్. పార్థసారథి :** అధ్యక్షా, ఆప్కోకు ఉన్న మేజర్ ప్రాబ్లమ్, అడ్వర్‌టైజ్‌మెంట్ సరిగ్గా లేకపోవడం. ఈ అడ్వర్‌టైజ్‌మెంట్స్ కోసం విదేశీ సంస్థలు, కార్పొరేట్ సంస్థలు పోటీ పడినట్లుగా ఈ సంస్థ పోటీ పడలేకుండా వుంది. దాని గురించి నేను ఒక సూచన చేయదలచుకున్నాను. కేబుల్ టి.వి. ప్రచార రంగంలో చాలా ప్రాముఖ్యత వహిస్తోంది. అతి తక్కువ ఖర్చుతో అనేక వందల సార్లు కేబుల్ టి.వి.లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం వుంది. గవర్నమెంట్ మినిమమ్ రాయితీ ఇచ్చినా కూడా, ఒక్క పైసా ఖర్చు లేకుండా కేబుల్ టి.వి.ల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ఆ వస్త్రాల వినియోగం పెరిగినపుడు మాత్రమే ఉపయోగం వుంటుంది. తమిళనాడులో మాగ్జిమమ్ ప్రజానీకం చేనేత దుస్తులనే ధరిస్తారు, పంచెలు, లుంగీలనే ఎక్కువగా వాడతారు కాబట్టి అక్కడ సేల్స్ ఎక్కువగా వున్నాయి. మరి ఇక్కడ కూడా సేల్స్‌ను పెంచడానికి కేబుల్ టి.వి.లను ఉపయోగించుకుంటారా అని అడుగుతున్నాను.

**శ్రీ కె.చంద్రశేఖర రావు (సిద్దిపేట):** అధ్యక్షా, చేనేత కార్మికులు 300 మంది చనిపోయారు, వాస్తవమేనా అని అడిగితే, మంత్రిగారు తప్పుడు సమాచారం చెప్పారు. కేవలం 25 మంది మాత్రమే చనిపోయారనే సమాచారం వచ్చిందని చెప్పారు. ఒక్క సిరిసిల్ల లోనే 75 మంది చనిపోయారు, అక్కడకు కేంద్ర మంత్రులు అందరూ వెళ్లడం కూడా జరిగింది. మెదక్ జిల్లా దుబ్బాకలో

కాని, పోచంపల్లిలో కాని సమస్య వచ్చినపుడు తూ తూ మంత్రంగా, అగ్ని మీద నీరు చల్లినట్లుగా ప్రభుత్వం తాత్కాలిక చర్యలు తీసుకొంటోంది తప్ప ఒక ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో ఒక నిధిని ఏర్పాటు చేసి, వారు ఆకలి చావులకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది.

రాజకీయపరంగా భేషజాలకు పోకుండా, సిన్సియర్‌గా ఒక నిధిని ఏర్పాటు చేసి, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ సిస్టమ్ పెట్టి వారిని ఆదుకోవలసి వుండగా ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా ఎక్కడో ఇద్దరు ముగ్గురు చనిపోతే ఏదో హడావిడి చేయడం జరుగుతోంది. ఇది కరెక్ట్ అప్రోచ్ కాదు. సిరిసిల్లలో పవర్‌లూమ్ కార్మికులు చనిపోయినపుడే ప్రభుత్వం సిన్సియర్‌గా చర్యలు తీసుకుని వుండి వుంటే, పోచంపల్లిలో ఆకలి చావులు ఎందుకు తలెత్తుతాయి, అక్కడ చేనేత కార్మికులు మళ్లీ ఎం దుకు చనిపోతారు ? రాజకీయ పరమైన భేషజాలను గురించి ఆలోచించకుండా ప్రభుత్వం సిన్సియర్‌గా ముందుకు వచ్చి ఆకలి చావులను నిరోధించడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందా ?

**శ్రీ పడాల భూమన్న :** అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది అడిగారు. ఎక్కడైతే నిల్వలు వున్నాయో, పోచంపల్లిలోనూ, ఇంకా కొన్ని జిల్లాలలోను హాండ్‌లూమ్ స్టాక్స్ అక్యూమలేట్ అయ్యాయి, అవి సేల్ కావడం లేదు, వీవర్స్‌కు ఉపాధి దొరకడం లేదని రిపోర్ట్స్ వచ్చినపుడు మొత్తం అన్ని జిల్లాలలో స్టాక్స్ ఎక్కడెక్కడైతే వున్నాయో, అవుట్‌సైడ్ కోపరేటివ్ ఫండ్ ఎంత వుంది, ఇన్‌సైడ్ కోపరేటివ్ ఫండ్ ఎంత వుంది అనే వివరాలతో కూడిన రిపోర్ట్స్ తీసుకున్నాము. దాని ప్రకారం, మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోని జిల్లాలను చూసినట్లయితే, కొన్ని జిల్లాలలో చాలా తక్కువగా వున్నాయి. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లాలో రు.13 లక్షలు వుంటే, ఎక్కువ వున్న జిల్లాలను తీసుకుంటే, 30-6-2001 నాటికి రు.26 కోట్ల స్టాక్ వుంటే 30-6-2002 నాటికి రు.18 కోట్ల స్టాక్ వున్నట్లుగా కనపడుతోంది. ఏ జిల్లాలలో అయితే, ఎక్కడెక్కడ ఏ ప్రాంతాలలో అవుట్ డేటెడ్ డిజైన్స్ వున్న కారణంగా కాని, ఇతర కారణాలతో కాని, ఎక్కడైనా స్టాక్ అమ్ముడు కాకపోతే వాటిని లిఫ్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. పోచంపల్లిలో నిజంగానే స్టాక్ అమ్ముడు కాలేదు. దానికి కారణమేమిటంటే, వారి మెటీరియల్‌కు గుజరాత్ స్టేట్‌లో ఎక్కువగా డిమాండ్ వుండేది. అక్కడ లా అండ్ ఆర్డర్ సిట్యువేషన్, ఇంకా భూకంపాలు మొదలైన కారణాల వల్ల అక్కడ అమ్ముడు పోలేదు. కాబట్టి ఆ సరుకు నిల్వ వుండిపోయింది.

కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి ఎక్కడెక్కడైతే స్టాక్స్ వుండిపోయాయో అక్కడ ఆప్కోకు ఆదేశాలు ఇచ్చి, అవి కొనుగోలు చేయాలని చెప్పడం జరిగింది, జిల్లా కలెక్టర్లకు కూడా వ్రాయడం జరిగింది. అలాగే గౌరవ సభ్యులు హనుమంతరావు గారు కొన్ని వాస్తవాలను చెప్పారు. మంగళగిరిలో స్టాక్స్ వున్నాయని సిబ్బందిని కూడా అక్కడకు పంపించి వెరిఫై చేయించడం జరిగింది. ఎందుకంటే, టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ వుంటారు కాబట్టి వారు ఎస్టిమేషన్ వేసి, దేని విలువ ఎంత వుంది అని తేల్చిన తరువాత, ఆ ప్రకారంగా కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే అక్కడ వున్న స్టాక్స్‌ను పర్సనల్‌గా విజిట్ చేసి ఆ స్టాక్స్‌ను లిఫ్ట్ చేయించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఆప్కోను ప్రొక్యూర్‌మెంట్ స్టెప్ అప్ చేయమని, అదనంగా రు.5 కోట్లు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వమని చెప్పాము. నరసింహయ్య గారు చెప్పినట్లుగా రు.5 కోట్లు మాత్రమే ఇవ్వడం కాకుండా పోచంపల్లిలో వున్న స్టాక్ డిస్పోజ్ చేయడానికి ప్రత్యేకమైన మేళాలు కండక్ట్ చేయగా అక్కడ 15 రోజులలో రు.2 కోట్ల మేరకు రికార్డ్ స్థాయిలో సేల్స్ జరిగాయి. పోచంపల్లి చీరలంటే భారత దేశం మొత్తం మీద చాలా పాప్యులారిటీ వుంది. పోచంపల్లి శారీస్ కానటువంటివి కూడా ఆ పేరు చెప్పుకుని అమ్ముకుంటున్నారు. కాబట్టి అక్కడ వున్న ప్రత్యేక పరిస్థితుల వల్ల స్టాక్స్ ఎక్కువగా మిగిలిపోయాయి. పోచంపల్లి శారీస్‌ను కాపీ చేస్తూ, బయట మిల్స్ వారు శారీస్‌ను తయారు చేసి, రు.1500 ఒక పోచంపల్లి శారీ ధర వుండగా, మిల్ మేడ్‌లో అది రు.500 లకే అమ్మడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ఈ రకంగా చూస్తే, భారతదేశం మొత్తం మీదే వీవర్స్ అన్‌ఈక్వల్ కాంపిటీషన్‌ను ఎదుర్కొంటున్నారు.

మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వీవర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులకు స్పందించి, ఇంతకు ముందు ఎప్పుడూ కూడా ఈ విధంగా స్టాక్స్ అక్యూమలేట్ అయినపుడు ప్రభుత్వం స్పందించి స్టాక్స్ లిఫ్ట్ చేసిన సందర్భాలు లేకపోయినా, అవుట్‌సైడ్ కోపరేటివ్ సొసైటీల ద్వారా ప్రస్తుతం స్టాక్స్ లిఫ్ట్ చేసి కొనడం జరుగుతోంది. కాబట్టి నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది, ఎక్కడెక్కడ వీవర్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో, అక్కడ స్టాక్స్ రిపోర్ట్స్ తెప్పించి, ఆ ప్రకారంగా లిఫ్ట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

ఆప్కోను రీస్ట్రక్చర్ చేయడానికి రు.40 కోట్లు సెంట్రల్ గవర్నమెంట్ మంజూరు చేసింది. ఇంతవరకు రు.10 కోట్లు వారు ఆల్‌రెడీ రిలీజ్ చేసారు, మేము కూడా రు.10 కోట్లు రిలీజ్ చేసాము. వీవర్స్‌ను ఆదుకోవడానికి అవుట్‌సైడ్ కోపరేటివ్ ఫండ్ ద్వారా కాని, ఇన్‌సైడ్ కోపరేటివ్ ఫండ్ ద్వారా కాని ఫండ్స్ ఇచ్చి ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాము. అదే కాకుండా యార్న్ సప్లయ్ కోసం నేషనల్ టెక్స్‌టైల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా డిపోలను ఓపెన్ చేసి, ఎక్సైజ్ డ్యూటీ లేకుండా యార్న్ సప్లయ్ చేసే పద్ధతిలో ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టింది. వీవర్స్‌ని ఆదుకోవడానికి ప్రత్యేకంగా ఎక్కడెక్కడైతే వారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో, అక్కడ పెన్షన్స్ స్కీమ్స్ పెట్టి పెన్షన్స్ మంజూరు చేయడం జరుగుతోంది.

ఎక్కడెక్కడైతే దురదృష్టవశాత్తు చేనేత కార్మికులు చనిపోయిన కేసులు వుంటాయో, అక్కడ నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్ స్కీమ్ క్రింద తక్షణమే రు.10,000 చొప్పున ఇవ్వడానికి చర్యలు చేపట్టడం జరుగుతోంది. రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులను కూడా ఇవ్వడం జరిగింది. ఆ ప్రకారంగా ప్రభుత్వం ఇంకా ఎన్ని కోట్లు అవసరమైతే అన్ని కోట్లను ఖర్చు చేయడానికి సిద్ధంగా వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.
ఉ.11.00

వారి శాశ్వత ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. సభ్యులు ఇంకా ఏమైనా సూచనలు ఇవ్వదలచుకొంటే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, ఈ హ్యాండ్ లూమ్స్ విషయమై సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు, మంత్రులు ఖద్దరు బట్టలనే వేసుకొంటే హ్యాండ్‌లూమ్ వ్యవస్థ బాగుపడుతుంది. మునిసిపల్ మంత్రి గారు, కృష్ణయాదవ్ గార్లు టెరీకాటన్ బట్టలు వేసుకొన్నారు.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- నేను అలా చేయడం లేదు.

శ్రీ ఎమ్. హనుమంతరావు :- అధ్యక్షా, చేనేత కార్మికులను ఆదుకోడానికి కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ హత్‌కార్ యోజనా పథకం ప్రవేశపెట్టింది. దానిని ఇంత వరకు అమలు చేయకపోవడానికి గల కారణమేమిటి? ఈ కార్యక్రమం ద్వారా ఒక్కో వీవర్‌కి నాలుగు వేల రూపాయల చొప్పున ప్రయోజనం కలుగుతుంది. నేడు ఈ పథకం యొక్క ప్రయోజనాన్ని ఏ వీవర్‌కైనా కలుగజేశారా? లేకపోతే ఎప్పటి లోపు కలుగజేస్తారు. ప్రభుత్వం చేనేత నిల్వలను ఎప్పటిలోపు కొనుగోలు చేస్తుందో కూడా స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను. చేనేత కార్మికులు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారు. పనిలేక కార్మికులు అనేక రకాలైన ఇబ్బందులు పడుతున్నారు. మీరు ఉన్న స్టాక్‌ని తొందరగా లిఫ్ట్ చేయకపోతే, రంగులు, రసాయనాలు,నూలు ఇతరత్రా వస్తువుల

నిమిత్తం తీసుకొన్న సొమ్ముని బ్యాంకుకి కట్టలేక ఇబ్బందులకు గురౌతున్నారు. స్టాక్‌ని తొందరగా లిఫ్ట్‌చేసి కార్మికులకు ప్రయోజనం కల్గించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావు:- అధ్యక్షా, మంత్రి గారు కేవలం 25 మంది చేనేత కార్మికులే చనిపోయారని చెప్పారు. నేను శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత నుండి ఇప్పటి వరకు 75 మంది కేవలం సిరిసిల్లా లోనే ఆత్మహత్య చేసుకొన్నారు. అంతకు ముందు 40 మంది వరకు ఆత్మహత్యలు చేసుకొన్నారు. మంత్రి గారు పూర్తిగా తప్పుడు సమాచారం ఇచ్చారని తెలియజేస్తున్నాను. గత శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి గారు ఆత్మ హత్యల నివారణ గురించి, ఎంప్లయిమెంట్ జనరేషన్ కల్పించడానికి అక్కడ ఒక అపరల్ పార్కుని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మంత్రి గారు ఇచ్చిన జవాబులో అపరల్ పార్కు గానీ, టెక్స్‌టైల్ పార్కు గానీ నిర్మిస్తున్నట్లు ఎక్కడా ప్రస్తావించలేదు. సిరిసిల్లాలో ఈ సంవత్సరంలో అపరల్ పార్కుని మంజూరు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం పుండు ఒక చోట ఉంటే మందు మరో చోట పెడుతున్నట్లు కనిపిస్తోంది.

శ్రీ వై.జి. శివరామరెడ్డి (ఉరవకొండ):- మా నియోజకవర్గంలో వీవర్స్ ఎక్కువ మంది ఉన్నారు. అనేక పర్యాయాలు మంత్రులకు అధికార్లకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకొన్నా ప్రభుత్వం స్పందించడం లేదు. వీరికి తగిన సహాయం చేయకపోవడమన్నది దురదృష్టకరమైన విషయం. చేనేత కార్మికులు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు వలస వెళుతున్నారు. వీరికి మీరు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. భూమన్న :-గౌరవ సభ్యులు శ్రీ హనుమంత రావు గారు స్టాక్ అక్యుమిలేట్ అయినట్లు చెప్పారు. త్వరలోనే విజిట్ చేసి అక్కడ స్టాక్‌ని లిఫ్ట్ చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతోంది. పాపారావు గారు సిరిసిల్లాలో అపరల్ ఎక్స్‌పోర్టు పార్క్ గురించి అడిగారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అక్కడ మంజూరు చేయడానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతోంది. స్టాక్ నిలువలు ఎక్కడెక్కడైతే ఉన్నాయో, అక్కడ ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొంటోంది.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఇది ప్రధనమైన సమస్య. ప్రభుత్వం చేసే కార్యక్రమాలు గానీ, చెప్పే జవాబులు గానీ పూర్తిగా ఆషామాషీగా ఉన్నాయి. కనీసం ప్రక్కన ఉన్న రాష్ట్రాలనైనా చూసి నేర్చుకోవాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి రావడం లేదు.

( అంతరాయం )

వారిని (గద్దె బాబూరావు గార్ని) మాట్లాడనీయండి. నేను కూర్చొంటాను. కొంచెం కూడా పద్ధతి లేకుండా ఉన్నారు. విప్ లు మీరు ప్రభుత్వానికి సంబంధించిన డబ్బుని తింటారు.

అధ్యక్షా, ప్రొద్దున నోముల నర్శింహయ్య గారి ప్రశ్నకు సంబంధించి, మా సభ్యులు ఇచ్చిన ఎస్.ఎన్.క్యూ కి సంబందించి ఇంతసేపు డిస్కషన్ జరిగింది. ' ఆప్కో 'ని టోటల్‌గా రివైవ్ చేయాలి. ఆప్కోని తమిళనాడులో టర్నోవర్ వచ్చినట్లు చేయాలి. రిబేట్‌కి సంబంధించి, 20 శాతం రిబేటు తప్పకుండా బట్టలకు ఖచ్చితంగా ఇవ్వాల్సిన అవసరం ఉంటది. చిలపనూలుకి సంబంధించి తొమ్మిదిన్నర శాతం ఎక్సైజ్ డ్యూటీ వేశారు. దానిని తీసివేయాలి. తమిళనాడు బడ్జెటులో **250** కోట్లు ఇస్తున్నారు. అదే విధంగా బడ్జెటరీ సపోర్టు అంతకంటే తక్కువగా గానీ, ఆ విధంగా గానీ ఇక్కడ ఇవ్వాలంటే దాని స్పెసిఫిక్‌గా సమాధానం రావడం లేదు. 25మంది కార్మికులు ఆత్మహత్య చేసుకొన్నారని, ఆత్మహత్యలు చేసుకొన్న వారి సంఖ్యను తగ్గించి, సభను తప్పుదోవ

పట్టిస్తున్నారు. సమస్య పరిష్కారానికి ఏ కొంచెమైనా ప్రయత్నం చేయడం లేదు. ఈ మధ్య చేనేత కార్మికుల సదస్సు జరిగింది. వారు ఈ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రావడం లేదని, ప్రజా ఉద్యమం చేస్తేనే కొంత వరకు చేనేత పరిశ్రమ బాగుపడగలదన్న నమ్మకం వారికి ఏర్పడుతోందని తెలిసింది. ఇటువంటి పరిస్థితులలో ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమిళనాడు లెవల్ ఆఫ్ బడ్జెటరీ సపోర్టు ఇచ్చే విధంగా ముందుకు రాకపోవడాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ శాసన సభ నుండి వాకౌట్ చేస్తోంది.

( కాంగ్రెస్ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ కె.చంద్రశేఖరరావు :-అధ్యక్షా, చేనేత కార్మికులకు సంబంధించి ఎన్ని పర్యాయాలు ప్రభుత్వానికి సూచనలు చేసినా, వందలాది మంది కార్మికులు చనిపోతున్నా , పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో ఈ ప్రభుత్వం విఫలమౌతోంది. ఎంతచెప్పినా ప్రభుత్వం తన మొండి వదననే వినిపిస్తున్నారు. చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు లాభం జరగడం లేదు. చేనేత కార్మికుల యెడల ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి మేము మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(శాసనసభ్యులు శ్రీ కె. చంద్రశేఖరరావు మరియు ఆర్.పాపారావు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తాము.

మేడమ్ స్పీకర్ :- ఈ ఇస్యూ పైన మీరు ఉదయం ప్రొటెస్ట్ చెప్పడం జరిగింది కదా. ఒకే ఇస్యూ పైన రెండు పర్యాయాలు ప్రొటెస్ట్ చేస్తారా ?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మేము చేనేత కార్మికుల నిమిత్తం రెండు వందల కోట్ల రూపాయలు ఇస్తే బాగుంటుందని చెప్పినప్పటికి, కేవలం 42 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తామని బడ్జెటులో చూపించారు. మంత్రి గారి సమాధానం పూర్తిగా నిరాధారంగా ఉంది. ఈ చేనేత కార్మికులను మరోసారి చంపే విధంగా ఉంది. కాబట్టి మేము మా పార్టీ తరపున ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నాము.

ఉ.11.10

## జీరో అవర్

శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి (చేవెళ్ల):- అధ్యక్షా, రంగా రెడ్డి జిల్లాలోని రాజేంద్ర నగర్ వ్యవసాయ యూనివర్శిటీ లోని హార్టీకల్చర్ బిఎస్.సి. ని అశ్వారావు పేటకు షిఫ్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అని మూడు రీజన్స్‌కూ ఈ హార్టీకల్చర్ కాలేజీలను శాంక్షన్ చేయడం జరిగింది. అప్పుడు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన అగ్రికల్చర్ కాలేజీని అశ్వారావు పేటలో మొదలు పెట్టారు. అయితే అక్కడ విద్యార్థులకు సరైన వసతులు కల్పించలేక పోవడంతో దాన్ని మూసి వేయడం జరిగింది. అందువల్ల ఆస్థానంలో ఇప్పుడు ఇక్కడ రాజేంద్రనగర్ లోని బి.ఎస్‌సి హార్టీకల్చర్ కాలేజీని షిఫ్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ ఉన్న కాలేజీని అక్కడకు షిఫ్ట్ చేసినట్లయితే , దీనిని కూడా అక్కడ సరైన వసతులు లేక తిరిగి మూసి వేయవలసిన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. ప్రాంతాల వారీగా ఈ కాలేజీలను ఏర్పాటు చేసే సమయంలో తెలంగాణాకు చెందిన ఈ హార్టీ కల్చర్ బి.ఎస్‌సి.ని రాజేంద్రనగర్‌లో మొదలు పెట్టారు. ఇక్కడ అది చాలా బాగా నడుస్తున్నది. మరి ఇప్పుడు దీనిని అక్కడికి షిఫ్ట్ చేయడం లోని ఆంతర్యం ఏమిటో తెలియడం లేదు. బహుశా అక్కడ మూసి వేయబడిన కాలేజీ భవనం ఖాళీ గా ఉంది గనుక దీనిని అక్కడకు మార్చాలనుకుంటున్నారేమో. అలా కాకుండా అక్కడ రీసెర్చ్ సెంటర్‌ను గానీ, పాలిటెక్నిక్ కాలేజీని గానీ పెట్టుకోవచ్చు. రంగా రెడ్డి జిల్లాలో ప్రస్తుతం ఒక్క డిగ్రీ

కాలేజ్ కూడా లేదు. అలాంటి స్థితిలో ఉన్న ఈ హార్టీ కల్చర్ బి.ఎస్‌సి కాలేజీని షిఫ్ట్ చేయడం పట్ల అక్కడి ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించవలసి వస్తుంది. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవాలంటే ఈ రోజులలో ధర్నాలు జరపడమో, రాస్తా రోకోలు నిర్వహించడమో లేక ర్యాలీలను నిర్వహించడమో చేయక తప్పని పరిస్థితి ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రి గారికి ఈ విషయాలను తెలుపుతూ వినతి పత్రాన్ని ఇచ్చేందుకు రాజేంద్రనగర్ యూనివర్శిటీ విద్యార్థులు ర్యాలీ రూపంలో వస్తున్నారు. కనుక ఈ కాలేజీని బదిలీ చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకో వలసిందిగా నేను ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణ స్వామి నాయుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.రామకృష్ణా రెడ్డి :- అధ్యక్షా, ఇది పంచాయత్ రాజ్ మినిష్టరు గారికి సంబంధించిన అంశం . పెద్దపల్లి పట్టణంలో 60 వేల జనాభా ఉంది. 25 వేల మంది ఓటర్లు ఉన్నారు. అక్కడ ఆ చుట్టు ప్రక్కల నక్సలైట్స్ ప్రభావిత జనాభా అంతా పెద్దపల్లిలోనే నివసిస్తారు. అలాగే చుట్టు ప్రక్కల గల పారిశ్రామిక ప్రాంతాలకు చెందిన ప్రజలు కూడా ఇక్కడే నివసిస్తారు. ఇక్కడ జనసాంద్రత ఎక్కువగా ఉంది.

1968 సంవత్సరంలో పిడబ్ల్యుడి మునిసిపాలిటీగా ఉన్నపుడు రక్షిత మంచి నీటి పథకం ఏర్పాటు చేయబడింది. అది ప్రారంభించి 34 సంవత్సరాలు అయింది. నిజానికి ఆ యొక్క పైప్‌లైన్స్ లైఫ్ 30 సంవత్సరాలు. అందువల్ల ఆ పైప్స్ అన్నీ ఇప్పుడు బాగా పాడైపోయాయి. ప్రస్తుతం ఆ లైన్స్ బాగా పాడై పోవడంతో పెద్దపల్లి పట్టణంలో ప్రజలకు మంచి నీటికి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. త్రాగేందుకు మంచి నీరు ఒక్క బొట్టు కూడా అక్కడ లభించడం లేదు. అది గ్రామ పంచాయతీకి చెందిన పట్టణం . కాబట్టి ఆ గ్రామ పంచాయత్ వారు ట్రాక్టర్స్‌ను కిరాయికి తెచ్చుకుని ఎన్నో ఇబ్బందులు పడి కొన్ని కొన్ని నీళ్లు అక్కడ సరఫరా చేయడం జరుగుతోంది. ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

గతంలో కూడా ఈ విషయం జీరో అవర్‌లో నేను ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. అప్పుడు జీరో అవర్ కనుక మంత్రి గారి నుండి సరైన సమాధానం రాలేదు. మంత్రి గారు కరీంనగర్ పర్యటనకు వచ్చినపుడు ఈ విషయమై ప్రస్తావించడం జరిగింది. వారికి పైప్ లైన్స్ ఖరాబ్ అవడం చూపించడం జరిగింది. పైప్ లైన్స్ చెడిపోతున్నాయి, మూడు నాలుగేళ్లగా పని చేయడం లేదని చెప్పడం జరిగింది. వారు అప్పుడు పైప్ లైన్స్ వేసుకుంటే సక్రమంగా పని చేసే అవకాశం ఉంది. కనుక మెటీరియల్ మేము సరఫరా చేస్తాము. మీరు పని చేసుకుంటారా అని అడిగారు. అందుకు మేము ముందుకు వచ్చి పని చేసుకుంటామని చెప్పడం జరిగింది. ఆ విధంగా ప్రపోజల్స్ కూడా మంత్రి గారికి ఇవ్వడం జరిగింది.

ఐతే మాకు ఇంతవరకూ కొత్త లైన్స్‌కు గాను మెటీరియల్‌కు శాంక్షన్ యివ్వలేదు. పెద్దపల్లిలోని ప్రజలు పడుతున్న త్రాగు నీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రక్షిత మంచి నీటి పథకానికి పైప్ లైన్స్ ఇచ్చి సమస్యను తొలగించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అందుకుగాను తగు ఆదేశాలు యివ్వవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రామకృష్ణా రెడ్డి చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పని సరిగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Spaker, this issue is pertaining to the Hon'ble Minister for Medical and Health. This is regarding multi purpose health assistants recruitment paper, 2002 which is going to be held on 11th August, 2002, as per paper notification. This is going to be conducted in telugu language. During the year 1997, when this examination was conducted, the then Minister was very kind enough to permit to publish the said examination question paper in english language also in order to facilitate the urdu knowing students to write the exam. Therefore, I request the

government to kindly publish the said exam in english language so that the urdu knowing students will be benefited. Immediate necessary action may be initiated in the matter.

డా. ఎన్. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, ఇది రెవిన్యూ శాఖా మంత్రి గారికి సంబంధించిన విషయం . వారు సభలో ఉండాలి. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లా ఏజెన్సీ మండలాలు అయిన బుట్టాయి గూడెం, పోలవరం, అదే విధంగా జీలుగుమిల్లి. ఇది ఈ మూడు మండలాలకు సంబంధించిన భూముల సమస్య. గిరిజనులకు సంబంధించిన భూములను గిరిజనేతరులు తప్పుడు డిక్లరేషన్స్, తప్పుడు సర్టిఫికేట్స్ ద్వారా స్వాధీనం చేసుకుంటున్నారు. ఆ గిరిజనేతర భూస్వాములకు రెవిన్యూ , జీలుగుమిల్లి సిబ్బంది, స్పెషల్ డెప్యూటీ కోర్ట్ సిబ్బంది మొత్తం అంతా కుమ్మక్కై , ప్రభుత్వ కార్యాలయంలోని రికార్డులను తారుమారు చేసి వేలాది ఎకరాల గిరిజన భూములను ప్రైయివేటు వారికి అప్పగిస్తున్నారు. అందువల్ల గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమిస్తున్నారు. రెవిన్యూ డివిజను జంగారెడ్డి గూడెం, బుట్టాయి గూడెం, ఏజెన్సీ ప్రాంతాలలోని 8,500 గిరిజన కుటుంబాలు ఉంటే, వారిలో 5,500 కుటుంబాల మీద అక్రమ కేసులు పెట్టారు. కోర్టుల చుట్టూ, సెంట్రల్ జైల్స్ చుట్టూ వారిని తిప్పుతున్నారు.

గిరిజనులకు వ్యతిరేకంగా గిరిజనేతరులు దాఖలు పరచిన భూములను వెంటనే బయటికి తేవల్సిందిగా డిమాండు చేస్తున్నాము. అదే విధంగా ఈ విషయంలో హైకోర్ట్ సిటింగ్ జడ్జి ద్వారా సమగ్ర విచారణ జరిపించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. జిల్లా పోలీసులు , పోలీసు అధికారులు తప్పుడు లెక్కలతో గిరిజనేతర భూస్వాములకు గిరిజన భూములను అప్పగిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. కాబట్టి వెంటనే ఆ భూములను గిరిజనులకు ఇప్పించవలసిందిగాను, భూములను ఆక్రమించిన గిరిజనేతరులపై కేసులు పెట్టాలని, వారిని అరెస్ట్ చేవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

ఉ.11.20

ఆ రికార్డ్సు మొత్తం సమగ్ర పరిశీలన జరిపే దానికి హైకోర్టు సిటింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపిస్తే తప్పు బయటపడే పరిస్థితిలేదు. ఇవాళ మానవ హక్కుల సంస్థలు అన్నీ కూడా అక్కడ గిరిజనులకు అన్యాయం జరిగింది. దానిని సమగ్ర పరిశీలన చేయండి అక్రమ కేసులు ఎత్తివేయండి అంటే ప్రభుత్వం నోరు విప్పలేని పరిస్థితిలో ఉన్నది. ఈ భూమి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, ఇవాళ రెవెన్యూ మంత్రిగారు ఢిల్లీలో ఉన్నారు, గౌరవ సభ్యులు చెప్పిన విషయం వారి దృష్టికి తీసుకొనివస్తాను. కాని సత్యదూరమైన ఆరోపణలు చేసి ప్రభుత్వం మీద బురదచల్లాలనే ప్రయత్నం సరైనది కాదు. సరైన ఫార్మలో నోటీస్ ఇవ్వమనండి ప్రభుత్వం సమగ్రంగా సమాధానం చెబుతుంది. సిపిఎం శాఖతో నేను జిల్లాలో రోజు వారితో చర్చిస్తావున్నాను. అక్కడ ఎటువంటి సమస్య లేదు. ఇక్కడ ఒక ఉపద్రవం ఉన్నట్లుగా సృష్టించాలని ప్రయత్నం చేయడం సమంజసం కాదు అని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, మంత్రిగారు సభను తప్పుదోవ పట్టించే పరిస్థితులు చెబుతున్నారు.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఆ జిల్లా వారు ,సిపిఎం పార్టీ వారితో రోజు చర్చిస్తామని అన్నారు. ఇప్పుడు వెయ్యి మంది హైద్రాబాదు వచ్చి ఉన్నారు అక్కడకు పోదాము రమ్మనమనండి. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

శ్రీ కె.చంద్రశేఖరరావు:అధ్యక్షా, ఇది హోం మంత్రిగారికి సంబంధించినది సమస్య చిన్నదైనా కాని తీవ్రత ఎక్కువ అయి ఇక్కడ చెప్పవలసిన అవసరం ఏర్పడింది. ఎన్. చంద్రావతి అనే గిరిజన మహిళ నిజామాబాదు జిల్లాలో దొనకుండా జిల్లాపరిషత్తు హైస్కూలులో పనిచేస్తున్నారు. కామారెడ్డి ఇ.ఆర్.ఒ. ఆఫీస్‌లో పనిచేసే దేవేందర్ అనే ట్రాన్సుకో ఉద్యోగి ఆ అమ్మాయిని కులం పేరుతో తిట్టి చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆ అమ్మాయి సూసైడ్‌కు ఒకసారి అటెంప్టు చేసింది. జిల్లాస్థాయి అధికారి ఎస్.పి.కి చెప్పి ఇప్పటికి 15రోజులు గడిచిపోయింది పోలీస్ డిపార్టుమెంటు నుంచి ఏరకమైనటువంటి రియాక్షన్సు రావడం లేదు. రాకపోగా స్థానికంగా ఉండే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తదితర పోలీసులు ఆ అమ్మాయి స్కూలుకు వెళ్లి , నీకు ఎందుకు ఈ కేసులు కేస్ విత్‌డ్రా పెట్టుకొమ్మని ఒత్తిడి తెచ్చి హ్యుమలియేట్ చేస్తావున్నారు. నిన్న వాళ్ల కుటుంబ సభ్యులు అందరు కూడా ఏడుస్తూ వచ్చారు. హోం మంత్రిగారు దీని మీద వెంటనే రియాక్టు అయి సత్వర చర్యలు తీసుకోమని, ఒక పిటీషన్ కూడా తమరి ద్వారా హోం మంత్రిగారికి పంపిస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చిన పిటీషన్ తీసుకున్నాను. డిఫినెట్‌గా దాని పైన యాక్షన్ తీసుకుంటాను.

శ్రీమతి ఎ.శారదాంబ:అధ్యక్షా, అనంపురం జిల్లా కరువుకాటకాలకు నిలయమైనది. మా కళ్యాణదుర్గం నియోజకవర్గం నియాజకవర్గంలో ఎస్.టి., బి.సి. పాపులేషన్ ఎక్కువగా వుంది . ప్రతి గ్రామనందు కూడా తమ పిల్లలను బాగా చదివించి ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని కళ్యాణదుర్గం వచ్చి చదువుకుంటున్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లో పిల్లలను చేర్పించాలంటే అక్కడ సీట్సు లేవని వాళ్లను నిరుత్సాహపరుస్తున్నారు. దీనివల్ల అనేకమంది విద్యార్థులు చదువు మానివేసే పరిస్థితి ఏర్పడింది. ఉదాహరణకు ఒక అమ్మాయి 9వ తరగతి చదువుతున్నది పది రోజుల క్రితం ఆ అమ్మాయి స్కూలు ఆలశ్యంగా వదలడంవల్ల ఆ అమ్మాయి ఊరు చేరుకోవాలంటే ఏ వాహనం దొరకనందున కాలినడకన తన గ్రామం చేరుకోడానికి రాత్రి 10 గంటలు అయినది. దానివల్ల ఆ అమ్మాయి భయం చెంది అసలు పాఠశాల వదిలివేసే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఈ సమస్యను అర్థం చేసుకొని మాయొక్క కళ్యాణదుర్గం పట్టణానికి బి.సి. హాస్టలు ఏర్పాటు చేస్తే విద్యార్థులు అంతా చదవుకొనే అవకాశం ఏర్పడుతుంది. 2005 సంవత్సరానికి సంపూర్ణ అక్షరాస్యత సాధించే అవకాశం ఉంటుంది. తప్పకుండా బి.సి. హాస్టలు ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. అక్కడ హాస్టల్ ఏర్పాటుచేయటానికి ప్రయత్న చేస్తాము.

శ్రీ కె. మోహనరావు (పాతపట్నం): మేడమ్ స్పీకర్, ఇది ఆర్ అండ్ బి మినిస్టర్‌గారికి సంబంధించిన విషయం. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం అలికాం బత్తిలి రోడ్డునుండి కిరిడివలసవరకు ఒక ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. దీనిని పంచాయితీరాజ్‌నుండి ఆర్ అండ్ బికి బదలాయించారు. ఇది సుమారు 10 గ్రామాలను కలుపుతున్న రోడ్డు. ఈ రోడ్డుకు ఆర్ అండ్ బి వారు ఇప్పటివరకు రిపెయిర్స్ టేకప్ చేయలేదు. దయచేసి మంత్రివర్యులు ఈ రోడ్డుకు త్వరలో రిపెయిర్స్ చేయించాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన రోడ్డు డీటెయిల్స్ తీసుకుని తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

# అర్జీల సమర్పణ

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, అనంతపురం జిల్లాలోని కృష్ణదేవరాయ యూనివర్సిటిలో టీచర్స్ ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీస్ ఫిలప్ చేయాలని కోరుతూ పిటిషన్ సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు): అధ్యక్షా, మీద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌గారికి పిటిషన్ సమర్పిస్తున్నాను. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్‌సెట్ క్వశ్చన్స్ లీకవ్వటంవల్ల విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతోంది.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఇది నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం సూరాయపాలెంలో ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమంలో జరిగిన అన్యాయం, అక్రమాలగురించి పిటిషన్ సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

డా. ఎమ్. తిప్పేస్వామి(పలమనేర్): ఎస్.సి. ఎంప్లాయీస్‌కు ప్రమోషన్స్‌లో కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ పిటిషన్ సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్, హైదరాబాద్ సిటి ట్రాఫిక్‌వారు ఆటో రిక్షాలవారిని, డి.సి.ఎం. వారిని హెరాస్ చేస్తున్నారు. దీనిపై పిటిషన్ సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య: ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో గత 5 సంవత్సరాలుగా 4,000 మంది క్యాజువల్ వర్కర్స్ పనిచేస్తున్నారు. వారిని పర్మనెంట్ చేయాలని కోరుతూ పిటిషన్ సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి: ఎయిడెడ్ కళాశాల విద్యార్థులకు సంబంధించిన పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ పోడెం వీరయ్య: ఎస్.సి. స్టూడెంట్స్‌కు సంబంధించిన పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ కె. సత్యనారాయణగౌడ్: ఇది నిరుద్యోగుల వయోఃపరిమితికి సంబంధించిన సమస్య. వయోఃపరిమితిని 34 సంవత్సరాలనుండి 25 సంవత్సరాలకు తగ్గించారు. 33 సంవత్సరాలకు మరలా పొడిగించినట్లు నిన్న పత్రికల్లో చూశాము. దీనికి సంబంధించి పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు(కడియం): మేడమ్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో రెండు జి.ఓ.లు ఇస్యూ చేసి డిస్ట్రిక్ట్ ప్లానింగ్ ఆఫీసర్స్, ఛీఫ్ ప్లానింగ్ ఆఫీసర్స్ నియామకం విషయంలో ఒక పద్ధతి లేకుండా చేస్తున్నారు. ఈ విషయమై పిటిషన్ సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

SRI BOMMA VENKATESWAR: This petition is with regard to the action on rowdy sheeters.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, కర్నూలు జిల్లా బనగానపల్లివద్ద పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరి ఉన్నది. ఫ్యాక్టరి మూతపడి గత 15 నెలలుగా అక్కడివారికి జీతాలు రావటంలేదు. ఈ విషయమై ఒక పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

MADAM SPEAKER: Now, tea-break for 10 minutes.

(Then the House adjourned at 11.29 a.m. for tea)

(సభ 11.49 నిమిషములకు తిరిగి సమావేశమైనది. మిస్టర్ డెప్యూటి స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## జీరో అవర్
### (కొనసాగింపు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, కోఆపరేటివ్ ఎన్నికలు ఈ రాష్ట్రంలో మూడు సంవత్సరాల టర్మ్ కోసం 1995వ సంవత్సరంలో జరిగాయి.

ఉ.11.50

ఆ తరువాత వాటి కాలపరిమితి పూర్తయిన తరువాత మళ్లీ 1998లో ఎన్నికలు జరిగాయి. కాని అప్పుడున్న చట్టాన్ని మార్చి మూడేళ్ల కాలపరిమితిని ఐదేళ్లకు పెంచడం జరిగింది. ఆ ఐదేళ్ల కాలపరిమితి పూర్తయ్యి ఇప్పటికి రెండు సంవత్సరాలు దాటిపోయినా ప్రతి ఆరు నెలలకొకసారి ఎక్స్‌టెన్షన్ చేసుకుంటూ పోతున్నారు కాని ఎన్నికలు జరపడం లేదు. ఎంతకాలం వరకు ఈ కోఆపరేటివ్ ఎన్నిలు జరపకుండా వుంటారు? కాబట్టి ఈ కో ఆపరేటివ్ ఎన్నికలు ఇప్పటికైనా జరపవలసిన అవసరముంది. ఆప్కాబ్‌కు సంబందించి 22 డి.సి.సి.బి.లు వుంటే కేవలం క్రిష్ణా డి.సి.సి.బి.కి మరియు ఏలూరు డి.సి.సి.బి.కి తప్ప మిగిలిన అన్ని బ్యాంకులకు ఎన్నికలు జరపలేదు. They have not paid the borrowed loan amount and they have become defaulters. చట్టంలోని సెక్షన్-21 ఎ ప్రకారం డిఫాల్ట్ అయిన బోర్డు మేనేజిమెంటు, జనరల్ బాడీ ఏమాత్రం కొనసాగడానికి వీలు లేదు. ఇప్పుడు కొనసాగుతున్న ఆప్కాబ్ మేనేజ్‌మెంటు, జనరల్ బాడీ చట్టవ్యతిరేకం . ఈ బోర్డు కొనసాగడానికి వీలు లేదు.ఎన్నికలు వెంటనే జరుపవలసిన అవసరముంది. కాబట్టి కోఆపరేటివ్ బాడీస్‌కు సంబంధించి చట్టం ప్రకారం స్పెషల్ ఆఫీసర్స్‌ను వేసి వెంటనే ఎన్నికలు జరపవలసిన అవసరముంది. ఇప్పటికి ఏడు సంవత్సరాలయింది ఈ ఎన్నికలు జరిపి. రాజ్యసభ ఎన్నికల కాల పరిమితి ఆరు సంవత్సరాలు. చట్టం ప్రకారం ఐదు సంవత్సరాల కొకసారి జనరల్ ఎలక్షన్స్ జరపాలి. మరి ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి ఈ ఎన్నికలు వెంటనే జరిపించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావుః అధ్యక్షా, గౌ.ప్రతిపక్షనాయకులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. త్వరలోనే ఎన్నికలు జరుపుతామని వారికి తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః త్వరలోనే అంటే ఎప్పుడు? గత రెండు సంవత్సరాల నుండి త్వరలో జరుపుతామనే చెబుతున్నారు. త్వరలోనే అనేది ఎప్పుడు?

శ్రీ చిక్కాల రామచంద్రరావుః మూడు నాలుగు మాసాలలో జరుపుతాము.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MR. DEPUTY SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

1. Annual Report of A.P. Minorities Commission for 2001-2002:

"A copy of Annual Report of A.P. Minorities Commission for the year 2001-2002, as required under Section 13 of A.P. State Minorities Commission Act, 1998."

2. Annual Accounts of A.P.S.R.T.C for 1999-2000:

"A copy of Annual Accounts of A.P. State Road Transport Corporation for the year 1999-2000, as required under Section 33(4) of Road Transport Corporation Act, 1950."

## ఆర్థిక శాఖామంత్రి స్టేట్‌మెంట్
## ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి గురించి

SRI Y. RAMAKRISHNUDU: The Government have examined the representations of the unemployed youth and decided to amend Rule-12 of the A.P. State and Subordinate Service Rules to increase the upper age limit by five years for all categories of candidates. As a result of this

amendment, the present upper age limit which is 28 years, will go upto 33 years and the upper age limit for SCs/STs/BCs will be 38 years.

The APPSC and other Recruiting Agencies will be asked to re-notify the vacancies where notifications have already been issued, but where the recruitment process has not yet been commenced, with the amended age limits.

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

### చదువుల పండుగ కార్యక్రమము గురించి

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇది అందరికీ సంబంధించిన సబ్జెక్ట్. గౌ.శాసనసభ్యులందరినీ ఈ కార్యక్రమంలో వారి వారి నియోజకవర్గాల్లో భాగస్వాములు కావాలని రెక్వెస్ట్ చేస్తున్నాను. వచ్చే నెల రెండవ తారీఖు నుండి 11వ తారీఖు వరకు చదువుల పండగ అనే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా నూ రాష్ట్రంలోని గ్రామాలన్నిటిలోనూ పిల్లలను చదువుకోడానికి తప్పనిసరిగా స్కూళ్లకు పంపించే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాము.ఈ చదువు యొక్క ప్రాముఖ్యత గురించి మనం ఒకసారి ఆలోచిస్తే రాబోయే రోజులలోఎవరైతే బాగా చదువుకుంటారో వారికి అవకాశాలు మెండుగా ఉంటాయి. ఎక్కడైతే లిటరసీ బాగా వుంటుందో అక్కడ డెవలప్‌మెంట్‌కు ఎక్కువ అవకాశాలుంటాయి. గత దశాబ్దానికి సంబంధించిన వివరాలు ఒకసారి చూసినట్లయితే భారత దేశ స్థాయిలో అక్షరాస్యతను 12.99 శాతం పెంచగలిగితే మన రాష్ట్రం 17.02 శాతం పెంచగలిగాము. కర్నాటక 11 శాతం, తమిల్‌నాడు 10.81 శాతం కేరళ 1.11 శాతం పెంచడం జరిగింది. ఆవిధంగా చూసినట్లయితే సదర్న్ స్టేట్స్‌లోనే కాదు భారతదేశంలో కూడా మన రాష్ట్రమే అధికంగా అక్షరాస్యతను పెంచుకోగలిగింది. నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించాలన్న లక్ష్యంలో భాగంగా ఈనాడు మనం 61 శాతం సాధించడం జరిగింది. దీనిని 2005 నాటికి 95 శాతం సాధించాలని విజన్ -2020 క్రింద టార్గెట్ పెట్టుకున్నాము. అయితే 2010 నాటికి వంద శాతం సాధించాలనుకొని దీనిని ప్రీపోన్ చేసుకుని ముందుకుపోతున్నాము. అందుకే ఈ చదువుల పండుగను ఒక స్ఫూర్తిగా, ఒక ఉద్యమంగా తీసుకుని...

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి(కమలాపురం)ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నది మాకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో లేదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంటుకు సంబంధించిన ఉర్దూ ప్రతులు ఇవ్వలేదు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఉర్దూ ప్రతులను సమయాభావం వల్ల అందివ్వలేకపోతున్నాము.ఇకమీదట తప్పకుండా ఉర్దూ ప్రతులు కూడా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, ఉర్దూ ప్రతులు మాకు అందివ్వలేదని మేము తమరికి విన్నవిస్తే దానికి ముఖ్యమంత్రి గారు రియాక్ట్ అయి సమాధానం చెబుతున్నారు. సభలో జరిగిన ల్యాప్సెస్‌కు కూడా ఆయనదేనా బాధ్యత? ఈ ఉర్దూ ప్రతులు సభ్యులకు అందించవలసిన బాధ్యత తమరి ఆధ్వర్యంలోని శాసనసభ అధికారులకు సంబంధించినది. మరి ముఖ్యమంత్రి గారే అన్ని బాధ్యతలూ తీసుకుంటే ఎలా? ఈ ల్యాప్సెస్‌కు సంబంధించి ఆయనకు సంబంధం లేదు కదా?రియాక్ట్ కావలసిన ల్యాప్సెస్‌కు మాత్రం ఆయన రియాక్ట్ కారు. ఇలాంటి విషయాలకు రియాక్ట్ అవుతారు. మీరు ఒక రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ముఖ్యమంత్రి గారు సభానాయకులు కాబట్టి జరిగిన పొరపాటుకు సమాధానం చెబుతున్నారు.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా,టాన్స్‌లేటెడ్ కాపీస్ అన్ని కూడా సంబంధిత డిపార్ట్‌మెంటు వారు తయారు చేసి వాటిని అసెంబ్లీకి అందజేస్తారు. వాటిని అసెంబ్లీ వారు వాటిని సభలో అందరికీ డిస్ట్రిబ్యూట్ చేస్తారు. ఈ విషయానికి సంబంధించి సకాలంలో ట్రాన్స్‌లేషన్ కాపీలు రాలేదని అర్జెన్సీ వల్ల వాటిని ఇవ్వలేకపోయామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇందులో ఏమీ డీవియేషన్ లేదు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఇన్ని సంవత్సరాలుగా శాసనసభ్యులుగా వున్నారు. ఫండమెంటల్ విషయాల గురించి కూడా డౌట్స్ వస్తున్నాయంటే నాకు ఆశ్చర్యంగా వుంది. పైగా వారు మంత్రిగా కూడా పని చేశారు.ఎవరు సర్క్యులేట్ చేస్తారు, ఎవరు డిస్ట్రిబ్యూట్ చేస్తారు ఇలాంటి విషయాలన్నీ తెలిసి కూడా మాట్లాడుతున్నారంటే కావాలని మాట్లాడడమే తప్ప మరొకటి కాదు.

(అంతరాయం)

మ 12.00

అధ్యక్షా, చదువుల పండగ లేక జష్న్-ఎ-తాలీమ్ గాని, లిటరసీ ప్రోగ్రాము గాని వీటిని ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకపోవాలనే ఉద్దేశ్యంతో మనం పెట్టుకున్నాం . చదువుకుందాం, అక్షర సంక్రాంతి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి పోయిన సంవత్సరం ఏడు లక్షల మంది పిల్లలను స్కూల్స్‌కు తీసుకరావడం జరిగింది. అదే విధంగా అక్షర సంక్రాంతి కార్యక్రమంలో 44 లక్షల మంది ఎన్యూమరేషన్ కోసం ప్రయత్నం చేసి జయప్రదం అయ్యాం .

డా.ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి ఒక విన్నపం . మాకు ఇచ్చిన స్టేటుమెంటు ఒకటి, వారు చెబుతున్నది ఒకటి. స్టేటుమెంటును చదవమని చెప్పండి.

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడుః ఇక్కడ లైవ్ టెలికాస్ట్ వుంది. ప్రజలకు కూడా మెస్సేజ్ వెళుతోంది. వాస్తవాలు ప్రజలకు కూడా తెలుస్తాయి. స్టేట్‌మెంటులో వున్నది వున్నట్లుగా చదవాలని అనడం కూడా కరెక్ట్ కాదు. ఈవిధంగా చెప్పడం ప్రాక్టీసులో వుంది. దాని ప్రకారమే చెబుతున్నాను.

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడుః మళ్లీ రిపిటిషన్ ఎందుకండీ? నేను చెబుతున్న విషయాలన్నీ స్టేటుమెంటులో వున్నాయి, చదువుకోవచ్చు కదా .

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి( తాడిపత్రి)ః మాకు ఇచ్చిన స్టేటుమెంటు చదివిన తర్వాత వారు చెప్పదలుచుకుంది చెప్పమనండి,
క్లారిఫికేషన్స్
ఇవ్వమనండి.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మనకు రూల్స్ వున్నాయి, ప్రొసీజర్ అంటూ ఒకటి వుంది. వాటిని మనం ఫాలో కావలసిన అవసరం వుంది. మంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చేటపుడు దాన్ని హౌస్‌లో చదువుతారు, తరువాత సభ్యులు ఏమైనా క్లారిఫికేషన్స్ అడిగితే, వారు వాటికి సమాధానం చెబుతారు. అదే విధంగా ముఖ్యమంత్రిగారిని స్టేటుమెంటును చదవమని చెప్పండి. తర్వాత మీరు అనుమతిస్తే ఒకటో, రెండో క్లారిఫికేషన్స్ అడుగుతాం, దానికి వారికి సమాధానం చెబితే సరిపోతుంది. ఇచ్చిన స్టేటుమెంటు ఒకటి, వారు చెప్పేది ఒకటి. మేము ఏవిధంగా ఫాలో కావాలి? ప్రొసీజర్

అంటూ ఒకటి వుంది కదా. సభా సాంప్రదాయాలను పాటించవలసిన హౌస్ లీడరే డీవియేట్ అయితే ఇక మేము ఏమి చెప్పగలం ? అధ్యక్షా, మమ్ములను రక్షించవలసింది మీరు, రక్షించండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను ఏడు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగా వున్నాను. అప్పటి నుంచీ ఇదే ప్రాక్టీసును ఫాలో అవుతున్నాను. మీరు కావాలని అడిగితే ఏమీ చెప్పలేను గాని there is a tradition, there is a practice, there is no violation.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః (రూల్స్ బుక్‌ను చూపిస్తూ) మీరు ఏడు సంవత్సరాల నుంచి వుంటే, ఇది నలభై సంవత్సరాల నుంచి వుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రూల్స్‌లో మనం లైవ్ టెలికాస్ట్ పెట్టుకోలేదు. కాని ఈరోజు లైవ్ టెలికాస్ట్ నడుస్తోంది. ఇక్కడ వున్న 294 మంది శాసనసభ్యులే కాకుండా రాష్ట్రంలోని ప్రజలందరూ ప్రొసీడింగ్స్‌ను వాచ్ చేస్తున్నారు. ప్రొసీడింగ్స్ ఒక పర్పస్‌ఫుల్‌గా వుండాలే గాని ఏదో మాట్లాడాలనే పద్ధతి మంచిది కాదు. దయచేసి సహకరించండి, ఇది ఒక మంచి సబ్జెక్ట్ .

అధ్యక్షా, పోయిన సంవత్సరం 4.5లక్షల మంది వాలంటీర్స్ ఈ లిటరసీ కార్యక్రమంలో ముఖ్యంగా అడల్ట్ లిటరసీ ప్రోగ్రాములో ఇన్వాల్వ్ అయ్యారు. ఆవిధంగా చాలా బాగా చేయడం జరిగింది. 1991 సెన్సెస్ ప్రకారం చూస్తే, 20 శాతం కంటె తక్కువ లిటరసీ వున్న మండలాలు 41 వున్నాయి. అయితే 2001 నాటికి కేవలం ఒక మండలం మాత్రమే ఆవిధంగా వుందని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు 20 శాతం కంటె ఎక్కువ లిటరసీ అన్ని మండలాల్లో వుంది. ఎక్కడా కూడా less than 20% లేదు. 1991లో 20శాతం కంటె ఎక్కువ ఫిమేల్ లిటరసీ వున్న మండలాలు 445 వుంటే, ఈరోజు ఆవిధంగా వున్న మండలాలు కేవలం 14మాత్రమే వున్నాయి. ఫిమేల్ లిటరసీ బాగా పెరిగింది. పోయిన సంవత్సరం మనం ఈ లిటరసీ ప్రోగ్రామును అక్టోబర్ నుంచి ఏప్రిల్,2001 వరకు చేశాం . అక్షర సంక్రాంతి ప్రోగ్రాములో 29 లక్షల మందిని చదువుకున్న వాళ్లుగా తయారుచేశాము. అదే విధంగా 2001-2002 లో ఫేజు-2 ప్రోగ్రామును తయారు చేసి 22 లక్షల మందిని అక్షరాస్యులుగా చేయగలిగాము. ఒక రెండు సంవత్సరాలలో 51 లక్షల మంది adult literates ను తయారుచేయగలిగాము. ప్రధానంగా డ్వాక్రా సంఘాలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నాయి. వాళ్లే వాలంటరీగా ముందుకు వచ్చి నిరక్షరాస్యులను చదివించారు. ఇటీవల కాలంలో తక్కువ ఖర్చుతో చదువు చెప్పింది డ్వాక్రా సంఘాల మహిళలే నని ఈసందర్భంగా తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రంలో 15-30 సంవత్సరాల వయసుండి చదువుకోని వారు 1.10లక్షల మంది వున్నారు. అందులో 51 లక్షల మందిని ఇప్పటికే కవర్ చేశాం . ఇంకా 55 లక్షల మందిని కవర్ చేయవలసిన అవసరం వుంది. కంటిన్యూగా స్కూల్స్‌ను పెట్టి, ఎడ్యుకేషన్ ఇచ్చి ఎప్పటికప్పుడు నియో లిటరసీని తయారుచేయడానికి కార్యక్రమం ఆలోచించాం . 14283 సెంటర్ల ద్వారా 20 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతోంది. ఎవరైతే చదువుకున్నారో, వారు వ్రాయడం, సంతకం చేయడమే కాకుండా వారి స్కిల్స్‌ను పెంచడానికి ఓపెన్ స్కూల్స్, ఓపెన్ యూనివర్శిటీ పెట్టుకుని, కంటిన్యూగా ఎడ్యుకేషన్ ఇస్తూ వారిని ఇంకా ముందుకు తీసుకపోవాలనే ఆలోచన చేస్తున్నాం . ఈరోజు మనం రాష్ట్రంలో 15-35 సంవత్సరాల వయసుండే 59 లక్షలమందిని కవర్ చేయాలి. దీనికి సంబంధించి రాబోయే రెండు సంవత్సరాలకు కార్యక్రమం పెట్టుకున్నాం . అంతేగాకుండా ఈ సంవత్సరం 25 లక్షల మందిని కవర్ చేయాలని, రాబోయే సంవత్సర కాలంలో పూర్తిగా కవర్ చేయాలని ప్రోగ్రాము పెట్టుకున్నాం . ఈరోజురాష్ట్రంలో స్కూల్స్‌కు రావలసిన పిల్లలు 29లక్షల మంది వున్నారని రఫ్‌గా ఎస్టిమేట్ చేశాం . వీళ్లందరినీ స్కూల్స్‌కు తీసుకరావలసిన అవసరం వుంది.

మరొక వైపు ఒకటి నుంచి పదవ తరగతుల వరకు చూసినపుడు 6.98శాతం ఎన్‌రోల్‌మెంటు పెరిగింది. పోనుపోను మూడు, నాలుగు తరగతులకు సంబంధించి ఎన్‌రోల్‌మెంటు బాగా పెరుగుతోంది. మొదటి తరగతిలో సంఖ్య తగ్గుతోంది. మనం అయిదారు సంవత్సరాలుగా కుటుంబ నియంత్రణపై మనం దృష్టిని సారించాం . దాని పర్యవసానంగా ఒకటవ తరగతి అడ్మిషన్స్ తగ్గాయి. రెండవ తరగతి నుంచి ఎక్కువ ఎన్‌రోల్‌మెంటు జరుగుతోంది. ఎవరైతే out of schools వున్నారో వారందరినీ స్కూల్స్‌కు తీసుకొస్తున్నాం . ఒకటవ తరగతిలో ఇంకా లక్షమంది వచ్చినా అయిదారు శాతం ఎన్‌రోల్‌మెంటు తక్కువే వుంది. రెండవ తరగతికి సంబంధించి 1.38శాతం, మూడవ తరగతిలో 11.16శాతం, నాలుగవ తరగతిలో, ముందు సంవత్సరంతో కంపేర్ చేసుకుంటే, 7.23శాతం, ఐదవ తరగతిలో 4.90 శాతం, ఆరవ తరగతిలో 13.14శాతం, ఏడవ తరగతిలో 12.79శాతం, ఎనిమిదవ తరగతిలో 16.78శాతం, తొమ్మిదవ తరగతిలో 21.75శాతం, పదవ తరగతిలో 12.87శాతం చొప్పున ఎన్‌రోల్‌మెంటు పెరిగింది. ఈరోజు మొత్తం ఒకసారి ఆలోచిస్తే, పోయిన సంవత్సరం 1,30,71,518 మంది పిల్లలుంటే, ఈ సంవత్సరం 1,39,83,583 మంది పిల్లలు ఎన్‌రోల్‌మెంట్ అయ్యారు. పోయిన సంవత్సరం కంటె ఇప్పుడు 6.98 శాతం పెరిగింది. ఇంకా పెరిగే అవకాశాలున్నాయి.

మ.12.10

ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. ఎమ్.ఎల్.ఎ.లు, కార్పోరేట్ బాడీస్, స్టేట్ హోల్డర్సు అందరినీ కూడా ఈ కార్యక్రమంలో పెద్దయెత్తున ఇన్‌వాల్వ్ చేయాలని చూస్తున్నాము. బాలకార్మికుల గురించి అసెంబ్లీలో చర్చించుకుంటున్నాము. 5 నుండి 14 సంవత్సరాల వయస్సు ఉండే పిల్లలు ఉండే చోటు స్కూలు తప్ప ఇంకొకటి కాదు. పొలాలకు వెళ్లడం, పనులు చేయించడం నేరం అవుతుంది. చదువుల పండుగ కార్యక్రమంలో పూర్తిగా శ్రద్ధ పెట్టాలి. చిన్న పిల్లలతో పనులు చేయించినట్లయితే స్కూల్ ఎడ్యుకేషన్, లేబర్ డిపార్ట్‌మెంట్ వారికి కేసులు బుక్ చేసే అవకాశం కల్పించాము. ఆ విధంగా పిల్లలను ఎంగేజ్ చేస్తే సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం రు.20 వేలు ఫైన్ కలెక్ట్ చేసే అవకాశం ఉంది. వారి మీద ప్రాసిక్యూషన్ లాంచ్ చేసే అవకాశం కూడా ఉంది. వారు ఎన్ని సంవత్సరాలు పని చేయించారో అన్ని రోజులకు మినిమమ్ వేజెస్ ప్రకారం డిఫరెన్స్ ఆఫ్ అమౌంటును వర్క్ అవుట్ చేసి వచ్చిన డబ్బును, రు.20 వేలను ఆ పిల్లవాని రీహాబిలిటేషన్‌కు ఖర్చు పెడుతున్నాము. లేదంటే ఆ డబ్బును ఆ పిల్లవాని పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ వేసి పెద్దయ్యాక వాడుకునేలా చేయాలని చెబుతున్నాము. చాలావరకు పిల్లలను స్కూలులో చేర్పిస్తున్నారు. కాని వారు మధ్యలో ఆగిపోతున్నారు. అందువల్ల సమస్యలు వస్తున్నాయి. అందువల్ల పిల్లలు 15 సంవత్సరాల వరకు స్కూలులో ఉండేలా చూస్తున్నాము. క్లాసు స్టేజిని బట్టి బ్రిడ్జి స్కూల్సు పెట్టి స్పెషల్ కోచింగ్ ఇచ్చి, ఆ వయస్సు ప్రకారంగా బ్రిడ్జి స్కూల్సుకు పంపిస్తున్నాము. బ్రిడ్జి రెసిడెన్షియల్ స్కూల్సు 81 స్టార్ట్ చేశాము. ఈ సంవత్సరం 64, పోయిన సంవత్సరం 17 స్కూల్సు స్టార్ట్ చేశాము. అందరికీ చదువుకోవడానికి అవకాశం ఇవ్వాలి. రాష్ట్రం మొత్తం ప్రతి కిలోమీటరుకు ప్రైమరీ స్కూలు పెడుతున్నాము. ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూలు, ఐదు కి.మీ.లకు హైస్కూలు పెడుతున్నాము. 2001-02లో 7351 ప్రైమరీ స్కూల్సును ఓపెన్ చేశాము. దీని వల్ల రాష్ట్రం మొత్తం ఒక కి.మీ.కు ఎలిమెంటరీ స్కూల్ కవర్ అయింది. 2001-02లో 22,180 మంది టీచర్ పోస్టులను రిక్రూట్ చేశాము. 50 వేల మంది విద్యా వాలంటీర్లను ఇచ్చాము. 4,352 ప్రైమరీ స్కూల్సును అప్పర్ ప్రైమరీ స్కూల్సు అప్ గ్రేడ్ చేశాము. 1137 సెకండరీ స్కూల్సును గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో అడ్మిట్ చేయించాము. ఎస్.ఎస్.సి సక్సెస్‌ఫుల్‌గా చేయాలని 15,968 ఎస్‌జిటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసి, స్కూల్ అసిస్టెంట్సు క్రింద కన్‌వర్ట్ చేశాము. ఈ సంవత్సరం 35,960 పోస్టులను మరల ఫిలప్ చేస్తున్నాము. విద్యా వాలంటీర్లను 25 వేల మందిని కొత్తగా నియమిస్తున్నాము. వీటి వల్ల రాష్ట్రం మొత్తం 1:40 టీచర్సు , స్టూడెంట్సు రేషియో వస్తుంది. ఆ విధంగా అనేక చర్యలు తీసుకున్నాము. రాష్ట్రంలో ఒక లక్ష స్కూల్ కమిటీలున్నాయి. వారందరికీ ఎప్పటికప్పుడు ట్రెయినింగ్ ఇస్తున్నాము. ఆ విధంగా వారిని యాక్టివేట్ చేసి పిల్లలను తీసుకురావడం, టీచర్సు స్కూలుకు వచ్చే విధంగా చేయడం, క్వాలిటీ ఎడ్యుకేషన్ మెయింటెయిన్ చేయడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుండే విధంగా అనేక చర్యలు స్కూలు కమిటీలను యాక్టివేట్ చేస్తున్నాము. స్కూలు కమిటీల యాభై శాతం మహిళలకు ఇచ్చాము. డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ఈ కమిటీలు చాలా బాగా పని చేస్తున్నాయి.

స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీలు యాభై శాతం మహిళలకు ఇచ్చాము. మైనారిటీల ఎడ్యుకేషన్ కోసం తొమ్మిది ఐడెంటిఫైడ్ బ్లాక్స్ తీసుకొని రు.20కోట్లు ఖర్చు పెడుతున్నాము. హైదరాబాదులో ఓల్డ్ సిటీలో ఇంకా కొన్ని ప్రాంతాలలో మైనారిటీలు చాలా మంది ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, ప్రైమరీ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు మాత్రమే చాలా మంది చదువుకుంటున్నారు. ట్రైబల్స్ వలె మైనారిటీలు కూడా సరిగా చదువుకోవడం లేదు. దాని కోసం ఒక ప్రాజెక్ట్ ఫైనలైజ్ చేశాము. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ మాడ్యూల్‌లో 115 స్కూల్సును ప్రారంభిస్తున్నాము. ఈ సంవత్సరం తొమ్మిది వేల స్కూల్సుకుగాను వెయ్యి స్కూల్సులో కంప్యూటరైజేషన్ స్టార్ట్ చేస్తున్నాము. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ గ్రీన్ కోర్ ఇచ్చారు. దానిని స్ట్రెంతెన్ చేస్తున్నాము. చెట్లు పెట్టే కార్యక్రమం, పరిసరాల పరిశుభ్రత ఈ పిల్లలకు అప్పచెబుతున్నాము. ఈ విధంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్నాము. అన్ని గ్రామాలలో బాలమిత్ర మండల్స్‌ను క్రియేట్ చేసి వారిని యాక్టివేట్ చేయాలని అనుకుంటున్నాము. ఈ సంవత్సరం 20 లక్షల మందిని స్కూలు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నాము. రాష్ట్రం మొత్తం మానిటరింగ్ చేస్తున్నాము. మల్టీ పర్పస్ ఐడెంటిటీ కార్డ్సులో ఎవరెవరు ఉన్నారో 5 నుండి 14 సంవత్సరాల వయస్సుండే పిల్లలు ఎంతమంది ఉన్నారో ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. ఏ ఏ స్కూల్సులో ఎంతమంది ఉన్నారో, ప్రయివేటు స్కూల్సులో , వెల్ఫేర్ స్కూల్సులో, రెసిడెన్షియల్ స్కూల్సులో ఎంతమంది ఉన్నారో అన్నీ ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. 5 నుండి 14 సంవత్సరాల వయస్సుండే పిల్లలందరూ ఎక్కడెక్కడ ఉన్నారో, ఎక్కడెక్కడ చదువుతున్నారో నేమ్ వారీగా ప్రాసెస్ చేస్తున్నాము. 1 5 రోజులకు ఒకసారి ఈ డేటా అంతా అప్ డేట్ చేస్తున్నాము. రాష్ట్రంలో మూడు వేల ఎమ్.ఆర్.డి.లు ఉన్నారు. వారి యాక్టివేట్ చేస్తున్నాము. వారు ప్రతి ఒక్క స్కూలుకు వెళ్లి విద్యార్థుల అటెండెన్సు తీసుకొని ఎన్ని రోజులు వచ్చారో, ఎన్ని రోజులు రాలేదో అనలైజ్ చేసి మండలాలకు వచ్చి కంప్యూటర్‌కు ఫీడ్ చేస్తే ఆటోమాటిక్‌గా స్టేట్‌కు, జిల్లాకు ఇన్‌ఫర్మేషన్ వస్తుంది. ఆ విధంగా విద్యాకమిటీలకు , టీచర్సుకు అకౌంటబిలిటీ ఫిక్స్ చేస్తున్నాము. ఎమ్.ఆర్.పి.లను ఎవాల్యుయేట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఒక సారి స్కూలుకు రావడమే కాకుండా అతను స్కూలులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని చూస్తున్నాము. గవర్నమెంట్ స్కూల్స్ కాకుండా ప్రయివేటు స్కూల్సుకు వెళ్లే అవకాశం ఉంది. ఆ విధంగా ఆ ఛైల్డ్ ఎక్కడైనా మిస్ అయినా శ్రద్ధ తీసుకునే విధానాన్ని ప్రవేశపెడుతున్నాము. ఆ విధంగా ఆలోచించి 29 లక్షల మందిలో 20 లక్షల మంది పిల్లలను , 58 లక్షలలో 25 లక్షల మందికి అడల్ట్ లిట్రసీ వారికి చదువు చెప్పించాలని అనుకుంటున్నాము. ఇది పెద్ద కార్యక్రమం . 45లక్షల మందిని ఈ సంవత్సరం చదువుకునేవారిగా చేయవలసిన అవసరం ఉంది. స్కూల్సులో ఎన్విరాన్‌మెంట్ మార్చాలని చూస్తున్నాము. పిల్లలకు ఇంట్రస్టు వచ్చే విధంగా మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టీచింగ్ ప్రాసెస్ మార్చి, ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ తీసుకురావాలని చూస్తున్నాము. ఈ కార్యక్రమాలను ఆలోచించినప్పుడు కొన్ని కొన్ని జిల్లాలలో చాలా బాగా నడుస్తున్నాయి. జన్మభూమి కార్యక్రమంలో కూడా ప్రతి ఒక్క ఊరిలో ఓత్ కూడా తీసుకున్నాము. ఉదాహరణకు రాష్ట్రంలో వంద శాతం ఎన్‌రోల్‌మెంట్ సాధించిన 8,882 హాబిటేషన్సు ఉన్నాయి. నిజామాబాద్‌లో వేల్పూరు, ఎడపల్లి, రంజల్ మూడు మండలలలో వంద శాతం ఎన్యుమరేషన్ వచ్చింది.ఆ మండలాలలో ఉన్న వారిని, అడ్మినిస్ట్రేషన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వారంతా ఎట్టి పరిస్థితులలో ఎన్యుమరేట్ చేయాలని ఉద్యమ స్ఫూర్తితో బ్రహ్మాండంగా చేయగలిగారు. కొన్ని కొన్ని మున్సిపాలిటీలను చూశాను. తణుకు మున్సిపాలిటీ వంద శాతం అచీవ్‌చేయడం కోసం ఒక ప్రోగ్రామ్ పెట్టుకున్నారు. వెస్ట్ గోదావరి జిల్లా ఒక డికేడ్‌లో పోయిన సంవత్సరం బ్రహ్మాండంగా లిట్రసీ సాధించింది. వారికి ఆల్ ఇండియా లెవెల్‌లో అవార్డు వచ్చే పరిస్థితి వచ్చింది. అక్కడ అందరు ఎమ్.ఎల్.ఎ.లు ఈవినింగ్ ఒక గ్రామానికి వెళ్లి వయోజన విద్యా కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసి ఆ విధంగా వారిని యాక్టివేట్ చేసి గ్రామాలలో బాగా పని చేశారు. వెస్ట్ గోదావరి జిల్లాలో పని చేసిన ఎమ్.ఎల్.ఎ.లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

మ. 12.20

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా......

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః మంచి పని చేస్తుంటే మీకు బాధగా వుంటుంది, మంచి పని చేయాలంటే కష్టంగా వుంటుంది, చెడు పని చాలా ఈజీగా చేయవచ్చు. ఇది మీకు అలవాటు అయిపోయింది, మేము ఏది మాట్లాడినా మీరు నెగెటివ్‌గా చెప్పడం . ఇక లిటరసీ విషయం చూస్తే అన్నిటికంటే మెదక్ జిల్లాలో బాగా చేసారు. ఒక వెనుకబడిన జిల్లాగా వుండి 10 సంవత్సరాలలో 20.83 శాతం సాధించి రాష్ట్రంలోనే మెదక్ జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలియజేస్తున్నాను. టోటల్ లిటరసీ 53.24 ఉంది. ఒక డికేడ్‌లో 20.83 శాతం సాధించగలిగాము. ఆవిధంగా 32.41 నుంచి 53.24 కు వెళ్లారు. వెస్ట్ గోదావరి జిల్లాలో 20.57 ఎఛీవ్ చేసారు. ఆవిధంగా 73.95 కు రీచ్ కాగలిగారు. ఆదిలాబాద్ జిల్లాలో 20.5 ఎఛీవ్ చేసి 53.51 కి చేరుకొన్నారు. నల్లగొండలో 19.24 ఎఛీవ్ చేసి 57.24 కు వచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో 19.24 సాధించి 55. 94 కు వచ్చారు. ఇక నాగేందర్‌గారు ఊరికే అరుస్తున్నారు కాని హైదరాబాదులో అన్నింటికంటే లోయస్ట్ ఉంది. హైదరాబాదులో లాస్ట్ వన్ డికేడ్‌లో సాధించింది 7.52. హైదరాబాదులో మైనారిటీలు వున్నారు, స్లమ్ ఏరియాస్ ఉన్నాయి. ఇక విశాఖపట్టణంలో 13.94, కర్నూలులో 14.46, అనంతపురంలో 14.51, కడపలో 15.90 సాధించడం జరిగింది. ఈరోజు ఆలోచించవలసిన అవసరం ఉంది, మైసూరారెడ్డిగారు ఇక్కడ ఉన్నారు, ప్రతిపక్ష పనాయకులు ఉన్నారు. ఈ జిల్లా కూడా వెనుకబడి ఉంది. మీరు కొంచెం కాన్సెన్‌ట్రేట్ చేయాలి..

డా. ఎం .వి. మైసూరారెడ్డి ః నా పేరు చెప్పారు కాబట్టి చెపుతున్నాను, ప్రభుత్వం సమాజ సంక్షేమానికి ఏ ప్రోగ్రామ్స్ చేపట్టినా మేము వ్యతిరేకించడం లేదు. ఆ ప్రోగ్రామ్స్‌ను అమలుపరచడంలో ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ప్రతిపక్షంలో కూర్చున్న మమ్ములను పట్టుకొని ప్రతి నిత్యం – కొఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మూతపడినా , పాల ఫ్యాక్టరీ మూతపడినా మైసూరారెడ్డిగారు, రాజశేఖర్‌రెడ్డిగారు, కడప అంటే ఎట్లా? అధికారంలో ఉన్నది మీరు, వాటిని నిర్వహించవలసింది మీరు. ఎక్కడైనా తప్పు ఒప్పులు ఉంటే మేము చెపుతాం . గంటల తరబడి మాట్లాడుతూ మీ స్టేట్‌మెంట్‌కు మాత్రం లైవ్ టెలికాస్ట్ పెట్టుకొన్నారు. లైవ్ టెలికాస్ట్‌లో ప్రభుత్వం జోక్యం చేసుకొంటోందని మేము అంటే మీరు లేదు అన్నారు. ఇప్పుడు మీ స్టేట్‌మెంట్‌కు మాత్రం లైవ్ టెలికాస్ట ఎట్లా వస్తోంది? ఇది ప్రైవేటు ఛానలే, నేను ఒప్పుకొంటాను. కాని మీరు మాట్లాడుతున్నప్పుడు లైవ్ టెలికాస్ట్ వస్తోందంటే ప్రభుత్వం జోక్యం వున్నట్టే కదా? ప్రభుత్వ జోక్యంతో లైవ్ టెలికాస్ట్ పెట్టుకొని మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు, మాట్లాడుకోండి, మేము ఊరికే కూర్చున్నాం కదా?

శ్రీ డి. నాగేందర్ ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో పేజ్ నెంబర్ 7 లోని పేరా 17 చూడమని చెప్పండి. Sir, time and again he is mentioning my name. In paragraph 17 on page 7 it is said that the Government believes that the schools must be made more attractive and welcome places for the children both external environment and classroom teaching learning processes are condusive to all round development of our young children అని చెప్పారు. ఇంకా చాలా ఉంది. అయితే ఈ మధ్య కాలంలో 15 రోజుల క్రితం టైమ్స్ ఆఫ్ ఇండియా వారు నేను విజిట్ చేస్తే నా నియోజకవర్గంలోని ఒ 29 స్కూల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. కూర్చొనడానికి టేబుల్స్ లేవు, బ్లాక్ బోర్డ్స్ లేవు. ఇక్కడ ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ముఖ్యమంత్రిగారు టోటల్ ఎన్విరాన్‌మెంట్ గురించి చెపుతున్నారు. పరిస్థితి ఈ విధంగా వుంటే మీరు నాగేందర్‌గారూ వినండి అంటే చూసేవారికి ఏం మెసేజ్ పోతుందంటే ఇంత మంచి ఎడ్యుకేషన్ సబ్జక్ట్ గురించి చెపుతుంటే నాగేందర్‌గారు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారని. నేను చాలా పొలిష్డ్‌గా బిహేవ్ చేస్తాను, రన్నింగ్ కామెంటరీ బంద్‌చేసి చాలా రోజులైంది. మేము నిర్మాణాత్మకమైన సజెషన్స్ ఇచ్చినప్పుడు మీరు కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. అట్లాకాకుండా మేమేది చెప్పినా మీరు హేళనగా మాట్లాడితే ప్రజలకు రాంగ్ మెసేజ్ పోతుంది. మీరు ఇచ్చిన దానిలోనే ఉంది, మీరు తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. వాటిలో చాలా వ్యత్యాసం ఉంది. రెండూ కంపేర్ చేయండి. I have gone through both Telugu and English versions. రెండింటి మధ్య తేడా వుంది. మన దగ్గర లిటరసీ చాలా తక్కువగా వుంది, చాలా వెనుకబడి వున్నాం, it is a very important subject. మనం చాలా వెనుకబడి వున్నాం,

ఇల్లిటరసీని నిర్మూలించడానికి మీమీద చాలా రెస్పాన్సిబిలిటీ ఉంది. We will extend our cooperation because it is certainly our responsibility. నేను తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది హైదరాబాదులో వున్న మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్ గురించి చెప్పారు. మైనారిటీస్ చాలా ఇల్లిట్రేట్స్‌గా ఉన్నారని చెప్పారు. నేను టెమ్స్ ఆఫ్ ఇండియా వారిని ఫస్ట్ లాన్సర్‌లోని ఒక స్కూలుకు కూడా తీసుకువెళ్లాను, వాళ్లు స్కూల్స్‌ను విజిట్ చేసి ఆర్టికల్ కూడా రాసారు. విజయనగర్ కాలనీ హార్ట్ ఆఫ్ ది సిటీలో ఉంది. అక్కడ వున్న ఏ విద్యార్థికి కూడా టేబుల్స్ లేవు. పరిస్థితి ఈవిధంగా వుంటే దానిమీద మేము స్పందిస్తే తప్పు అంటే మేము ఎట్లా నడుచుకోవాలో మీరు డైరెక్షన్ ఇవ్వండి, ఎట్లా నడుచుకోవాలో చెపితే అట్లా నడుచుకొంటాం .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : మధ్యలో ఇంటరప్ట్ చేయకండి, నాగేందర్‌గారు చాలా మారిపోయనట్టు కనపడుతున్నారు. నేను ఎవరినీ ప్రొవోక్ చేయడంలేదు, మీరు ఎంత లేచినా ఫరవాలేదు, ప్రజలు ఎనలైజ్ చేసుకొంటారు. జిల్లాలవారీగా వివరాలు ఎందుకు చదివి వినిపిస్తున్నానంటే మనం 95 పర్సెంట్ ఎఛీవ్ చేయాలి, పోయిన 10 సంవత్సరాలలో ఎంత ఎఛీవ్ చేసామనేది జిల్లాలవారీగా చదివి వినిపిస్తున్నాను శాసన సభ్యులు శ్రద్ధ తీసుకొంటున్నారని. మైసూరారెడ్డిగారు షుగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పినా మమ్ములను విమర్శిస్తారన్నారు. నేను ఈ సబ్జక్ట్ తీసుకొంటే మీ పార్టీ లీడర్ వెళ్లిపోయారు. ప్రజలు ఏమనుకొంటారో మీరు అర్థం చేసుకోండి. ఈ సబ్జక్ట్‌పై సీరియస్‌నెస్ తీసుకురావాలని నేను ఆలోచిస్తే ప్రతిపక్ష పార్టీ సభ్యులకు కూర్చునే ఓపిక కూడా లేకుంటే ఎట్లా? దీనికంటే ఇంపార్టెంట్ సబ్జక్ట్ ఏముంది రాష్ట్రంలో.....

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : టైం వేస్ట్ చేయకండి, 304 ఉంది, స్టేట్‌మెంట్ అయినాక మాట్లాడండి శ్రీనివాస్‌గారూ....

శ్రీ డి. శ్రీనివాస్ : ముఖ్యమంత్రిగారు లీడర్ ఆఫ్ ది హౌజ్.....

శ్రీ ఇ. దయాకర్‌రావు (వరదన్నపేట): చీఫ్ మినిస్టరు మాట్లాడేటప్పుడు డిస్టర్బ్ చేస్తే ఎట్లా?

శ్రీ డి. శ్రీనివాస్ : దయాకర్, నువ్వు విప్ లెక్క బిహేవ్ చేయాలి, దీనిని డిస్టర్బెన్స్ అనరు, డిస్టర్‌బెన్స్ దేనిని అంటారో నేర్చుకో. యూ హావ్ టు కొఆర్డినేట్ ఫర్ హౌజ్ ఫంక్షనింగ్, నాట్ షౌటింగ్. ఇక ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు, అందరం కొఆపరేట్ చేస్తున్నాం, చాలా చక్కగా చెపుతున్నారు, మేము ఎవరమూ ఎజిటేట్ చేయడంలేదుదు. ఆయన అనవసరంగా ఎవరెవరి పేర్లో చెపుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ సబ్జక్టు గురించి ప్రస్థావించినప్పుడు ప్రతిపక్ష నాయకుడు బయటికి పోయారని రెండుసార్లు అన్నారు. ఆయన ఒక కమిట్‌మెంట్‌మీద బయటకు పొయారు. అంతేకాని మీరు ఈ సబ్జక్టును తీసుకొంటున్నారన్న భావనతో ఆయన బయటికి పోలేదు, పైగా సబ్జక్టు గురించి ఎజెండాలో లేదు. అయినా ఆయనకు వుండే కమిట్‌మెంట్స్ ఆయనకు ఉంటాయి. మంచి సబ్జక్ట్ మీద మాట్లాడుతుంటే బయటికి పోరు, అంత దౌర్భాగ్యుడు కారు ఆయన. ఆయన చదువుకొన్న వాడు. ఇలాంటి మంచి పనులు చేస్తే మేము ఎప్రిషియేట్ చేస్తాము. ఎన్నోసార్లు ఎన్నో ఇంపార్టెంట్ ఇష్యూస్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు హౌజ్‌లో ఉండరు, ఇంపార్టెంట్ డిస్కషన్ వచ్చినప్పుడు ఆయన జవాబు చెప్పే టైం వచ్చినప్పుడు కూడా లేచిపోతారు. మేము ఎప్పుడూ అడగలేదు. యాజ్ ఎ చీఫ్ మినిస్టర్ హి హాజ్ గాట్ లాట్ ఆఫ్ కమిట్‌మెంట్స్. అదేవిధంగా ప్రతిపక్ష నాయకుడికి కూడా కమిట్‌మెంట్స్ ఉంటాయి. మీరు బాగా చేస్తున్నారు, మా జిల్లాలోని రెండు నియోజకవర్గాలు – ఆర్మూర్ మరియు బోధన్ గురించి చెప్పారు. అందులో నా స్వంత గ్రామం వేల్పూర్ ఉంది.
మ.12.30

ఆర్మూర్, బోధన్ కాన్‌స్టిట్యుయెన్సిలో బ్రహ్మాండంగా పని చేస్తున్నది . మీ ఎంఎల్‌ఏలను కూడా ఆరకంగా చేయమని చెప్పండి? తెలుగుదేశం ఎంఎల్‌ఏలు వున్నారు – మీ ప్రాంతంలో చేయమనండి? విఆర్ డూయింగ్ ఫార్ బెటర్ . ముఖ్యమంత్రిగారు బాగా చెప్పుతున్నారు – చెప్పండి? అభ్యంతరం లేదు . మా నాయకుడు బయటకు పోయారు . వస్తారు . అవాయిడ్ చేసి పోయారని అనడం బాగా లేదు .

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు – నా ఉద్దేశ్యం ఏమిటంటె, అన్నిటికంటె డెవలప్‌మెంటులో ముఖ్యమైన కార్యక్రమం లిటరెసి . ఏ రాష్ట్రం అయినా, ఏ దేశం అయినా, లిటరెసి ఎక్కడ అయితే వుంటుందో అక్కడ ప్రజలలో అవేర్‌నెస్ పెరుగుతుంది . డెవలప్ మెంటు బాగా జరుగుతుంది . రాబోయె రోజులలో నాలెడ్జి సొసైటీ వస్తే తప్ప అనుకున్న ప్రగతిని సాధించలేము . మా వారికి చెప్పుతున్నాను . మీ అందరి సహకార ం అడుగుతున్నాను . శ్రీనివాసు గారు – రాజకీయాలకు అతీతంగా అదనంగా మాట్లాడడం లేదు . ఎక్కడ అయినా మంచి జరిగితే అక్కడ మంచి జరిగిందని చెప్పుతున్నాను . ఎక్కడ అయినా చెడు జరిగితే అక్కడ చెడు జరుగుతున్నదని చెప్పుతున్నాను . మీ అందరి సహకారం కావాలి . చాలా సందర్భాలలో మీరు నీరు కార్యక్రమం గురించి మాట్లాడినా, చదువుకుందాం కార్యక్రమం, ఫ్యామిలి ప్లానింగు కార్యక్రమం, ఏడ్స్ కార్యక్రమంలో మొట్టమొదట రెస్పాన్సు మీ దగ్గర నుండి వస్తుందని ఆశించాను . అదే ప్రాబ్లమ్ . అప్పుడు అప్పుడు రిమైండు చేయడం తప్ప చేయగలిగేది ఏమి లేదు .

శ్రీ డి . శ్రీనివాస్ – ప్రాబ్లమ్ ఏమీ లేదు . మంచిగా వింటున్నాం ....

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు – ఇంటరెస్టు జనరేట్ చేయడానికి అయినాచెప్పాల్సి వస్తున్నది . కాంగ్రెసు పార్టీ ఎప్పుడు కూడా మంచి మంచి కార్యక్రమానికి సహకరించదని చెప్పుతున్నాను . నేను, ఇప్పుడు 2001కి సంబంధించి లిటరెసి రేటును చదువుతున్నాను . అందరు ఎంఎల్‌ఏలకు రెక్వెస్టు చేస్తున్నాను . ఏ జిల్లాలో తక్కువ వుందో అక్కడ ప్రత్యేకంగా కాన్‌సెంట్రేట్ చేయాలని చెప్పుతున్నాను . ఆ విధంగా నాలుగు సంవత్సరాలలో 95 పర్సెంటు కావాలని ఆలోచించాలి . మెదక్ జిల్లాలో 53 .26, వెస్టు గోదావరిలో 73.85, అదిలాబాదులో 53.51, నల్లగొండలో 51.12, శ్రీకాకుళంలో 55.94, వరంగల్‌లో 58.41, నిజామాబాదులో 53.26, కరింనగర్‌లో --- నెల్లూరులో 69.20 , చిత్తూరు లో 67.46, విజయనగరంలో 45, ప్రకాశంలో 57.51, రంగారెడ్డిలో 66.31, ఖమ్మంలో 57 .72 , కృష్ణలో 69..91 , ఈస్టు గోదావరిలో 65.56 , గుంటూరులో 62.50 , మహబూబ్‌నగర్ లో 45.53, కడపలో 64.02, కర్నూలులో 43 , విశాఖపట్నంలో 59.45 , హైదరాబాదులో 79.04 వుంది . కాబట్టి, అధ్యక్షా, నేను రెక్వెస్టు చేసేది ఏమిటంటె, అందరు ఎంఎల్‌ఏలు కూడా ఇంటరెస్టు తీసుకుంటె, ఎంతో బాగుంటుంది . ర కార్యక్రమం చాలా ముఖ్యమైంది . రాబోయే, రోజుల్లో, లిటరెసి రేటు పెరిగితే తప్ప ప్రగతి సాధించలేము అని స్కూల్సుకు టీచర్సును ఇచ్చాము . ఒక 10 రోజుల కార్యక్రమం పెద్ద ఎత్తున పెట్టి రాష్ట్రం మొత్తంగా చదువు పండుగ కి ంద పెద్ద ఎత్తున అందరు పిల్లలను స్కూలుకు తేవాలని, అవేర్‌నెస్ క్రియేట్ చేయాలని, పూర్తిగా బాల కార్మికుల వ్యవస్థను రద్దు చేయాలని వుంది . తప్పు చేస్తే ఫరమ్ ఏక్షన్ తీసుకుని, ముందుకు పోతున్నాము . దయచేసి, అందరు ఎంఎల్‌ఏలు , స్థానిక సంస్థలు, ఇక్కడి నాయకులు, అధికార యంత్రాంగం మరియు ఎన్‌జిఓస్‌ను పేరుపేరునా రెక్వెస్టు చేస్తున్నాను . రెండు నుంచి 11 రోజులు నిర్వహిస్తున్నాము . మీరందరు కూడా భాగస్వాములు అయి, మీ నియోజకవర్గంలో స్కూలుకు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరుకుంటూ, ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి -- చిన్న పిల్లలతో పనిచేయించడం అనే విషయం గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు . ఈ రోజు ఆఫీసర్సు ఇళ్లలో చిన్న పిల్లలు పనిచేస్తున్నాను . నాయకుల ఇళ్లల్లో కూడా పనిచేస్తున్నారు . అందుకు మీరు చైల్డు ఏక్టు కింద ఏదైనా ఒక సెల్‌ను ఏర్పాటు చేసిచైల్డు లేబరు లేకుండా చేయండి? అటువంటి వారి ఇళ్లలో వున్నట్లయితే ఏక్షన్

తీసుకుని, పబ్లిసిటి ఇస్తే వేరే వారు కూడా జాగ్రత్తగా వుంటారు . వన్ కిలోమీటరు అనే దాంట్లో చాలా చోట్ల మిస్ యూజ్ కూడా అవుతోంది . ఉదాహరణకు నా దగ్గర గడ్డిఅన్నారం మునిసిపాలిటి వుంది . అక్కడ స్లమ్ లేదు . ఇండ్లల్లో పనచేసే పిల్లలు కూడా తక్కువగానే వున్నారు . స్కూల్సు నడుస్తున్నట్లు చెప్పారు . వారె క్రియెట్ చేసి పెడుతున్నారు . టీచర్సు వారికి అక్కడ స్కూలకు లేకపోతే ఎక్కడనో పోస్టింగు అవుతుందనే ఉద్దేశ్యంతో చుట్టుప్రక్కల వుండె వారి పిల్లలను ఎన్‌రోల్ చేసారని కనిపిస్తున్నది . ఆ రకంగా మిస్‌యాద్‌కాకుండా చూడాలి . ఇంకా మునిసిపాలిటిలలో పర్సెంటేజ్ వైజ్ చూస్తే ఇలాగే వుంది . ముఖ్యమంత్రిగారు ఎన్‌విరాన్‌మెంటు క్రియెట్ చేస్తున్నారని చెప్పారు . పిల్లలు ఆడుకోవడానికి అట్మాస్‌ఫియర్ క్రియేట్ చేయడంలో వారికి కావలసిన పిఇటి టీచర్సును ఏప్పాయింటు చేస్తే బాగుంటుంది . వారు ఆ వాతావరణాన్ని క్రియేట్ చేస్తారు . దాని విషయుంలో మీరు చెప్పారు . ఎంఎల్ఏస్‌ను కోపరేట్ చేయాలి అన్నారు . కోపరేషన్ అంటె ఏమి చేయాలి? మీరు క్రియేట్ చేయండి? అడ్వయిజరి కమిటి ఇటువంటివి పెట్టండి? ఏమి చేయాలనేది కొంత క్లారిఫికేషన్ ఇస్తే బాగుంటుంది .

శ్రీ డి . నాగేందర్ -- ముఖ్యమంత్రిగారు చైల్డు లేబరు గురించి చెప్పారు . అందరు మంత్రుల దగ్గర, అధికారుల దగ్గర చైల్డు లేబరు వున్నారు . ఏక్టు ప్రకారం పనిష్మెంటు ఇవ్వాలి . అందరు మంత్రులపై కేసులు బుక్ చేయాలి . ఇన్‌ఫ్రాస్ట్రక్చరు గురించి చెప్పుతున్నాను . ఈరోజే మంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాను . స్కూలు ఎడ్యుకేషన్ హౌసులో శ్రీహరిగారు చూస్తున్నారు కాబట్టి, వారికి ఇచ్చాను . గవర్నమెంటు స్కూలుకు సంబంధించిన హెడ్‌మాస్టరు ఒక రిప్రజెంటేషన్ నాకు ఇస్తే ఈరోజు మార్నింగ్ ఇచ్చాను . శ్రీహరిగారిని అడిగారు – నాకు ఎందుకు ఇస్తున్నారని అంటె, హౌసులో మీరు చూస్తున్నారు , బయట వారు చూస్తున్నారు – వారికి ఫార్వార్డు చేయాలని చెప్పాను . హెడ్‌మాస్టరుగారు మాకు ఇన్‌ఫ్రాస్ట్రక్చరు లేదని, కూర్చోవడానికి లేదని అంటున్నారు . మీరు ఎరాడికేషన్ ఆఫ్ లిటరెసి అంటున్నారు . అందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు . మా కోపరేషన్ కావాలి అంటున్నారు . కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇస్తున్నాను . క్రిటిసైజ్ చేయడం లేదు . కాంట్రొవర్సిలోకి పోకుండా – ఇంకా చాలా ఆంపార్టెంటు సబ్జెక్ట్సు వున్నాయి . ఇది ఇంపార్టెంటు సబ్జెక్టు కాబట్టి, ముఖ్యమంత్రిగారు మీ చేతుల్లో అధికారం వుంది, మీరు చర్యలు తీసుకోండి? కాంగ్రెసు పార్టీ తరఫున సంపూర్ణమైన సహకారం వుంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను .

మ.**12-40**

SRI ASADUDDIN OWAISI : Mr. Deputy Speaker Sir, as far as my party is concerned, it is of the view that this issue is an important one, hence, should be discussed above party affiliations.

Sir, the Government says that as of now, the literacy rate is 61% in the State and by 2005, it would like to achieve a 95%. That means still 34% is left to be achieved. Sir, the Hon'ble Chief Minister, day-in and day-out talks about achieving literacy rate. Sir, my question is, does Andhra Pradesh needs literates or educated people ? Sir, how can one get both these things. To begin with, we have to differentiate between the literate and educated people. What we really need is a whole lot of educated people, because we need an Andhra Pradesh with total development of human mind. Sir, a literate person can only sign. What we need is not that type of persons. We want educated people, who possesses alround development.

Sir, there is no dearth of enthusiasm among poor and illiterate people to get themselves literate. As far as I know, in the whole of old city, we can find people who are willing to pursue their studies. But what one could find over there is shortage of space and infrastructure.

**( Bell )**

Sir, kindly allow me to complete my speech, because it is a very important issue. Moreover, we are discussing an issue which was taken up under 304. Sir, in old city, parents are unable to educate their children due to many reasons. For example, lot of money was tied-up in Charminar Bank and we all know the fate of that bank now.

**(Interruptions from Treasury Benches as sign of protest)**

Sir, we do not want the Government to play foul on us. We expect them to come out clearly. Sir, one may have noble intentions, but unless and until they were followed up with real implementation on the ground, they would not get materialized. Sir, I would like to request the Hon'ble Chief Minister to visit two Government Schools in each MLA's Constituency. Then also if his heart tells him that we are going to achieve 95% literacy by 2005, I have no objection for that.

**(Interruptions from Treasury Benches )**

Yes, I would like to request the Hon'ble Chief Minister to visit two Government Schools in each Assembly Constituency. See for himself the progress that has been achieved there. Sir, the Hon'ble Chief Minister came to Old City 50 times, but he never bothered to visit either a Government School or a Police Station.

**(Repeated Interruptions from Treasury Benches)**

Ok., Mr. Devender Goud may visit the police stations, but let the Hon'ble Minister visit the schools. I am very sincerely making this request to the Hon'ble Chief Minister. Sir, during this year, after 2 years of persuasion, the Government could only upgrade 35 schools, as high schools in the city of Hyderabad. Sir, does this Government know as to how many school assistant posts are needed to be created ? Does they know the vacancy position in Government Schools ? If they are having with them the necessary information, let them submit the same to the House.

**( At this juncture, the Sri K. Vijaya Rama Rao, Minister for Commercial Taxes, sought the permission of the Chair to say something )**

SRI ASADUDDIN OWAISI : Sir, I am not yielding. Sir, I am not an expert like Sri Vijayarama Rao. He was the erstwhile CBI Director. But I only request you to kindly allow me to present my version to the House without any interruption.

Sir, we have been hearing the Hon'ble Minister in many DDRC Meeting. I do not know what is the new thing that he wants to tell here. Sir, through you, I would like to ask the Hon'ble Chief Minister to give us Assembly Segment wise information with regard to infrastructure that is available in the Government Schools along with the existing vacancy position.

Sir, the Government talks about Vidya Voluteers. I don't know what is going to be their contribution in uplifting the standard of education. The Hon'ble Chief Minister even talked about Bridge Courses. Sir, let the Hon'ble Minister know the fact that even for the Bridge Courses, one has to pay Rs.230/- towards attendance exemption. Even one has to go to MROs office and has to pay Rishvadh over there.

Sir, the Government talks about Jashn-e-Taaleem ..... the Festival of Education. Sir, this reminds me of a famous Urdu saying, which says...

جناب ڈپٹی اسپیکر - آپ کوئی suggestion دیجیے -

جناب اسد الدین اویسی - میں suggestion ہی دے رہا ہوں - سیاسی وابستگی پر ہی حکومت کی تائید کر رہا ہوں - حکومت ہمارے سامنے کئی مسائل رکھ رہی ہے - کم از کم تعلیم پر بات کرنے کا موقع دیجیے -

جناب ڈپٹی اسپیکر - آپ کوئی clarification پوچھیے -

جناب اسد الدین اویسی - مجھے بات مکمل کر لینے دیجیے -

---

Sir, I would like to bring to the notice of the Hon'ble Chief Minister paragraph-12 located on page-5 of the Statement. Sir, the para talks about Computer Education. Sir, there is an extensive debate in developed under-developed and developing countries with regard to Computer Based and Computer Oriented Educations. Sir, it is a known fact that intellectual development would not take place, if we allow a student to do everything on computers without even knowing the tables in mathematics. It is the golden rule of education that a student should be made to learn himself every aspect of education upto the age of 14, without taking the assistance of computers. He should know about the importance of computers but should not entirely depend on them. Therefore, for God's sake, please do not talk about Computer Based or Computer Education. Sir, once again, I would like to reiterate that let the Hon'ble Chief Minister earmark a fund for each Assembly Constituency to provide infrastructure. Secondly, let the Government notify the vacancy position existing in all the Government Schools. They should also notify as to how many School Assistants posts are in requirement. But, please do not talk about Vidya Volunteers, because they are not going to help you to achieve your target.

Sir, in Hyderabad District, Balajyothi Schools have been closed. Sir, I want to tell something about the residential school at Barkas. Sir, it is the only residential school in Hyderabad. It is in a very bad condition. The Collector. Hyderabad, had written to the Education Department, for earmarking a piece of land. He is willing to provide funds. Sir, it is the only residential school that has to be taken-up. It is working very good. In fact, the results are quite encouraging, despite lack of infrastructure. Therefore, I would request the Hon'ble Chief Minister through you, to earmark some land for this school, so that Barkas Residential School may acquire further development in future.

Sir, I thank you for giving me this opportunity.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, ఒవైసీ గారు హైదరాబాదులోని స్కూల్స్ పరిస్థితుల గురించి చెబుతూ ముఖ్యమంత్రిగారు వారి నియోజక వర్గంలోని రెండు స్కూల్స్ విజిట్ చెయ్యాలని అడిగారు. ఒక్క స్కూలు కూడా చూడలేదు అని

వారన్నది పూర్తిగా ఇన్‌కరెక్ట్ స్టేట్‌మెంట్. ముఖ్యమంత్రిగారు హైదరాబాదులోని చాలా స్కూల్స్‌ను విజిట్ చేశారు. వాటిని అభివృద్ధి చెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నారు. He has visited several schools. I can even give the list of schools, which he had visited. To improve infrastructure in the schools an amount of Rs.30 crores has been paid last year and most of the works are under implementation, including the schools located in the Hon'ble Member's Constituency. We are ready to even submit the list before end of this session.

శ్రీ నోముల నర్సింహయ్యః ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా చదువుల పండుగకు సంబంధించి స్టేట్‌మెంట్ ఇచ్చారు. మా నియోజక వర్గంలో మా కలెక్టర్ చెప్పారు. మునుకుంట్ల, కట్టంపాడు మండలంలో కార్యక్రమం పెట్టాము. చాలా విషయాలు మా దృష్టికి వచ్చాయి. డ్రాప్‌అవుట్స్ అంటున్నారు.

మ 12.50

మేము చూసినటువంటి ఆ గ్రామంలో కూడా డ్రాపౌట్స్ సుమారు 65 మంది ఉన్నారు. ఎందుకు డ్రాపౌట్స్ ఉన్నారు అని తలిదండ్రులను ఆ వేదికమీదే పిలిచి అడిగాము. కొంతమంది మేము పోయిన సంవత్సరం కృష్ణా జిల్లాకు బ్రతకడానికి వెళ్లాము అన్నారు. కొంతమంది తాళ్లు గీసుకోవడానికి వెళ్లాము అన్నారు. కొంతమంది మైగ్రేట్ అయ్యారు. ఆ రకంగా పోయాము కనుక చిన్న పిల్లలు కనుక హాస్టల్ ఫెసిలిటీ లేదు కనుక పిల్లలను మాతో తీసుకువెళ్లాము అన్నారు. మేము చెప్పాము. దీనికి సంబంధించినంత వరకు మనం తీసుకోవలసిన బాధ్యత ఉంది. చదువు చెప్పించవలసిన బాధ్యత తలిదండ్రులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలి. అక్కడ మేము చెప్పాము. ఎమ్‌పిపి, జడ్‌పిటిసి, సర్పంచులు మిగిలిన ప్రజాప్రతినిధులు మనిషికి 5 మంది పిల్లల బాధ్యత తీసుకోమన్నాము. మళ్లీ స్కూలులోపెట్టడానికి ప్రయత్నం చేయమన్నాము. మాకు స్కూలు బిల్డింగ్ లేదని చెప్పారు. మేము కలక్టర్ గారికి స్కూలు బిల్డింగ్ ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పాము. అక్కడ నుంచి జిల్లా అధికారులు ఆ కార్యక్రమం మొదలు పెట్టారు. కానీ దీనిలో మెటీరియల్ డిఫెక్ట్స్ ఉన్నాయి. ఆ మెటీరియల్ డిఫెక్ట్స్ గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది.

ప్రధానంగా బాల కార్మికుల వ్యవస్థ ఉంది. ఈ బాల కార్మికుల వ్యవస్థ గురించి మనం అనుకుంటున్నాము. ఖచ్చితంగా పనిష్ చేయవలసిన అవసరం ఉంది. ఎవరైతే పనికి ఎంగేజ్ చేసుకుంటున్నారో వారిని పనిష్ చేయాలి. పనికి ఎంగేజ్ చేస్తున్న తలిదండ్రులు they are forced to do them. ఇలా ఎందుకు జరుగుతున్నది అంటే చాలీ చాలని వేతనం, చాలీ చాలని పని దినాలు. ఇంకా అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయి. వీటి విషయంలో కలక్టర్ గారికి జిల్లాలో చెప్పాము. బాల కార్మికుల తలిదండ్రులను గుర్తించి వారికి రీహాబిలిటేషన్ కోసం అని చెప్పి సరెండర్ ల్యాండ్ ఇచ్చినా, ఎక్సెస్ ల్యాండ్ ఇచ్చినా లేకపోతే మరొక రకంగా డిఆర్‌డిఎ కాని ఇంకొకటి కాని ప్రభుత్వం ప్రకటించిన ప్రోగ్రామ్స్‌లో వీరిని ముందు తీసుకోండి. ఎందుకు అంటున్నామంటే ప్రత్యేకించి మిగులు భూమి ఇవ్వడం వల్ల ఈ రకంగా కొంత బెనిఫిట్ చేయడం వల్ల తలిదండ్రులలో కొంత ఉత్సాహం ఉంటుంది. కొంతమంది డ్రాపౌట్స్ అయిన పిల్లల తలిదండ్రులను మేము అడిగాము. ఎందుకు మీ పిల్లలను జీతానికి ఉంచారు అంటే అయ్యా పోయిన సంవత్సరం మేము ఎకరం భూమి తీసుకున్నాము. దానికి అప్పు అయింది. అందుకని తప్పనిసరి పరిస్థితులలో జీతానికి ఉంచవలసి వచ్చింది అన్నారు. ఎందుకంటే ఇంకా వారికి భూమి మీద ఆకాంక్ష ఉంది. ఆ రకంగా మనం ఏర్పాటు చేసి మనం కొంత చూడవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు. ప్రజాప్రతినిధుల,అధికారుల, పెద్ద వారి ఇళ్లల్లో పిల్లలు పని చేస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి 8.30 వరకు పరిశీలించండి. ఒక మంచి ఏజెన్సీని పెట్టి లెక్కలు తీయండి. అందుకని వారి మీద కూడా చర్య ఉండాలి. ఈ పరిస్థితి ఆలోచిస్తే మనకు కొంత మెరుగవుతుంది. ఇప్పుడు మీరు అంటున్నారు. బాల కార్మికులకు సంబంధించి మండలానికి 20, 30 మందికి చదువు చెప్పడం కోసం హాస్టల్ ఓపెన్ చేశామని అంటున్నారు. తీరా అక్కడ స్కూల్స్ రన్ అవుతున్నాయి. వారు ఏమంటున్నారంటే 20, 30 మంది మాకు వచ్చేస్తే అడ్మిషన్స్ మేము ఎక్కడ ఇవ్వాలి? మా హాస్టల్స్ ఫిలప్ అయ్యాయి. ఇప్పుడు ఎక్కడ ఇవ్వము అన్నారు. ఈ విషయం బిసి వెల్ఫేర్ కమీషనర్

గారికి చెప్పాము. ఎస్టిమేట్స్ కమిటీలో ఈ విషయం గుర్తు చేశాము. అయ్యా బాల కార్మికులను తీసుకు వచ్చి ఈ సారి 40, 50 మందికి అడ్మిషన్ ఇవ్వకపోవడం వల్ల మళ్లీ తిరిగి వచ్చే సంవత్సరానికి ఇంకో 40, 50 మంది బాల కార్మికులు అవుతారు. గమనించండి అందుకని మెటీరియల్ డిఫెక్ట్స్ ఉన్నాయి. ఈ మెటీరియల్ డిఫెక్ట్స్‌ను మనం చూడవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఎమ్.ఆర్.పి ల విషయం చెప్పారు. ఎమ్ఆర్‌పి ల విషయంలో ఒక స్పష్టమైన అవగాహన కలిగి ఉండి ప్రతి మండల్ జనరల్ బాడీలో రెవ్యూ చేస్తున్నాము. నేను అడిగితే మీరు ఏమి పని చేస్తున్నారు అంటే నిరంతర విద్యా కార్య క్రమంలో చేస్తున్నాము అంటున్నారు. మంచిదే. నిరంతర విద్యా కార్యక్రమం టీచర్స్ కొంతమంది, ప్రజా ప్రతినిధులు కొంతమంది చేస్తున్నారు. మండలంలో ఇద్దరు, ముగ్గురు ఉన్నారు. కెఆర్‌పి, ఎమ్ఆర్‌పి, మరొకరు ఇలా ముగ్గురు, నలుగురు ఉంటున్నారు. స్కూలు బందు చేయించి ఇక్కడకు తీసుకువెళ్లి పెట్టుకుని మీ డ్యూటీ చేసుకుంటూ మీరు ఒక గ్రామాన్ని నిరంతర విద్యా కేంద్రంగా నడిపించే కార్యక్రమం చేయండి. ఆ బాధ్యత తీసుకుని మేము కూడా చేస్తాము. మీరు ఒక గ్రామాన్ని తీసుకుని అక్కడ స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులతో చూడమని చెప్పి అన్నాం. దీని మీద ఉపయోగం జరుగుతుంది అన్నాము. రెవ్యూలో మీరు కనుక పని చేయకపోతే మిమ్ములను బ్యాక్‌కు పంపిస్తాము అని చెప్పాము. అది పర్టిక్యులర్‌గా వారికి డైరెక్షన్స్ ఇవ్వండి. ఎందుకంటే ఏదో ఒక పేరుతో అనేక రకాల లోప భూయిష్టమైన విధానాలు ఉన్నాయి. వారి పని కోసం ఎమ్ఆర్‌పిల గానో , కెఆర్‌పిల గానో తిరుగుతున్నారు. వారికి ఖచ్చితమైన విధి, ఈ బాధ్యత – you are forced to do it – అని మనం పెట్టవలసిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా చెబుతున్నాను.

అధ్యక్షా, ఇప్పటికీ ఇంకా ఈ లిటరసీ పెరగకపోవడానికి కారణం ప్రచారం చేయక కాదు. ముఖ్యమంత్రి గారు గమనించాలి. వారికి శ్రద్ధ ఉంది. కాదనడానికి వీలు లేదు. కాని కడుపులో మండే మంటలు చల్లారాలి. ఆ కడుపులో మంటలు చల్లార్చే బాధ్యత గవర్నమెంటుగా మీ మీద ఉంది. ముఖ్యంగా వారికి సాగు నీరు లేదు. వారికి సాగు నీరు విస్తారంగా ఇవ్వడానికి మనం ప్రయత్నం చేస్తే వారికి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడిన తరువాత వారు మనం వద్దన్నా ఊరుకోరు. ఖచ్చితంగా పిల్లలను చదివించడానికి ప్రయత్నం చేస్తారు.

శ్రీ డి. నాగేందర్:– కడుపు మంటకు ఒరాసిడ్ ఇస్తే సరిపోతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:– ఇది ఒరాసిడ్ ఇస్తే తగ్గే మంట కాదు. ఆకలి మంట. ఒరాసిడ్ ఎక్కువ తిని తెచ్చుకున్నదానికి ఇస్తారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఈ లిటరసీ రేటు పెరగాలంటే, ఈ కార్యక్రమం సక్సెస్ కావాలంటే ముఖ్యమంంతి గారు ఆలోచించ వలసిన ఒక విషయం ఉంది. గ్రౌండ్ లెవల్లో జరుగుతున్నటువంటి ఇబ్బందులను మనం పరిశీలించాలి. ఈ సంవత్సరం వచ్చిన పిల్లలు వచ్చే సంవత్సరానికి డ్రాప్ అవుతున్నారు. సంతకం పెట్టడం కూడా లిటరసీనే. కొద్దో గొప్పో జ్ఞానం పెరుగుతుంది. ఏదో ఒకటి సంతకం అయినా పెడతారు. దానితోబాటు నాలెడ్జ్ సొసైటీని తయారు చేసుకోవచ్చు. దానికి తగిన విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే క్రౌడ్ ఎక్కువగా ఉన్న పాఠశాలలు ఉన్నాయి. పాఠశాల గదులు కావాలి అంటే ఇస్తాము అంటున్నారు. డిపిఏపి నుంచో మరొక దగ్గర నుంచో ఇస్తాము అంటున్నారు. కాని అమలు చేయడానికి వచ్చే సరికి ఎక్కడైతే అవసరం ఉందో అక్కడకు పోవడం లేదు. ఖచ్చితంగా ఇప్పించవలసిన బాధ్యత ఉంది. ఏదైనా సరే మనం దీనిని ఎక్కడికక్కడ ఆత్మస్తుతి, పరనింద సరిపోదు. ఆత్మస్తుతితో, పరనిందతో పనులు కావు. ఖచ్చితంగా మన మెషినరీ పని చేయించవలసిన అవసరం ఉంది. దానికి తోడ్పడే పరిస్థితులు ఏర్పడవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారం ఎన్‌రోల్‌మెంట్ పెరిగినట్లు కనిపిస్తున్నది. కానీ ఖచ్చితంగా సర్వే ప్రకారం చూసినప్పుడు నాకు జ్ఞాపకం ఉన్న మేరకు 1999–2000, 2000–2001 వచ్చేసరికి బాగా ప్రాథమిక స్థాయి నుంచి అప్పర్ ప్రైమరీ స్కూలు వరకు డ్రాపౌట్స్ పెరిగారు. మీరు కావాలంటే మరొకసారి రెవ్యూ చేయించండి.

ఎందుకంటే ఖచ్చితంగా సర్వేలో చూసిన జ్ఞాపకం ఉంది. కావాలంటే డిటెయిల్స్ ఇస్తాను. ఇది మంచి కార్యక్రమం. చదువు చెప్పవలసిందే. కాని ఒక్కటి మాత్రం ఆలోచన చేయాలి.

చివరిగా మనం ఏదైనా పెద్ద అవాంతరం రాగానే అమ్మా అంటున్నాము. ఇది ఎక్కడ ఇబ్బంది వచ్చినా సరే దానిని ఒక దానిని పట్టించి దీనిని మీరు వినరా? ప్రతిపక్షాలకు చదువుల మీద విలువ లేదా అంటున్నారు. ముఖ్యమంత్రి గారికి బాగా తెలుసు. అన్ని రోజులు విద్యుత్ మీద పోరాటం జరిగిన తరువాత వాడి బాధలలో వాడు ఉండగానే మరుక్షణం నుంచి చదువుకుందాము, పోదాము రండి అన్నారు. చదువు పేరుతో పేద వారిని ఆపించారు. ఆపద వచ్చినప్పుడు మన సమస్యను పరిష్కరించుకోవడానికి మన ఇబ్బందులను పరిపాలనా పరంగా ఉన్నప్పుడు వాటిని పక్కకు పెట్టడం కోసం చూసేది కాకుండా వాస్తవ పరిస్థితులలో గ్రౌండ్ లెవల్లో రియాలిటీకి అనుగుణంగా చేయవలసిన అవసరం ఉంది. మీరు మోర్ హాస్టల్ ఫెసిలిటీస్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

నల్గొండ జిల్లాలో బిసి హాస్టల్, రెసిడెన్షియల్ స్కూల్స్ లేవు. బిసిలకు ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఇవ్వమన్నాము. అలాగే తుంగతుర్తిలో ఇవ్వమని అధికారులకు పోయి చెప్పాను. అక్కడి బిసి పాప్యులేషన్ ఎక్కువ ఉంది. వారి కోసం ఇప్పించినట్లయితే ఎంతో కొంత ఉపయోగం జరుగుతుందని అనేకసార్లు చెప్పాను. కన్‌స్ట్రక్టివ్ విషయాలలో మేము అడిగినప్పుడు మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. లిటరసీ విషయంలో పెరగాలని చెప్పారు. ఏ రోజు కూడా ముఖ్యమంత్రి గారి వద్దకు ఏ విషయమైనా పోదామా అనుకున్నాను. ఇంటర్మీడియెట్ విషయంలో ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారి ఇంటికి రెండు సార్లు వెళ్లాను. ఆఫీసుకు, సెక్రటేరియట్‌కు కాదు. ఇంటర్మీడియట్ లెవల్లో డ్రాపౌట్స్ ఉంటున్నారు. దానిని తగ్గించాలి. లిటరసీ పెరగవలసిన అవసరం ఉంది. నా కాన్‌స్టిట్యుయన్సీలో ఇంటర్మీడియట్‌కు ప్రభుత్వ కాలేజీ లేదు. ఇవ్వమని అడగడానికి వెళ్లాను. అయినా సరే మమ్ములను ఏ పద్ధతిలో పట్టించుకున్నారో వారికే తెలుసు. ఇప్పటికైనా సరె ప్రతిపక్షాలకు చదువుల మీద ఇంటరెస్ట్ లేదు మాకు ఒక్కరికే చదువుల మీద ఇంటరెస్టు ఉంది అంటే కాదు. ఈ విషయాలను మీరు ఆలోచించుకోండి. అందరమూ కలసి చేయవలసిన కార్యక్రమం. నాలెడ్జ్ సొసైటీ అని మీరు అంటే కాదు. అందరమూ కలసి చేయవలసిన బాధ్యత ఉంది.
మ. 1.00

మనం మొత్తం సమాజాన్ని ఆర్థిక ఇబ్బందులు లేని పద్ధతులలో వుంచితే అది నాలెడ్జ్ సొసైటీ అవుతుంది. అదంతా లేకుండా 'పైన పటారం, లోన లొటారం' అంటే ఎక్కడ అవుతుంది? అందుకని ఆ పరిస్థితి గాకుండా తగిన విధంగా గ్రౌండ్ రియాల్టీని ఆలోచించండి. మేము ఇచ్చిన సూచనను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు:- అధ్యక్షా, రాజకీయాలకు అతీతంగా అందరి భాగస్వామ్యంతో ఈ రోజు రాష్ట్రంలో చేయవలసిన ఈ కార్యక్రమం విషయంలో నాకు వచ్చిన కొన్ని ఆలోచనలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో ఫోర్‌లైన్ రోడ్ల పనులు కానీ, ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కానీ జరుగుతున్నాయి. చాలా మంది పేద వాళ్లు ఆ పని గురించి వెళ్లి వారి పిల్లలను చదివించుకోడానికి అవకాశం లేకుండా పోవడం వలన బడిలో చేరవలసిన పిల్లలు కూడా చేరలేని పరిస్థితి వున్నది కాబట్టి ప్రాజెక్టు పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఆ ప్రాజెక్టుపనులు జరుగుతున్నంత వరకు ప్రత్యామ్నాయ పాఠశాలలు ఏర్పాటు చేసి చదువు చెప్పిస్తే కొంత వరకు బాగుంటుందని ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

రెండవది ఈ మధ్య కాలంలో రెసిడెన్షియల్ బ్రిడ్జ్ స్కూల్స్ జిల్లాలలో చాలా పెట్టారు. ఇవి చాలా విజయవంతంగా పని చేస్తున్నాయి. దీని వలన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ రోజు మన జిల్లాల్లో ఏర్పాటు

చేసిన రెసిడెన్షియల్ బ్రిడ్జ్ స్కూల్స్‌లో ఎక్కువగా బాల కార్మికులనే చేర్పించారు. కాబట్టి ఈ స్కూల్స్ ఎక్కువ సంఖ్యలో పెడితే చాలా వరకు ఉపయోగం జరుగుతుందని ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు ప్రతి చిన్న గ్రామానికి 10 ఇళ్లు ఒక దగ్గర వుంటే అక్కడ ఒక పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం విద్యా వాలంటీర్లను నియమించడం జరుగుతోంది. గతంలో కూడా చెప్పాము. విద్యా వాలంటీర్లను నియామకం చేసే సమయానికి డిసెంబర్ నెల వస్తుంది. అలా గాకుండా మనం ముందే ఆ కార్యక్రమం ప్రాసెస్ పూర్తి చేసి స్కూల్స్ రీ ఓపన్ సమయానికంతా విద్యా వాలంటీర్లను నియమిస్తే దాని వలన కొంత మంచి జరుగుతుందని ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో చాలా మండలాలు కానీ, మున్సిపాలిటీలు కాని, గ్రామ పంచాయతీలు కానీ వంద శాతం లిట్రసీ వైపు చాలా ఉత్సాహంగా వెడుతున్నాయి. ఇలాంటి వాటి అభివృద్ధి విషయంలో ప్రోత్సాహం అందిస్తే మిగతా మండలాల వారు కూడా ఈ వంద శాతం లిట్రసీ వైపు చూడడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ విషయాన్ని రాష్ట్రం ఆలోచన చేయగలదని కోరుతున్నాను. మండలాల్లో ఎం.ఆర్.పి. పోస్టులు మరియు ఎం.ఎల్.ఒ. పోస్టులు వున్నాయి. ఈ రెండు పోస్టులలో ఒకరు నిరంతరం విద్యా కేంద్రాలు చూస్తున్నారు. ఇంకొకరు డి.పి.ఇ.ఒ. విద్యా విధానం చూస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్కసారి ఈ గ్రామాలకు పోవడం జరుగుతున్నందున ఈరెండు పోస్టులను ఒక విధానం పై తీసుకువస్తే ఇంకా మంచి జరుగుతుంది. ఇంకా ఎక్కువగా పని చేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి మండలాల్లో వున్న ఈ ఎం.ఎల్.ఒ. అదే విధంగా ఎం.ఆర్.పి. పోస్టులను మిళితం చేస్తే ఒక్కొక్కరు కొన్ని గ్రామ పంచాయతీలు తీసుకుని ఎక్కువగా పని చేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఇదంతా ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో 35 సంవత్సరాలకు పైబడిన వారు, అలాగే చాలా మంది డ్వాక్రా మహిళలు కానీ చదువురాని వాళ్లకు చదువు చెప్పడానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పారితోషికం ఆశించకుండా విద్యా వాలంటీర్లుగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నందున ఎక్కువ మందికి విద్య నేర్పించే అవకాశం వుంటుంది. అందుచేత ఇలాంటి వారికి కొంత వరకు పారితోషికం ప్రకటిస్తే ఇంకా సక్రమంగా పాల్గొనడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఈ విషయం పైన ముఖ్యమంత్రిగారు వెంటనే ఆలోచన చేయాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. పాపారావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చదువుల పండగలో భాగంగా విద్యా వ్యాప్తి కొరకు కార్యక్రమం తీసుకున్నారు. చాలా సంతోషం. మనం ప్రతీ దానికి 'అక్షర సంక్రాంతి అనో, చదువుల పండగ ' అనో పేర్లు పెట్టుకోవడమే గాకుండా స్కూల్ భవనాలు కానీ, టీచర్స్ కానీ, ఫర్నిచర్ కానీ, సైన్స్ లాబ్స్ కానీ ఇలా కావలసిన మౌళిక సదుపాయాలను చేపట్టాలి. కూలిపోయే దశలో వున్న స్కూల్స్ డి.ఇ.ఒ. కంట్రోల్‌లో కొన్ని, జిల్లా పరిషత్ కంట్రోల్‌లో కొన్ని వున్నాయి. స్కూల్ భవనాలకు సంబంధించిన విషయాలను టోటల్‌గా జిల్లా పరిషత్‌కు అప్పజెబితే వాటికి క్రొత్త భవనాలు కన్‌స్ట్రక్ట్ చేసే అవకాశం వుంటుంది. ఉదాహరణగా నా నియోజక వర్గంలో వేములవాడ టెంపుల్ టౌన్‌లో హైస్కూల్స్ నడుస్తున్నాయి. అవి పూర్తిగా కూలిపోయే దశలో వున్నాయి. 10వ క్లాస్ రూములు కూడా కూలిపోయే దశలో వున్నాయి. ఈ సంవత్సరర వర్షాలు లేనందున ఆ పరిస్థితి రాలేదు. విద్యా కమీషనర్‌గారిని కలిసినప్పుడు ఒక్క రూపాయి కూడా క్రొత్త భవనాలకు ఫండ్స్ లేవని చెప్పడం జరిగింది. ఒక వైపు కనీస వసతులు కల్పించకుండా విద్యావ్యాప్తి అంటున్నారు. 2004 సంవత్సరం వరకు బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలనేది చాలా మంది ఉద్దేశ్యమే. బాల కార్మికులకు కేరళ ప్రభుత్వం దాదాపు రూ. 1000 కోట్లకు పైన బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టారు. ఏ కారణాల వల్ల బాల కార్మికులు బైటకు వెళ్లి చిన్న వయస్సులో ఉద్యోగాలు చేయిస్తున్నారనే మౌళిక కారణం వున్నదో అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సపోర్ట్ అందించి వాళ్లను స్కూల్స్‌లో చేర్పిస్తే విజయవంతమవుతుంది తప్ప కేవలం ఏదో ఒక నినాదం పై వాళ్లను తీసుకువచ్చి చేర్చడం వలన ఇది విజయవంతం అయ్యే అవకాశం లేదు. అలాగే బ్రిడ్జ్ స్కూల్స్

పెట్టారు. మూడు సంవత్సరాలలో బ్రిడ్జ్ స్కూల్స్ క్లోజ్ చేస్తున్నారు. అలా గాకుండా కంటిన్యూస్ ప్రాసెస్‌గా బ్రిడ్జ్ స్కూల్స్ పెట్టాలి. ఎందుకంటే కార్మిక వాడల్లో ప్రతి సంవత్సరం పిల్లలు పుడుతూ వుంటారు కాబట్టి కంటిన్యుయస్ ప్రాసెస్‌లో బ్రిడ్జ్ స్కూల్స్ వుంటే క్రొత్త వాళ్లను చేర్చుకునే అవకాశం వుంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఇందాక అచ్చన్నాయుడుగారు చెప్పారు. లేబర్ చిన్న, చిన్న పాకలు వేసుకుని సైట్ పైన వుండి కూలిపని చేసుకుంటూ వాళ్ల పిల్లలను వంటరిగా వదలిపెట్టిన పరిస్థితులలో అక్కడ కూడా మొబైల్ స్కూల్స్‌లాగా పెట్టి టీచర్స్‌ను లోకల్‌గా అప్పాయింట్ చేసుకుని చదవు చెప్పే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అలాగే రిమోట్ ఏరియాలో కౌన్సిలింగ్ పెడితే ఎవరు పోలేని పరిస్థితిలో వున్న ప్రాంతాలలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ఆ ప్రాంతాలలో ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి చదివిన పిల్లలను విద్యా వాలంటీర్లలాగా పర్మనెంట్‌గా అప్పాయింట్ చేసుకుంటే స్థానికంగా వుండి చదువు చెప్పడానికి అవకాశం వుంటుంది. మనసు వుంటే మార్గం వుంటుందనే విధంగా ఈ కార్యక్రమం తీసుకున్నప్పుడు సంపూర్ణంగా వాటికి ఇకనీస వసతులు ప్రొవైడ్ చేయడానికి బడ్జెట్‌ను ప్రభుత్వం కల్పించినప్పుడు ఇది సక్సెస్‌పుల్ అవుతుంది. ముఖ్యమంత్రిగారు శాసన సభ్యులను ఇన్వాల్వ్ కమ్మంటారు. శాసన సభ్యులు ఏ గ్రామానికి వెళ్లినా మా దగ్గర స్కూలు లేదంటే మేము ఒక్క స్కూల్ కూడా మంజూరు చేసే పరిస్థితిలో లేము. కాబట్టి ఇలాంటి ఇకార్యక్రమాల్లో మమ్ములను ఇన్వాల్వ్ చేయాలనే విషయం దయచేసి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయాలి. ఏ గ్రామంలో స్కూల్ లేకున్నా , మౌళిక వసతులు లేకున్నా బాలికల పాఠశాలల్లో యూరినల్స్ లేకున్నా వాటిని మంజూరు చేయడానికి శాసన సభ్యులందరికి అవకాశం కల్పిస్తే విజయవంతం అవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.10

డాక్టర్ జి. ఉమ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు '' చదువుల పండగ'' అన్న కార్యక్రమం చేపట్టినందుకు ముందుగా వారిని అభినందిస్తున్నాను. సమాజాభివృద్ధిలో వున్న కొన్ని సోషల్ యిండికేటర్స్‌లో ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యత యిస్తున్నామో, అంతే ప్రాధాన్యత విద్యకు కూడా యివ్వవలసి వుంది. దీన్ని మనం గుర్తించడం జరిగింది. విజన్ 2020లో 2005 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాశ్యతను సాధించాలనేది లక్ష్యంగా పెట్టుకొని, మనం ఈనాడు ముందుకు పోతున్నాము. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల ప్రజల్లో ఒక అవగాహన వచ్చినప్పటికీ, ప్రజా ప్రతినిధులు, పెద్దలందరి నుండి తగిన మోటివేషన్, ఫోర్స్ వుంటేనే చక్కగా కొనసాగుతుంది. సమాజంలో విద్యకు వున్న ప్రాధాన్యతను గురించి ప్రతి నిరక్షరాశ్యుడికి తెలియజేయవలసిన బాధ్యత మనందరి మీద వుందని నేను భావిస్తున్నాను. మేము వెళ్లిన విదేశీ పర్యటనలో ప్రతి దేశంలో కూడా 99 శాతం వరకు అక్షరాశ్యత వున్నట్లుగా గుర్తించడం జరిగింది. అక్కడ రాజకీయంగా విద్యకు ప్రాధాన్యత యివ్వడమే కాకుండా తల్లిదండ్రులు కూడా తాము పేదరికంలో మగ్గుతున్నప్పటికీ తమ బిడ్డలను చదివించుకోవాలనే తపనతో ముందుకు దూసుకుపోతున్న స్ఫూర్తిని ఈనాడు మనం చూస్తున్నాము. మన రాష్ట్ర ప్రభుత్వం విద్యకు సంబంధించి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడమే కాకుండా టీచర్స్‌ను కూడా నియామకం చేస్తోంది. ప్రతి గ్రామంలో చదువు చెప్పడంకోసం వాలంటీర్స్‌గా ముందుకు వచ్చిన వారి సహకారంతో సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తూ ముందుకు పోవలసి వున్నది. ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ఎంత ప్రాధాన్యత యిస్తున్నామో, అదే ప్రాధాన్యతను కంటిన్యుయేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు కూడా యిస్తూ ముందుకు వెడితే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

కంప్యూటరైజేషన్ అనేది పాఠశాల స్థాయి నుండి అవసరం లేదనేది కొందరి ఆలోచన. కంప్యూటర్ రంగంలో మన రాష్ట్రంలో పెద్దల కంటే పిన్న వయస్కులు ఎంతో చక్కటి అవగాహనతో, ఆలోచనతో ముందుకు పోతున్నారు. అందుకని పాఠశాల స్థాయి నుండి కంప్యూటర్ విద్య అవసరం . చక్కటి అవగాహనతో, స్ఫూర్తితో సంపూర్ణ వఅక్షరాశ్యతను సాధిస్తూ మనం ముందుకు వెళ్లాలి.

ఈనాడు విద్యకు సంబంధించి డ్రాప్ ఆవుట్స్‌ను మనం ఎక్కువగా గమనిస్తున్నాము. ముఖ్యంగా బాలికలలో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా వుంటున్నారు. ఆ రకంగా డ్రాప్ అవుట్స్ లేకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై వుంది. పాఠశాలలు వున్న చోట్ల, టీచర్స్‌ను నియామకం చేసినప్పుడే కొన్ని యిండికేటర్స్‌ను పెట్టి ప్రతి పాఠశాల లిటరసీని సాధించడమే కాక, చుట్టుపక్కల వున్న హ్యాబిటేషన్స్‌లో వున్న నిరక్షరాశ్యులను కూడా అక్షరాశ్యులుగా తీర్చిదిద్దేందుకుగాను వారికి బాధ్యత యివ్వాలి. అదేవిధంగా విద్యాకమిటీలను, తల్లిదండ్రుల కమిటీలను అన్నింటినీ ఉపయోగించుకుంటూ ముందుకుపోతే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని యింకా ముందుకు తీసుకుపోవడం కోసం ప్రతి ఒక్కరి సహకారం వుంటే బాగుంటుందని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

•శ్రీ యం . బుద్ధప్రసాద్(అవనిగడ్డ): అధ్యక్షా, నిరక్షరాశ్యత అనేది దేశానికే కళంకం అని మహాత్మా గాంధీ చెప్పారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో వయోజన విద్యా కార్యక్రమాలను కూడా నిర్మాణ కార్యక్రమంలో భాగంగా తీసుకోవడం జరిగింది. స్వాతంత్ర్యానంతరం ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం అనే భావం ప్రజలలో రావడం వల్ల స్వచ్ఛంద కృషి తక్కువైన పరిస్థితి ఏర్పడింది. ఈనాడు మనకంటే వెనుక స్వాతంత్ర్యం సాధించిన దేశాలన్నీ అక్షరాశ్యతలో చాలా ముందున్నాయి. గౌరవ డెప్యూటీ స్పీకర్ గారి నాయకత్వంలో మేము విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు ఈ అంశాన్ని గమనించడం జరిగింది. మనకంటే అధిక జనాభా కలిగిన చైనా 84 శాతం అక్షరాశ్యతను సాధించింది. అదేవిధంగా మలేసియా, సింగపూర్ తదితర దేశాలు 90 శాతం వరకు అక్షరాశ్యతను సాధించిన పరిస్థితి వుంది. మన దేశం అక్షరాశ్యత విషయంలో ఇతర దేశాల కంటే వెనుకబడి వుండడం శోచనీయం . ఈ విషయంలో అందరూ దృష్టి సారించవలసిన అవసరం వుంది. ప్రత్యేకించి మా అవనిగడ్డ నియోజకవర్గంలో ఈనాడు అక్షరాశ్యత కార్యక్రమం ప్రభుత్వ సహాయంతో పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. మా నియోజకవర్గంలోని 10 గ్రామాలను సంపూర్ణ అక్షరాశ్యత గ్రామాలుగా జిల్లా కలెక్టర్ మీనా గారు ప్రకటించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ్యుడి అధ్యక్షతన నియోజకవర్గ కమిటీలను ఏర్పాటు చేసినప్పుడు మొట్టమొదట జిల్లాలో నియోజకవర్గ స్థాయిలో అక్షరాశ్యతా చైతన్య కార్యక్రమాన్ని అవనిగడ్డలో జరిపాము. మా నియోజకవర్గంలోని మూడు మండలాలలో అక్షరాశ్యతా చైతన్య కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. కేవలం ఈ కార్యక్రమాన్ని అధికారులకు మాత్రమే పరిమితం చేయకుండా, అన్ని రాజకీయ పార్టీల నాయకులను, ఉపాధ్యాయ ప్రతినిధులను , విద్యా కమిటీలను అందరినీ సమీకరించి బహిరంగంగా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రజల సహకారంతో విజయవంతం అయింది. దీన్ని ప్రజా ఉద్యమంగా మార్చవలసిన అవసరం వుంది. ప్రత్యేకించి అవనిగడ్డ నియోజకవర్గానికి సంబంధించినంతవరకు ఉద్యమ స్వరూపం కల్పించడం కోసం , దివి అక్షరోద్యమం పేరుతో కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో అవనిగడ్డ నియోజకవర్గాన్ని సంపూర్ణ అక్షరాశ్యత నియోజకవర్గంగా ప్రకటించాలనే భావంతో అందరం ముందుకు సాగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో కొన్ని ల్యాప్సెస్ వున్నాయి. ప్రతి మండలానికియంఆర్‌పిలను పదిమందిని పెట్టారు. వారి విధుల్లో అక్షరాశ్యత ఎక్కడా లేదు. ముఖ్యమంత్రిగారు దాన్ని దృష్టిలో వుంచుకొని , యంఆర్‌పిల విధుల్లో సంపూర్ణ అక్షరాశ్యత కార్యక్రమాన్ని కూడా చేర్చవలసిన అవసరం వుంది. యంయిఓలు, యంఇఓలు వున్నారు. యంఇఓలు లిటరసీ కార్యక్రమానికి సంబంధించి సహకరించని పరిస్థితి వుంది. యంఇఓలకు కూడా ఈ బాధ్యత అప్పగించవపలసిన అవసరం వుంది. సంపూర్ణ అక్షరాశ్యత సాధించిన గ్రామాలకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహకాలు యిచ్చి, అభివృద్ధి కార్యక్రమాల్లో వారికి అవకాశం లభించే విధంగా చర్య తీసుకుంటే ఈ కార్యక్రమం బాగా విజయవంతం అవుతుందని మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. మా నియోజకవర్గంలో పంచాయతీరాజ్ టీచర్స్ అసోసియేషన్, యుటియఫ్, రెండూ పోటీపడి సంపూర్ణ అక్షరాశ్యత కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నాయి. రాష్ట్రం అంతటా వున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకునే విధంగా చేస్తే బాగుంటుంది. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రధాన పాత్ర

• As asterisk before the name indicates confirmation by the Member.

వహిస్తున్నాయి. మా నియోజకవర్గంలో కోస్తాలో వున్న మత్స్యకారుల గ్రామం పాలకాయతిప్పను సంపూర్ణ అక్షరాశ్యత గ్రామంగా ప్రకటించడం జరిగింది. సిసిటియఫ్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రముఖ పాత్ర తీసుకొని సంపూర్ణ అక్షరాశ్యత కార్యక్రమంతో ముందుకు వచ్చారు. ఇందులో స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా చాలా ముఖ్యం . వారందరిని యిన్వాల్వ్ చేయాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ ఆర్ రవీంద్రనాథ రెడ్డి (అలంపూర్): అధ్యక్షా, యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ 1960 నాటికి పూర్తి కావలసి వున్నది. కానీ మనం మరొక 43 సంవత్సరాలు, అంటే 2005 సంవత్సరం నాటికి నూటికి నూరు శాతం అక్షరాశ్యతను సాధించాలని అనుకుంటున్నాము. 1960 నాటికి సాధించలేకపోవడం వల్ల , యిప్పుడు ఈ కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు జిల్లాలలో లిటరసీ రేట్ గురించి చెప్పారు. మహబూబ్నగర్ జిల్లాలో 48.53 శాతం లిటరసీ రేట్ వుంది. అంటే విద్యావిషయకంగా ఈ జిల్లా బాగా వెనుకబడి వుంది. ఈ శాతం యింత తక్కువగా వుండడానికిక కారణం ఎఫర్ట్స్ లేక కాదు. మహబూబ్నగర్ జిల్లా లేబర్ మైగ్రేట్ కావడం మొదటి కారణం . ముసలి తల్లిదండ్రులను, చిన్న పిల్లలను ఇళ్ల దగ్గర వదలి యువత వలసలు పోతున్నారు. పిల్లలు యిళ్ల దగ్గర ముసలి వారిని, గొడ్డు గోదా చూసుకుంటూ పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారు. అందువల్ల లిటరసీ రేట్ తగ్గింది. అంతే కాకుండా వలసలు పోతున్న వారు తమ వెంట పిల్లలను తీసుకువెళ్లడం వల్ల , వలస విధానంలో పాఠశాలలకు పంపకపోవడం వల్ల కూడా అక్షరాశ్యత శాతం తక్కువగా వుంది. మహబూబ్నగర్ జిల్లా లిటరసీ రేట్లో అన్ని జిల్లాల కంటే తక్కువగా వున్న విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. 2005 సంవత్సరం నాటికి ఈ జిల్లాలో మిగతా జిల్లాలతో సమానంగా లిటరసీ రేట్ను ఎలా పెంచాలనేది ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేసినప్పటికీ, చాలా చోట్ల టీచర్స్ను ఎపాయింట్ చేయకపోవడం వల్ల చదువుకునే వారి సంఖ్య తగ్గుతున్నది. ప్రైవేట్ స్కూల్స్తో గవర్నమెంట్ స్కూల్స్ పోటీపడలేకపోతున్నాయి. టీచర్స్ సరిగా శ్రద్ధ వహించడం లేదు. పాఠశాలల్లో స్వీపర్స్కు గత 16 నెలలుగా జీతాలు లేకపోవడం వల్ల ఆపని చాలా స్కూల్స్లో పిల్లలే చేస్తున్నారు. స్వీపర్స్కు జనరల్ ఫండ్ నుండి జీతాలు యివ్వకూడదనే నిబంధన పెట్టారు. స్వీపర్స్కు నెలకు రు.450, రు.500 వరకు జీతాలు వుంటాయి. వారు జీతాలు లేకుండా ఎలా పని చేయగలరో ఆలోచన చేయండి. ఓవైసి గారు మాట్లాడుతూ లిటరేట్ స్టేట్ నుండి ఎడ్యుకేటెడ్ స్టేట్కు ఎదగాలని చెప్పారు. మన రాష్ట్రంలో ఎడ్యుకేటెడ్ స్టేట్ నుండి లిటరేట్ స్టేట్కు మారే ప్రమాదం వుంది. లైబ్రరీస్ను మనం మర్చిపోతున్నాము. గ్రామాలలో లైబ్రరీస్ వున్న చోట కూడా పుస్తకాలు, పేపర్లు రావడం లేదు. రానురాను లైబ్రరీల సంఖ్య కూడా తగ్గుతోంది. బుక్ రీడింగ్ హ్యాబిట్ లేకపోతే క్రమేణా లిటరేట్ స్థాయికి పడిపోయే ప్రమాదం వుంది. ఆడియో, వీడియో టేప్స్ ద్వారా వింటూ, చూస్తూ ప్రజలు రీడింగ్ హ్యాబిట్ను మరచిపోతున్నారు. వీరంతా ఎడ్యుకేటెడ్ యిల్లిటరేట్స్గా మారే అవకాశం వుంది. అందువల్ల బుక్ రీడింగ్ హ్యాబిట్ను ప్రోత్సహించవలసిన అవసరం వుంది. లైబ్రరీస్ పట్ల శ్రద్ధ వహించవలసిన అవసరం వుంది. ప్రతి గ్రామంలో లైబ్రరీస్ను ఏర్పాటు చేస్తేనే బుక్ రీడింగ్ అలవాటవుతుంది.

మ.1.20

ముఖ్యంగా టీచర్స్ ఎక్కడో బయట నుండి వచ్చి స్కూల్స్లో చదువుచెబుతున్నారు. మండల్ హెడ్ క్వార్టర్స్కు కూడా దూర ప్రాంతాల నుండే వస్తున్నారు. బస్ టైమింగ్స్ ప్రకారం వారి రాకపోకలు వుంటున్నాయి. అందువల్ల చక్కగా చదువు చెప్పలేకపోతున్నారు. విద్యార్థులకు కూడా చదువు రావడం లేదు. అందువల్ల కూడా గ్రామీణులలో విద్య పట్ల శ్రద్ధ తగ్గుతున్నది. అంతే కాకుండా ఎడ్యుకేషన్ వైల్ ప్లేయింగ్ అనేది వుంటే బాగుంటుంది. పిల్లలు ఆడుతూ, పాడుతూ చదువుకుంటే చదువు కూడా చక్కగా అబ్బుతుంది. కానీ చాలా స్కూల్స్కు ప్లే గ్రౌండ్ వుండదు. పిఇటి వుండరు. రోజుకు ఐదు గంటల సేపు విద్యార్థులను కూర్చోబెట్టి వారి బుర్రల్లో చదువు కూరుతే సరిపోదు. పిల్లలు ఆడుతూ పాడుతూ ఈజీగా చదువుకోగలుగుతారు. ఈమధ్య కాలంలో ప్రభుత్వం లేబర్ స్కూల్స్ను ఏర్పాటు చేసింది. వీరిని తెచ్చి హాస్టల్స్లో జాయిన్ చేస్తున్నారు. వీరిని హాస్టల్స్లో జాయిన్ చేయడం వల్ల జెన్యూయిన్గా చదువుకోవాలన్న పిల్లలకు సీట్స్ దొరక్కపోవడం వల్ల రేషనలైజేషన్ విధానం పెట్టారు.

రెగ్యులరైజేషన్, రేషనలైజేషన్ పేరుతో హాస్టల్స్‌లో సీట్స్‌ను 100కు , 120కి కుదించారు. డిమాండ్ వున్న చోట తగిన సీట్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు స్కూల్స్‌లో జాయిన్ కాకుండా ఇంటికి పోతున్నారు. డిమాండ్‌కు తగినట్లుగా సీట్స్ పెంచుతే విద్యార్థులు చదువుకునే అవకాశం వుంటుంది. ఆడపిల్లలకు కూడా అవకాశం లభిస్తుంది. చైల్డ్ లేబర్‌కు ప్రత్యేకంగా హాస్టల్స్ ఏర్పాటు చేయండి. బ్రిడ్జ్ స్కూల్స్ పెడుతున్నారు. ఏ గైడ్‌లైన్స్ ప్రకారం, ఏ పేరామీటర్స్ ప్రకారం వీటిని ఏర్పాటు చేశారు? కొన్ని మండలాల్లో లిటరసీ చాలా తక్కువగా వుంది. కానీ బ్రిడ్జ్ స్కూల్స్‌ను ఇటువంటి చోట పెట్టవలసి వుండగా, లిటరసీ ఎక్కువగా వున్న చోట పెడుతున్నారు. అందువల్ల లిటరసీ తక్కువగా వున్న చోట బ్రిడ్జ్ స్కూల్స్ పెట్టే ప్రయత్నం చేయండి. పొలిటికల్ ప్రెజర్ వల్ల కాకుండా నిజంగా అవసరం వున్న చోట పెట్టండి. కేంద్రప్రభుత్వం '' సర్వ శిక్షా అభ్యయన్'' అనే చక్కటి ప్రోగ్రామ్ తెచ్చింది. దాన్ని సమర్థవంతంగా వాడుకొని, ప్రైమరీ అండ్ మిడిల్ స్కూల్స్‌లో యిన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇతర సదుపాయాలు డెవలప్ చేసుకుంటే బాగుంటుంది. తద్వారా 2005 సంవత్సరం నాటికి నూటికి నూరు శాతం యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధించడానికి అవకాశం వుంటుంది. గ్రామాలలో యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. జి. శివరామరెడ్డి: అధ్యక్షా, సంపూర్ణ అక్షరాశ్యత పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించడం అభినందించ దగిన విషయం . ఈ ప్రత్యేక శ్రద్ధ అనేది కేవలం అసెంబ్లీకి పరిమితం కావడం అనేది చాలా దురదృష్టకరం . ఇప్పటికే చాలా గ్రామాలలో స్కూల్ బిల్డింగ్స్ లేక చెట్ల క్రిందనో, పడిపోతున్న గోడల మధ్యనో కూర్చొని చదువుకునే పరిస్థితులు వున్నాయి. ఈ శ్రద్ధను డబ్బు ఎలాట్ చేయడంలో కూడా చూపించి, స్కూల్ బిల్డింగ్స్ కట్టించవలసిన అవసరం వున్నది. టీచర్స్‌ను చాలా వరకు ఎపాయింట్ చేసినప్పటికీ యింకా గ్రామాల్లో వేకెన్సీస్ ఎక్కువగానే వున్నాయి. ఈ వాస్తవాన్ని ప్రభుత్వం గమనించి తప్పకుండా టీచర్స్‌ను అపాయింట్ చేయవలసిన అవసరం వుంది. పదవ తరగతి వరకు మాత్రమే నిర్బంధ ప్రాథమిక విద్య కాకుండా, దీన్ని ఇంటర్‌మీడియేట్ వరకు పొడిగించి, యింటర్‌మీడియేట్ వరకు ప్రభుత్వం తరఫున కనీస వసతులు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే కాలేజెస్ కూడా వారికొరకు ఏర్పాటు చేయాలి. ప్రతి మండలంలో బాలకల కొరకు జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేస్తే , వారు విద్యా విషయికంగా ముందుకు వచ్చే పరిస్థితి వుంటుందనే విషయం సభా ముఖంగా తెలియజేస్తున్నాను. ప్రతి తల్లిదండ్రికి తమ పిల్లలకు పైకి తేవాలనే వుద్దేశం వుంటుంది. వారికి వున్న ఆర్థిక యిబ్బందుల కారణంగా, తగిన సౌకర్యాలు లేని కారణంగా వారు పిల్లలను స్కూల్స్‌కు పంపలేక పోతున్నారు. పై చదువులు చదివించలేకపోతున్నారు. ఈ వాస్తవాలు మనందరికి తెలుసు. ప్రతి మండలంలో ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి ప్రతి బాలుడు, బాలిక అందులో చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ప్రైవేట్ స్కూల్స్‌లో విద్యా బోధన పట్ల టీచర్స్ చూపుతున్న శ్రద్ధ గవర్నమెంట్ స్కూల్స్ లోని టీచర్స్ చూపడం లేదనే వాస్తవం మనం తెలుసుకోవాలి. ప్రైవేట్ స్కూల్స్‌లో కల్పిస్తున్న కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఇతర వసతులు , గవర్నమెంట్ స్కూల్స్‌లో కూడా కల్పించవలసిందిగా కోరుతున్నాను. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యా విషయకంగా పైకి వచ్చే విధంగా , వారు బాగుపడే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి): అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి త50 సంవత్సరాలు గడచినా మన దేశంలో కానీయండి, మన రాష్ట్రంలో కానీయండి సంపూర్ణ అక్షరాశ్యతను సాధించలేకపోయినాము. కారణాలు ఏవయినా, మొట్టమొదట పరిపాలించిన ప్రభుత్వాలు బహుశా సరియగు విధానాలను అవలంబించని కారణంగా , మనం ప్రాథమిక విద్య పట్ల సరియగు దృష్టిని సారించనందువల్ల తీవ్రంగా నష్టపోయాము. ఎక్కడైతే అక్షరాశ్యత వుంటుందో అక్కడి సమాదం కాని, పౌరులు కాని బాగుపడడం జరుగుతుంది. మన రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాశ్యతను సాధించడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయి. ఇదివరలో ప్రభుత్వం చేపట్టిన ట''చదువుకుందాం –

రా'', '' అక్షర సంక్రాంతి'' కార్యక్రమాలు విజయవంతం అయినాయి. అక్షరాశ్యతను ఒక ఉద్యమంగా ముందుకు తీసుకుపోవడం వల్ల 44.9 శాతం వున్న అక్షరాశ్యత పది సంవత్సరాల కాలంలో 61.11 శాతానికి పెంచగలిగాము. దీనితో మనం చంకలు గుద్దుకోవడం లేదు. ఇందులోని లోటుపాట్లను సరిదిద్ది దీన్ని ప్రజా ఉద్యమంగా , రాజకీయేతర సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్లవలసిన పరిస్థితి వుంది. రాజకీయాలకు తావు లేకుండా వున్న నిధుల లభ్యతను బట్టి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేసుకుంటూ ముందుకు పోవాలి. మిత్రులు ఓవైసి మాట్లాడుతూ లిటరసీకి, ఎడ్యుకేషన్‌కు వున్న తేడా చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు అక్షరాశ్యతను ప్రధానాంశంగా తీసుకున్న విషయం గమనంలోకి తీసుకోవాలి. శాసనసభ్యులందరం ఈ మధ్య విదేశాల్లో పర్యటించినప్పుడు వారు ఒకే విషయం చెప్పారు. థాయిలాండ్, మలేసియా, కొరియా వారు ఒకే అంశం చెప్పారు. చదవడం , వ్రాయడం నేర్చుకొన్న వారు విద్యావంతులు అవుతారు. వారు తమ హక్కులను తాము తెలుసుకుంటారు అనేది ప్రాథమిక వుద్దేశం . అక్షరాశ్యత వుద్దేశం అదేనని వారు స్పష్టం చేశారు. మన దేశంలో కూడా సంపూర్ణ అక్షరాశ్యత వచ్చిన నాడు రాజకీయ రంగం మారుతుంది. సామాన్యునికి తెలివితేటలు వచ్చిన నాడు , రాజకీయ నాయకులు కానీయండి, అధికారులు కానీయండి వారిని మోసం చేయలేరు. అటువంటి సంపూర్ణ అక్షరాశ్యత వచ్చిన రోజు మన రాష్ట్రం కానీయండి, మన దేశం కానీయండి బాగుపడతుంది. అధ్యక్షా, చిన్న ఎగ్జాంపుల్.

మ.1.30

మా ఊరు రాజమండ్రిలో 2500 మహిళా గ్రూప్సు ఏర్పడ్డాయి. రెండు సంవత్సరాల క్రితం ఈ గ్రూప్సు పెట్టినపుడు 30 వేల సభ్యులుండగా అందులో 8 వేల మంది మాత్రమే అక్షరాస్యులుగా ఉండేవారు. నగర ప్రాంతమైనప్పటికీ 8వేల మంది అక్షరాస్యులుండేవారు. తర్వాత అక్షర సంక్రాంతి ఉద్యమంలో స్వచ్ఛందంగా చదువుకున్నారు. అలా చదువుకుని 22 వేల మంది అక్షరాస్యత సాధించారు. కేవలం రెండు సంవత్సరాల స్వల్పకాలంలో 30 వేల మందిలో 8 వేలుండే అక్షరాస్యులు 22 వేలకు పెరిగి, అక్షరాస్యత సాధించారు. వారిలో పట్టుదల వచ్చింది. తమ బిడ్డలను చదివించుకోవాలని, బాల కార్మికులను చేయకుండా, బడికి పంపించాలనే ఆలోచన వచ్చింది. ఇది ప్రజా ఉద్యమం.

గౌరవసభ్యులు జన్మభూమి సభలలో గాని దీనికి సరైన ప్రోత్సాహం ఇచ్చే విధంగా రాజకీయాలకు అతీతంగా ఎంకరేజ్ చేయగలిగితే ఈ ఉద్యమంలో భాగస్వాములవుతారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాకమిటీలను ఏర్పాటు చేశాక సత్ఫలితాలు వస్తున్నాయి. పిల్లలను బడిలో చేర్చడంలో గాని, ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు చెప్పడంలో గాని శ్రద్ధ తీసుకున్నందు వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి. గతంలో పాఠశాలల భవనాలు లోపభూయిష్టంగా ఉండేవి. ఈ కమిటీల పర్యవేక్షణ వచ్చేక భవన నిర్మాణాలలో గణనీయమైన మార్పు వచ్చింది. ఒక కిలోమీటరు పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల అని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కూడా ఈరోజు చక్కగా అమలు జరుగుతోంది. Right place for the child is the school. అనే కాన్‌సెప్ట్ డెవలప్ చేసుకుని ముందుకు పోతున్నాం.

భారతదేశంలో అధికంగా మన రాష్ట్ర ప్రభుత్వం అక్షరాస్యతను సాధించడానికి తీసుకున్న చర్యలను మరొకసారి అభినందిస్తూ, మనందరం శాసనసభ్యులం, ప్రజాప్రతినిధులం ఇక్కడున్నాం. పార్టీలను, నాయకులను విమర్శించుకోడానికి మనం టైము వేస్టు చేస్తున్నాము గాని, సామాజిక రుగ్మతల మీద చొరవ తీసుకుని అక్కడున్న లోపాలను సరిదిద్దడానికి ప్రయత్నం ఎక్కువ మంది చేయడం లేదు. కొంతమంది చేయగలుగుతున్నారు. కొంతమంది కేవలం రాజకీయాలకు సమయం వెచ్చిస్తున్నారు తప్ప సామాజిక రుగ్మతల పరిష్కారానికి మాత్రం కృషి చేయడం లేదు.

నేను మనవి చేసేది, మన రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా ముందుకు వెళ్లాలంటే, 2005 నాటికి మేగ్జిమం అక్షరాస్యత సాధించడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకున్న ఈ 'చదువుల పండగ 'ని విజయవంతం చేద్దాం.

ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేసేది, పై చదువుల కంటే కూడా ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉందని. హయ్యర్ ఎడ్యుకేషను తర్వాత చూసుకోవచ్చు. ముందు ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఎడ్యుకేషను, వాటికి భవనాల నిర్మాణం, ఎన్విరాన్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్‌కు ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉంది. ఇందుకు నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉంది. ఇంకా క్లాస్ రూముల నిర్మాణానికి ప్రభుత్వం చొరవ చూపించాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ, మనందరం ఇందులో భాగస్వాములం అవుదాం. అలా భాగస్వాములు కావాలని అందరినీ కోరుతున్నాను. ప్రాథమిక విద్యకు సంబంధించి ప్రభుత్వ నిధులతో బాటు మనందరం సహాయం చేయాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా నేను మనవి చేసేది, ఇందు నిమిత్తం ఒక నిధిని ఏర్పాటు చేయండి. రాష్ట్రంలోని వ్యక్తులు గాని, పరిశ్రమలు, సంస్థలు గాని ఈ ప్రాథమిక విద్యకు నిధులు వెచ్చించడానికి ఒక సంస్థను ఏర్పాటు చేయండి. నాకు సంబంధించి వ్యక్తిగతంగా ఒక నెల జీతాన్ని, అన్ని పెర్క్స్‌తో సహా విరాళం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- స్పీకర్ సర్, జంటనగరాల స్కూళ్లకు రూ.5 కోట్లు రిలీజు చేయడం జరిగింది. విజయరామారావు గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు హైదరాబాదులో వివిధ స్కూల్సు విజిట్ చేశారని అన్నారు. నేను కోరేది, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఫుల్‌ఫ్లెడ్జెడ్‌గా ఉన్న ఒక్క స్కూలు పేరును ముఖ్యమంత్రిగారు విజిట్ చేసినది చెప్పండి. ఇప్పటికి రూ.5 కోట్లు రిలీజు చేయడం జరిగింది. ఈ ఇచ్చిన డబ్బు ఎక్కడెక్కడ ఖర్చు చేశారు?

స్కూల్సు పరిస్థితి చెబుతాను. ఉర్దూ స్కూల్సు గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. Urdu schools are in sorry state of affars. ఈ రకమైన పరిస్థితి ఉర్దూ స్కూల్సులో ఉంది. ఈ మధ్యకాలంలో గత ఒక నెల రోజులుగా నేను 15-20 స్కూల్సు విజిట్ చేశాను. వాటిని గురించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. పత్రికలలో కూడా రావడం జరిగింది. "Naidu's vision is only television, no power" అని చెబుతున్నారు. కొన్ని స్కూల్సు పరిస్థితి ఏ విధంగా వుందంటే, వారు రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి చెబుతున్నారు, నేను హైదరాబాదు గురించి చెబుతున్నాను. ఇందాక అసదుద్దీన్ గారు చెప్పారు.

ہمارے دوست اسد الدین اویسی صاحب نے ایک شعر کہا ہے کہ میرے یار کا جنازہ بڑی دھوم سے نکلے گا

నేను తమరిద్వారా కోరేది, కొన్ని స్కూల్సు పరిస్థితి, residents scare about school children చాలా అధ్వాన్నమైన పరిస్థితులలో స్కూల్సు ఉన్నాయి. కొన్ని స్కూల్సు చింత చెట్ల కింద నడిపించబడుతున్నాయి. విజయరామారావు గారు చెప్పారు. హైదరాబాదు సిటీలోనే ఈ పరిస్థితి ఉంటే, రాష్ట్రంలో ఉన్న మారుమూల గ్రామాలలో పరిస్థితి ఇంక ఏ విధంగా వుంటుంది? ఇప్పటికే చాలా స్కూళ్ల పరిస్థితి, బిల్డింగ్సు ఎప్పుడు పడిపోతాయో అన్న ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నాయి. కొన్ని స్కూల్సును విజిట్ చేసినపుడు వర్షాకాలంలో వర్షాలు వస్తే సెలవలు ఇస్తున్నట్లు గమనించాం. వర్షం వస్తే అక్కడ మోకాళ్ల లోతు నీళ్లు వచ్చే పరిస్థితులున్నాయి. Eradication of illiteracy అని మీరు చెబుతున్నారు. ఏ రకంగా ఇరాడికేట్ చేస్తారు? ఉన్న ఇల్లిటరసీని ఇరాడికేట్ చేయడానికి రూ.150 కోట్లు ఇప్పటికే వెచ్చించడం జరిగింది.

తమరిద్వారా నేను కోరేది, మీరు దయచేసి ఆలోచించండి, ఈ జంట నగరాలలో ఉన్న స్కూల్సు అన్నీ కూడా ఫుల్ ఫ్లెజ్డ్‌గా ఫంక్షన్ చేయడానికి అక్కడ కావలసిన టీచర్సును, ఇన్‌ఫ్రాస్ట్రక్చరును ప్రొవైడ్ చేయడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు? రూ.5 కోట్లు రిలీజు చేశారు ముఖ్యమంత్రి గారంటున్నారు, నేను కాదనడం లేదు. ఎక్కడెక్కడ ఖర్చు చేశారని అడుగుతున్నాను. స్కూల్సుకు ఖర్చు చేశారా? ఆ స్టేట్‌మెంటు గానీ సర్క్యులేట్ చేస్తారా? టేబిల్ మీద పెడతారా? మా ఉద్దేశం అందరి కాన్సెప్ట్ ఒకటే. ఉన్న ఇల్లిటరసీని దూరం చేయడానికని. తెలుగుదేశం పార్టీ వారు ఇల్లిటరసీని ఇరాడికేట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు,

కాంగ్రెసు వారు ఎవాయిడ్ చేస్తున్నారని చెప్పడం సమంజసం కాదు. ఇది అందరికీ సంబంధించింది. Everybody is concerned about this.

నేను తమరిద్వారా కోరేది, ఈయొక్క ఎడ్యుకేషన్ పాలసీకి సంబంధించి మీరు రిలీజు చేస్తున్న డబ్బు మిస్‌యూజ్ అవుతోంది. రూ.5 కోట్లు ఇచ్చారని చెబుతున్నారు. ఏ పర్పస్‌కి ఇచ్చారో దానికి ఉపయోగపడలేదు. దీన్ని గురించి ఆలోచించాలి. రూ.150 కోట్లు మళ్లీ రిలీజు చేయబోతున్నారు. దీనిలో ఏ ఉద్దేశంతో రిలీజు చేస్తున్నారో ఆ పర్పస్ సరిగ్గా వినియోగించుకోలేకపోతే ఆ డబ్బు మిస్‌యూజ్ అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి హైదరాబాదులో సిటీలో ఉన్న ఉర్దూ స్కూల్సు, ఇతర స్కూల్సు అన్నింటికీ కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు మీరు ప్రొవైడ్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ . 1 . 40

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని రెండు విషయాలు స్పెసిఫిక్‌గా క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను . స్కూల్స్ ప్రారంభం అయి ఒక నెల అయినా ఇంతవరకు టెక్స్ట్ బుక్స్ అన్ని పాఠశాల విద్యార్థులకు అందలేదు . ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌కు కూడా అందని పరిస్థితి ఉంది . నా రిక్వెస్ట్ ఏమిటంటే ముఖ్యమంత్రిగారు పాఠ్యపుస్తకాలు ఎప్పటిలోగా అందించడానికి చర్యలు తీసుకుంటారు ? టీచర్లు వారు పనిచేసే గ్రామాలలోనే ఉండాలని ఆదేశాలు ఇచ్చారు . మేము కూడా దీనిని అంగీకరిస్తాము . టీచర్లు మాకు అక్కడ ఉండడానికి అవకాశం లేదని అంటున్నారు . దీనికి సంబంధించి మీ దగ్గర ఏదయినా యాక్షన్ ప్లాన్ ఉందా ? సంవత్సరం, లేక రెండు సంవత్సరాల లోపు వారికి ఉండడానికి ఇండ్లు లేక గవర్నమెంట్ క్వార్టర్లు కట్టించి ఇచ్చే విధానం ఉందా ? మూడవది గత సంవత్సరం ముఖ్య మంత్రిగారు ఒక పాలసీ స్టేట్‌మెంటు ఇచ్చారు . కడియం శ్రీహరి గారు ఉన్నప్పుడు నా కానిస్టిట్యుయెన్సీలో హైస్కూలు ఇచ్చారు గానీ టీచరు పోస్టులు ఇవ్వలేదు . అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు ఇచ్చారు . పోయినసారి అక్షర సంక్రాంతి అన్నారు . ఇప్పుడు చదువుల పండుగ అంటున్నారు . సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి మా సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేస్తున్నాను .

SRI AKBARUDDIN OWAISI:

جناب اکبرالدین اویسی - چیف منسٹر صاحب نے تعلیمی درس دینے کا پروگرام منعقد کرنے کا جو اعلان کئے ہیں میں اس کا خیر مقدم کرتا ہوں لیکن اس کے ساتھ ساتھ چند باتیں آپ کے ذریعہ حکومت کے سامنے رکھنا چاہتا ہوں- سب سے زیادہ تعلیمی پسماندگی مسلمانوں میں ہے -اس بیان میں یہ بھی کہا گیا کہ تعلیم کے ساتھ ساتھ child labour کو بھی ختم کردیا جائیگا- اور یہ بھی کہا گیا کہ ریاست میں 2005 تک مکمل خواندگی کی جائیگی - لیکن یہ دونوں چیزیں ایک ساتھ دور نہیں کی جاسکتیں - آپ کا ارادہ تو اچھا ہے بات بھی اچھی ہے مکمل خواندگی 2005 تک لانا چاہتے ہیں- معصوم لڑکے جو کام کرنے پر مجبور ہوتے ہیں اس کی کیا وجوہات ہیں اس کو معلوم کرنا چاہیے- بچے درمیان میں کیوں تعلیم کو ترک کرتے ہیں اس کی صرف ایک وجہہ ہے کہ پرانے شہر میں معاشی پسماندگی کی وجہہ سے غریب لوگ اپنے لڑکوں کو کام کرانے پر مجبور ہوتے ہیں- مثال کے طور پر پرانے شہر کا ایک آدمی ویلڈنگ کا کام کرکے صرف 50روپیے کماتا ہے اگر اس کے 4لڑکے کام کریں تو وہ ایک دن میں 200 روپیے کماتے ہیں- وہ اپنے گھر میں ایک بتی جلاتے ہیں تو اس کے گھر کا لائٹ کا بل 500 روپیے آتا ہے وہ کہاں سے دے سکے گا- وہ لوگ مجبور و لاچار ہیں اس لئے وہ معصوم بچوں سے کام کروارہے ہیں- میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ سرکاری مدارس کے VII class کا نتیجہ صدفیصد ہوتا ہے لیکن اس کے برخلاف Xth class کا نتیجہ صرف 36% نکلتا ہے-

.. what is the reason and why is it the results in government schools are very poor? One more thing..

چیف منسٹر صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ 50 برس پہلے ہمارے بزرگوں نے مدرسہ عالیہ میں پڑھے، مدرسہ محبوبیہ میں پڑھے اس وقت سرکاری مدارس کا تعلیم معیار بہت اچھا تھا- لیکن آج حکومت کی نااہلی اور کمزوری کی وجہہ سے سرکاری مدارس کا معیار تعلیم گر گیا ہے - لوگ مجبوراً خانگی مدرسوں میں اپنے بچوں کو تعلیم دلوا رہے ہیں- یہ بات میں کہوں تو غلط نہ ہوگی کہ اس ایوان کے جتنے بھی اراکین ہیں انکے کے 99% بچے خانگی مدارس میں تعلیم حاصل کر رہے ہیں جس وقت سارے اراکین اسمبلی کے بچے سرکاری مدارس میں تعلیم حاصل کریں گے تب ہی ہم جشن تعلیم منائینگے- سرکاری مدارس کا معیار تعلیم بہتر نہیں ہے - میں چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ ان ٹیچرس کو incentive دیا جائے جن مدارس میں ٹیچرس لڑکوں کو اچھا پڑھا کر وہاں کا نتیجہ اچھا نکالتے ہیں -

As an encouragement, incentive should be declared to the teachers. When are you going to admit the school dropped students again in schools who are working for their survival? ..

ان لڑکوں کو incentive دیا جائے جو child labour چھوڑ کر تعلیم حاصل کرنے کیلئے مدرسوں میں داخلہ لے رہے ہیں -

چیف منسٹر صاحب نے اسی ایوان میں دومرتبہ اعلان کیا تھا کہ شہر حیدرآباد میں صرف ایک قلی قطب شاہ اردو اقامتی مدرسہ ہے انھوں نے یہ بھی اعلان کیا تھا کہ اس مدرسہ کیلئے فوری زمین دے دی جائیگی اور فنڈس بھی جاری کر دیا جائیگا لیکن افسوس ہے کہ آج تک بھی اس مدرسہ کیلئے نہ ہی زمین دی گئی اور نہ ہی فنڈ جاری کیا گیا- اب یہ قلی قطب شاہ اردو اقامتی مدرسہ بند ہونے کے قریب ہے- کونلہ عالی جاہ میں ایک زنانی مدرسہ ہے جو دو سال پہلے گر چکا تھا ہم لوگ عوامی نمائندے ہیں اس مدرسہ کی تعمیر کیلئے حکومت سے کئی بار نمائندگی کر چکے ہیں- عوام یہ سمجھتی ہے کہ ایم ایل اے کے ہاتھ میں ہر چیز ہے ایم ایل اے کے ہاتھ میں مدرسہ کی تعمیر بھی ہے-

We are the public representatives. As we are representing the government, it is the job of the government to fullfil our representations. But, unfortunately, in spite of repeated representations, nothing is done till now. ..

مسلسل دو سال سے میں چیف منسٹر صاحب سے درخواست کرتے ہوئے آرہا ہوں کہ وہ قلی قطب شاہ اردو اقامتی مدرسہ کا معائنہ کریں لیکن وہ آج تک بھی اس مدرسہ کا دورہ نہیں کئے ہیں- Diet institute جو ٹیچرس کو ٹریننگ دینے کا ادارہ ہے وہ ٹریڈمیٹ میں واقع ہے اس ادارہ کو پرانے شہر کے ممتاز کالج میں منتقل کیا جائے تو بہتر ہوگا- حیدرآباد پبلک اسکول جو بیگم پیٹھ میں واقع ہے اس مدرس، میں میں اور میرے بھائی تعلیم حاصل کر چکے ہیں اس کے علاوہ خود مسٹر پی اشوک گجپتی راجو صاحب بھی اس مدرسہ میں تعلیم حاصل کر چکے ہیں - اس مدرسہ میں بہت زمانے کے بعد ایک اچھے پرنسپل صاحب آئے تھے لیکن حیدرآباد پبلک اسکول کی گورننگ باڈی نے انھیں نکال دیا ہے -

standard of education is falling down day to day. I request the Hon'ble Chief Minister to please interfere in this connection. Before concluding, I would like ask the Hon'ble Chief Minister one thing

آج ہمارے حیدرآباد میں ایک بھی اچھا اسکول نہیں ہے- شہر حیدرآباد میں صرف ایک Business Management College تو اچھا ہے لیکن افسوس ہے کہ ایک اچھا اسکول نہیں ہے -نظام کے زمانے میں مدرسہ عالیہ، نظام کالج اور محبوبیہ کالج کے علاوہ عثمانیہ یونیورسٹی تھی جہاں کا معیار تعلیم بہت ہی اچھا تھا- اب ہم تعلیمی میدان میں 50 برس پیچھے ہو چکے ہیں- جشن تعلیم اس وقت ہی منائینگے جب سرکاری مدارس کا معیار تعلیم اچھا ہوگا یہ اسی وقت ہی ہو سکتا ہے جب اس ایوان کے سارے اراکین کے بچے سرکاری مدارس میں تعلیم حاصل کرینگے-

that you are trying to attract the foreign direct investments and you have developed the hi-tech city. Fine, it is very good. But, don't you provide better educational environment in Hyderabad? How can the foreign investors admit their children here when there are no proper schools when they come here with

their investments? Is there single good educational institution in the city of Hyderabad in which the investors can admit their children?

శ్రీమతి జె పుష్పలీల : అధ్యక్షా, (అంతరాయం) మీవాళ్లు ఎక్కువ మాట్లాడారు . మేము కూడా మాట్లాడే అవకాశం మాకు కల్పించరా ? ఏ కార్యక్రమం చేసినా, ఏది చేసినా, ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగానే మంచి సలహాలు సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ స్టేట్‌మెంట్ గానీ చదువుల పండుగ గాని గురించి మాట్లాడుతూ చాలా మంది చాలా అభిప్రాయాలు చెప్పారు . మేమంతా వింటూ వున్నాము . రంగారెడ్డి జిల్లాలో జిల్లా పరంగా చూచినా, గతంలో చూచినా గతంలో చేసిన పొరపాట్ల వలన ఎప్పుడూ కూడా అధికారంలో వున్నవారు చదువు గురించి మాట్లాడిన సందర్భం లేదు . చదువు ప్రాధాన్యత గురించి చెప్పడానికి కూడా భయపడ్డారు . ఎక్కడ అందరూ చదువుకుని విద్యావంతులై వారి అధికారాలకు భంగం కలిగిస్తారో అనే భయంతో ఏనాడు ప్రభుత్వాలు దృష్టిపెట్టి చదువు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు .

మ.1.50

మరి మా గవర్నమెంట్ వచ్చిన తరువాత, చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత ఈ రోజు అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి, మమ్మల్ని, ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలలోని వారిని కాని, మహిళలను కాని, అక్షరాస్యతతో ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో ఒక మంచి కార్యక్రమాన్ని పెడితే, ఈ రోజు అక్షర సంక్రాంతి కార్యక్రమం కాని, చదువుల పండుగ కార్యక్రమం కాని పెడితే, దానిని ఎద్దేవా చేయాలని చూస్తున్నారు తప్ప మరొకటి కాదు. నేను వారిని అడుగుతున్నాను, గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ఈ రోజు వారు ఏదైనా స్కూల్‌ను చూసారా అని ముఖ్యమంత్రి గారిని నిలదీసి అడుగుతున్నారు.

ఇంత వరకు చరిత్రలో చూస్తే, వీధి వీధినా, గ్రామ గ్రామానా తిరిగి, జన్మభూమిలో ఒక బాల కార్మికుని ప్రక్కన కూర్చోబెట్టుకుని మాట్లాడిన ముఖ్యమంత్రి ఎవరైనా వున్నారా అని అడుగుతున్నాను. వారి పరిస్థితుల గురించి అడిగి, మీరు పేదరికంలో వుండి బాధపడుతున్నారు, మీరు చదివించుకోలేకపోతే, రెసెడెన్షియల్ హాస్టల్స్‌లో వేద్దామని స్వయంగా చెప్పిన ముఖ్యమంత్రి మీ కాలంలో ఎవరైనా వున్నారా అని అడుగుతున్నాను. అలాగే వారు స్కూల్స్ గురించి మాట్లాడుతున్నారు. ఒవైసీ గారు కాని, వారి సోదరులు కాని మాట్లాడింది మేము చూసాము. నిజాం కాలంలో మంచి స్కూల్స్ వచ్చాయి, ఈ రోజు స్కూల్స్ బాగోలేవని చెబుతున్నారు.

ఒప్పుకుంటాను. అధ్యక్షా, ఏ ఒక్క రోజు అయినా వారు నాయకులుగా వున్నపుడు, ప్రజా ప్రతినిధులుగా వున్నపుడు స్కూల్స్‌కు సంబంధించిన విషయాలు వచ్చినపుడు వారు ఎంతవరకు ఎన్ని స్కూల్స్‌ను తనిఖీ చేసారో ఒక్కసారి వారిని చెప్పమనండి. రంగారెడ్డి జిల్లాలో, ఇబ్రహీంపట్నంలో బాల కార్మిక వ్యవస్థకు సంబంధించి మొట్టమొదట స్థానాన్ని నేను గెలుచుకున్నాను. నాకు సమయం దొరికినపుడు బాల కార్మికుల స్కూల్‌ను చూసాను. మా ప్రాంతంలో వారు రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకోవడంవల్ల ఎంట్రెన్స్‌లో పాస్ అయి, ఈ రోజు మంచి స్థానంలోకి వెళ్లారు. అందుకు ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవస్థను మెచ్చుకుందామా, లేక మరే రకంగా మెచ్చుకోవాలని అడుగుతున్నాను.

**( శ్రీ డి.నాగేందర్‌చే అంతరాయం )**

అధ్యక్షా, నాగేందర్ ఎప్పుడైతే మాట్లాడకుండా వుంటాడో, అప్పుడే అంతా బాగుంటుంది. ఆయన ఎప్పుడూ రన్నింగ్ కామెంటరీ చేస్తూ, అదే గొప్పతనం అనుకోవడం చాలా పొరపాటు. ఇక్కడ మీకంటే సమర్థులము వున్నాము. మీ రన్నింగ్ కామెంటరీకి దీటుగా జవాబు చెప్పగల వాళ్లం ఇక్కడ వున్నాము. మాకు సంబంధించినంత వరకు శక్తి మేరకు మేము చేయవలసిన కార్యక్రమాలు ఏవైతే వున్నాయో, ఆ కార్యక్రమాలను చేపట్టి ప్రజా సేవ చేయడానికి వచ్చాము. లోపాలు అన్ని ప్రభుత్వాలలో వుంటాయి.

ముఖ్యమంత్రిగారు మీకు చెప్పారు. మీ సూచనలను అడిగారు, మంచి సహృదయంతో మీరంతా ఈ కార్యక్రమాలలో పాల్గొనమని రిక్వెస్ట్ చేస్తున్నారు. మీరు అసెంబ్లీలో కూర్చుని, మైకులలో మాట్లాడి, టి.వి.లలో కనిపించాలనే ఆపేక్ష వున్న వారు ఎంతవరకు ఈ చదువుల పండుగలో పాల్గొంటారో నేను చూసి మాట్లాడతాను. మీరు బాల కార్మికుల గురించి మాట్లాడుతున్నారు.

**( శ్రీ ఎస్. దివాకర రావుచే అంతరాయం )**

అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వమని ఇంతకు ముందు నుంచి అడుగుతున్నాను, మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు మాట్లాడినపుడు మీరు సమానంగా అవకాశాలను ఇవ్వండి. అక్కడ 10 మందికి అవకాశాలు ఇస్తే, ఇక్కడ 10 మందికి తప్పకుండా ఇవ్వండి. అక్కడ ఆడవారికి అవకాశాలు ఇస్తే, ఇక్కడ కూడా ఆడవారికి ఇవ్వండి. తప్పకుండా, నిర్భయంగా సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాము. ఎందుకంటే మేము పనిచేస్తున్నాము, కష్టపడుతున్నాము కాబట్టి. ఇంకా కష్టపడాలనే ఆలోచన, తపనలో వున్న వాళ్లం కాబట్టి, ఏదైనా చేయాలనే తపన వుంది కాబట్టి మాట్లాడుతున్నాము. ఆ తపన, ఆలోచన మాకుంది కాని వారికి లేదు. ప్రజలు కూడా గమనిస్తున్నారు. ఈ రోజు ఈ చదువుల పండుగ కార్యక్రమాన్ని పెట్టి అందరి జీవితాలను సరిదిద్దాలని, ఇంకా 'వెలుగు' వంటి అనేక కార్యక్రమాలను పెట్టి అందరినీ ముందుకు తీసుకువెళ్లాలనే ముఖ్యమంత్రి గారి ఆలోచనను, తపనను మనమందరమూ చూస్తున్నాము.

అధ్యక్షా, ఈ రోజు స్కూల్ బిల్డింగ్స్ చూస్తే, కూలిపోయిన బిల్డింగ్స్ వున్నాయని వారు అంటున్నారు. అవి వారికి ఇప్పుడే కనపడ్డాయా? వారు అధికారంలో వున్నపుడు ఎందుకు కట్టించలేదు ? వారు ఆ రోజు కట్టి వుంటే, ఈ రోజు కూలిపోయే పరిస్థితులు ఎందుకు వుంటాయి? అయినా వారు ఆ రోజు ఎందుకు ఇంటరెస్ట్ తీసుకోలేదు ? మా ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత ఈ రోజు ఎన్నో స్కూల్స్ ఇస్తున్నారు. వారి కాలంలో వారు ఏ రోజైనా స్కూల్స్ శాంక్షన్ చేసారా, స్కూల్ బిల్డింగ్స్ కట్టించారా, టీచర్ పోస్టులు నింపారా, ఏ రకంగా చేసారని ఇప్పుడు వారు అడుగుతున్నారని నేను ప్రశ్నిస్తున్నాను.

ఈ రోజు మాకు సంబంధించినంత వరకు, ఈ చదువుల పండుగ పేరుతో, సర్వశిక్ష అభ్యాన్ పేరుతో అనేక మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. అందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. మేము విదేశాలకు వెళ్లి వచ్చాము. ప్రతిపక్షాల వారు కూడా మాతో వచ్చారు. వారు కూడా అక్కడ జరిగిన అభివృద్ధిని చూసారు. అక్కడ ఒక్క బాల కార్మికుడు కూడా లేడు. మేము అక్కడ అబ్జర్వ్ చేసింది సి.ఎం. గారికి చెప్పాము. అక్కడ బాల కార్మికులు లేరు, ఇక్కడ వున్నారు అంటే, ఇక్కడ మన అంతా మన నాయకుల పొరబాటే. మన నాయకులు కళ్లు మూసుకుని ప్రవర్తించడంవల్ల బాల కార్మిక వ్యవస్థ ఇంతవరకూ వచ్చిందని నేను చెబుతున్నాను.

ఆ రోజునే మీకు అందరూ చదువుకోవాలనే తపనే వుంటే, వారి మీద ప్రేమే వుంటే, మీ ఇళ్లలో వున్న వారిని కాని, దగ్గర వుండే వారిని కాని స్కూల్‌కు పంపించే బాధ్యతను చేపట్టేవారు. ఏది ఏమైనా, ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిగారు చేపట్టిన

కార్యక్రమంలో  మనం అందరం మనస్ఫూర్తిగా పాల్గొని  ఈ అసెంబ్లీ హాల్‌లో ప్రతిజ్ఞ చేయడమే కాకుండా నేను ముఖ్యమంత్రి గారికి ఒక సలహా ఇవ్వదలచుకున్నాను.

మీరు నియోజక వర్గాలకు టార్గెట్స్ ఇస్తున్నారు.  టార్గెట్స్ ఇవ్వండి.  ఎక్కడైతే అక్షరాస్యతను  పెంచి, నిరక్షరాస్యతను నిర్మూలిస్తారో, ఆ నియోజక వర్గం ఎం.ఎల్.ఎ.ను సన్మానించండి.  ఏ పార్టీ వారైనా కాని, వారికి సంబంధించిన నియోజక వర్గ అభివృద్ధికి ఎక్కువగా ఫండ్స్ ఇవ్వండి.  దానికి సంబంధించినంత వరకూ మేము అడిగినా, అసలు మేము ఏ ముఖం పెట్టుకుని అడగాలి? మాకు రోడ్లు ఇవ్వండని అడుగుతున్నామే కాని, ఏ నాయకుడైనా స్కూల్ కావాలని అడుగుతున్నారా?  ఎవరైనా విద్యా పరంగా ముందుకు వచ్చినపుడు, రోడ్ల కంటె ముందు విద్య గురించే ఇవ్వాలి.  ఎక్కడైతే విద్య వస్తుందో, ఎక్కడైతే ఆలోచనా శక్తి పెరుగుతుందో, ఆ రోజే న్యాయం పెరుగుతుందని మనవి చేస్తున్నాను.

మాకంటూ ఒక విజన్ వుంది.  ఆ విజన్‌ను సాధించడానికి అనేక రకాలుగా ముందుకు పోతున్నాము.  ముఖ్యంగా మహిళలకు సంబంధించి డ్వాక్రా సంఘాలున్నాయి.  మీ ప్రభుత్వ కాలంలో అసలు మీరు ఆడవారికి చదువుకునే అవకాశమే ఇవ్వలేదు.   మేము ఇప్పుడు చదువుకోడానికి ముందుకు వస్తున్నాము.  ఈ రోజు ఇక్కడ మా ఆడవాళ్ల సంఖ్య ఎక్కువగా వుంది. మా నాయకుడు మమ్మల్ని ఎంతగా ఎంకరేజ్ చేస్తున్నారో చూడాలని కోరుతున్నాను.  స్వర్ణాంధ్ర సాధనలో  ముందుకు పోవడానికి మేము సమిధలుగా మారడానికి, మీకు చేయూత ఇవ్వడానికి మేమంతా మీకు తోడుగా వుంటామని ముఖ్యమంత్రి గారికి సభా ముఖంగా మా సోదరుల తరపున వాగ్దానం చేస్తున్నాను, ప్రతిజ్ఞ చేస్తున్నాను.  థాంక్ యు.

శ్రీమతి కొండా సురేఖ :  అధ్యక్షా, నిన్న శాసన సభలో మన లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ యనమల రామకృష్ణుడు గారు, మా లీడర్ మాట్లాడినపుడు ఎజెండానుండి డీవియేట్  అయి,  సబ్జక్ట్‌నుండి డీవియేట్ అయి మాట్లాడుతున్నారని చెప్పారు. ఇప్పుడు పుష్పలీల గారు మాట్లాడింది అంతా చదువుల తల్లి గురించా,  లేకపోతే ముఖ్యమంత్రి గారిని పొగిడే కార్యక్రమమా అనేది మాకు అర్థం కావడం లేదు.

కాంగ్రెస్ పార్టీ వారున్నపుడు మహిళలకు అవకాశం ఇవ్వలేదని చెప్పారు.  మహిళలకు ఇప్పుడున్న 33 % రిజర్వేషన్ తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని వారు మరచిపోతున్నారు.  ఈ రోజున అసెంబ్లీలో కూడా మహిళలకు 33 % రిజర్వేషన్ కల్పించాలనే ప్రతిపాదన పార్లమెంట్‌లో వుంది.   అధ్యక్షా, వీరు కనుక సపోర్ట్ చేసినట్లయితే అది పాస్ అవుతుంది.  వీరికి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా ఆ బిల్‌ను సపోర్ట్ చేసి, పాస్ చేయించాలని ఈ సభా ముఖంగా వారిని  సవాల్ చేస్తున్నాను.

**( కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :  (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి) మీరు వినండి.  ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ మీద అసలు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వరు.  ఇది ఇంపార్టెంట్ సబ్జక్ట్ కాబట్టి మీకు అవకాశం ఇచ్చారు.  కాని మీరు వేరే విషయాలను మాట్లాడుతున్నారు.  వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద మీరు క్లారిఫికేషన్ అడగవచ్చు.  మీరు అడిగేవి వారి దృష్టికి రావాలి కదా.

**( తిరిగి అంతరాయం )**

మ. 2.00

శ్రీ జలీల్‌ఖాన్ (విజయవాడ-పడమర):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మా విజయవాడ నియోజక వర్గాన్ని సందర్శించినప్పుడు ప్రభుత్వ పరంగా స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు చదువుకొన్న ఎస్.ఆర్.ఆర్. సి.వి.ఆర్. కాలేజీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ప్రిన్సిపాల్ లేరు. ప్రిన్సిపాల్‌ని అప్పాయింట్ చేస్తామని హామి ఇచ్చారు. మూడు నెలల తరువాత మహిళా ప్రిన్సిపాల్‌ని పోస్ట్ చేశారు. నిధులను సమకూర్చి, ల్యాబ్ తదితర సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికి ఒకటిన్నర సంవత్సరం గడచినా, ఇంతవరకు కాలేజీకి ల్యాబ్ సౌకర్యాలు కలుగలేదు. కాబట్టి ఈ కాలేజీలో వసతులు కల్పించాలని, ల్యాబ్‌ని ఏర్పాటు చేయడానికి నిధులు సమకూర్చి ఆదుకోవాలని కోరుతున్నాను. విజయవాడలో మైనారిటీలకు సంబంధించి మహిళా జూనియర్ కాలేజీ లేదు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారిదృష్టికి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి విజయరామారావు గారి దృష్టికి తెచ్చాను. డి.డి.ఆర్.సి. సమావేశంలో ఎప్పుడూ ప్రస్తావిస్తున్నప్పటికి ఇంత వరకు మంజూరు చేయలేదు. నలంద, చైతన్య, సిద్ధార్థ వంటి ప్రయివేటు కాలేజీలు ఉన్నాయి. పేద ప్రజలు, ఫీజు కట్టుకోలేని బీద వారు చాలా మంది అక్కడ ఉన్నారు. కాబట్టి ఒక మైనారిటీ మహిళా కాలేజీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన కార్యక్రమం మంచిదే. మా కాంగ్రెస్ పార్టీ కూడా సమర్థిస్తోంది. కార్యక్రమాలు కేవలం పత్రాల వరకు, పేపర్ల వరకే పరిమితమౌతున్నాయి కానీ కార్యరూపం దాల్చడం లేదు. పనులు ఏ మాత్రం జరగడం లేదు. ఈ కార్యక్రమమైనా సక్రమంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, చాలా మంది సభ్యులు చాలా సూచనలు చేశారు. కొంత మంది మౌలికమైన సదుపాయాలు లేకపోవడం వల్ల, పేదరికం వల్ల చాలా మంది స్కూల్స్‌కి రావడం లేదని చెప్పడం జరిగింది. పేదరికానికి చదువుకి సంబంధం ఉన్నప్పటికీ, ఎక్కడైతే పట్టుదల ఉంటుందో, ఎక్కడైతే ప్రజలు గట్టి విశ్వాసముతో చదువుకోవాలని అనుకొని బ్రహ్మాండముగా చదువుకొని మంచి రిజల్ట్స్ తెచ్చుకొంటున్నారు. ఓవైసీ గారు, నర్సింహయ్య గారు, కొంత మంది కాంగ్రెస్ శాసనసభ్యులు మాట్లాడినప్పుడు చెప్పారు. సమాజంలో జనాభా సమస్య, లిట్రసీ సమస్య, పేదరికం సమస్య ఇవన్నీ ఇంటిగ్రేట్ అవుతాయే తప్ప వేరే వేరేవి ఉండవు. మీరు అనుకొన్న ప్రకారం పూర్తిగా పేదరికం పోయిన తరువాత చదువుకొందామని, అదే విధంగా లిట్రసీ పెంచుకొందామని అనుకొంటే అది భ్రమ, తప్పు . నేను ఊళ్లకి వెళ్లి పేదవారిని అడిగితే, కొంత మంది ఆర్థిక పరిస్థితుల వల్ల చదువుకోలేకపోయామని, పిల్లల్ని చదివించలేకపోయామని చెప్పారు. నీకంటే పేద వారు గ్రామంలో ఉండి వారి పిల్లల్ని స్కూల్‌కి పంపిస్తున్నారా అని అడిగినప్పుడు పంపిస్తున్నారని చెప్పారు. మరి మీరెందుకు పంపించడం లేదని మళ్లీ ప్రశ్నిస్తే వారి నుండి సమాధానము రాలేని పరిస్థితిలో ఉన్నారని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించింది. కుటుంబ నియంత్రణ కంట్రొల్‌కావాలంటే పేదరికం పోవాలి. కుటుంబనియంత్రణ పాటించాలంటే ఆడవారు చదువుకోవాలనే లింక్ పెడుతూ వచ్చాము. కుటుంబ నియంత్రణ పాటించకపోతే జనాభా పెరుగతుంది. జనాభా పెరిగితే ఎంతో మంది టీచర్లు కావాలంటే నియమించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. పేదరికం ఆటోమెటిక్‌గా పెరిగే అవకాశం ఉంది. బాగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో పేద, వెనుకబడిన ప్రాంతాల్లోని డిఫరెన్స్ చూస్తే, వెనుకబడిన ప్రాంతాల వారి పిల్లల్లో పట్టుదల పెరిగింది. ఆయా ప్రాంతాల్లో పదోతరగత ఉత్తీర్ణతా శాతం పెరిగింది. వరంగల్ జిల్లాలో పదవతరగతి రిజల్ట్స్ బ్రహ్మాండముగా 83.25 శాతం వచ్చాయి. ప్రకాశం జిల్లాలో 80.72 శాతం, నల్గొండలో 77.59 శాతం, మెదక్‌లో 74.87 శాతం, అదిలాబాద్‌లో 73.74శాతం, కరీంనగర్‌లో 74.49 శాతం రిజల్ట్స్ వచ్చాయి. అభివృద్ధి చెందిన ప్రాంతమైన కృష్ణా జల్లాలో 66 శాతం, ఈస్ట్ గోదావరి జిల్లాలో 62.35 శాతం, హైదరాబాద్‌లోని గవర్నమెంట్ స్కూల్స్‌లో 59.47 శాతం రిజల్ట్స్ వచ్చాయి. ఇది ఓరియంటేషన్ వల్ల, ఏర్పడిన విధానంలో వచ్చింది. వెనుకబడిన వర్గాలు, వెనుకబడిన ప్రాంతాల పేద ప్రజలు పట్టుదలతో చేస్తే ఈ ఉత్తీర్ణతా శాతం పెరుగుతోందని తెలియజేస్తున్నాను. ఎమ్.ఎల్.ఏ.లుగా ఉండి మీరు చాలా మంచి సూచనలు ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు మంచి విషయాలు పలు మార్లు గ్రామాల్లో మాట్లాడి గ్రామీణ ప్రజలను ప్రోత్సహించాలి. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలి. ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా ఉండాలి. శ్రీ బుద్ధ ప్రసాద్ గారు చాలా చక్కగా సబ్జక్టు విషయమై చెప్పారు. వారు చెప్పిన మాటలు వింటుంటే వారి నియోజకవర్గంలో చదువుపై ఎక్కువ ఇంట్రస్ట్ తీసుకొని కార్యక్రమాలు చేస్తున్నట్లు కనిపిస్తున్నది. కొంత మంది రాజకీయాలు మాట్లడుతున్నారు. ఓవైసీ గారు అన్నారు. నాకు ఆశ్చర్యం వేస్తోంది. నేను ఓల్డ్ సిటీలోని మొగల్ పుర స్కూల్‌కి

వెళ్లినప్పుడు ఆయన నాతో ఉన్నారు. ఆ స్కూల్ సరిగా లేకపోతే, అక్కడున్న అడ్మినిస్ట్రేటర్‌ని పిలిపించి మాట్లాడాను. ఆ రోజు హైదరాబాద్‌లోని స్కూల్ బిల్డింగ్స్ కట్టడానికిగాను రూ.30 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన మర్చిపోతే నేనేమీ చేయలేము. ఓవైసి గారు కొన్ని విషయాలు గుర్తు పెట్టుకోవాలి. మీరు చెప్పిన మాటలు చూస్తుంటే మీరు మాత్రమే చదువు కోవాలి, ఈ రాష్ట్రములో ఎవరూ చదువు కోవద్దని అనిపించేలా ఉంది. మీరు ఇంగ్లాండ్‌లో చదువుకొని వచ్చారు. కన్‌స్టేంట్‌గా చెప్పడం కాదు. ప్రజలను మోటీవేట్ చేసే బాధ్యత తీసుకోవాలి. ఆ విధంగా తీసుకొని సమస్యలను సాల్వ్ చేయాలి. నేను ఎలిమెంటరీ స్కూల్‌లో చదువుకొన్నప్పుడు ఒక కి.మీ దూరం నడిచి వెళ్లేవాణ్ణి. అప్పర్ ప్రయిమరి చదువుకొనేప్పుడు 5,6 కి.మీ దూరం నడుచుకొని వెళ్లే వారం. ఇక్కడున్న వారిలో చాలా మంది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఎలిమెంటరీ స్కూల్‌లో కనీస సౌకర్యాలు లేని చోట మేము చదువుకొని పైకి వచ్చామని తెలియజేస్తున్నాను.
మ.2.10

సౌకర్యాలను వద్దని నేను అనడం లేదు. సౌకర్యాలు కల్పించాలి. ఐతే సౌకర్యాలు కల్పించే వరకు స్కూలుకు పోవద్దని చెప్పడం అనే మాటలను మాట్లాడ వద్దని, అలా చెప్పడం మంచిది కాదని తెలియజేసుకుంటున్నాను. దీనిని మీరు గుర్తు పెట్టుకోవాలి. గడచిన 5 సంవత్సరాలలో మీరు చూసినట్లయితే , ఆ నాడు కాంగ్రెసు ప్రభుత్వం ఈ విషయమై అశ్రద్ధ చూపించింది. ఐదు సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నపుడు ఒక్కరిని కూడా రిక్రూట్ చేయలేదు. హోమ్ మినిష్టరు గారు ఆ రోజు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉంటే ఆ రోజు టిడిపి వారు జిల్లాపరిషత్ ఛైర్ పర్సన్‌గా ఉన్నారనీ, ఉద్యోగాలు ఇస్తే వాళ్లకు ప్రతిష్ట పెరుగుతుందని, వాళ్ల ఇమేజ్ పెరుగుతుందని భావించి వారు ఆ నాడు ఒక్క టీచరును కూడా రిక్రూట్ చేయకుండా ఉన్న ఘనత కాంగ్రెసుకు దక్కిందని తెలియజేస్తున్నాను. ఇది వాస్తవం . ఈ 5 సంవత్సరాలలో ఈ రోజు మీరు చూసినట్లయితే 1994 వ సంవత్సరంలో 16,234 మంది టీచర్స్‌ని నియమించడం జరిగింది. 1995 వ సంవత్సరంలో 3,706 మంది టీచర్స్‌ని, 1996 వ సంవత్సరంలో 26,784 మంది టీచర్స్‌ని, 1997 వ సంవత్సరంలో 2000 మంది టీచర్స్‌ని, 1997వ సంవత్సరంలోనే మళ్లీ 1,038 మంది టీచర్స్‌ని, 1998 వ సంవత్సరంలో 29,229 మంది టీచర్స్‌ని , 2000 సంవత్సరంలో 24,388 మంది టీచర్స్‌ని , 2001 వ సంవత్సరంలో 24,538 మంది టీచర్స్‌ని నియమించడం జరిగింది. ఇవన్నీ కలిపితే మొత్తం 1,25,957 మంది టీచర్స్‌ని నియమించాము.

ఈ సంవత్సరం 35 వేల మంది టీచర్స్‌ని కొత్తగా నియమిస్తున్నాము. ఆర్డర్స్ కూడా ఇచ్చాము. ఇదేకాకుండా మరో 25 వేల మంది విద్యా వాలంటీర్స్‌కు ఆర్డర్స్ ఇచ్చాము. కొంత మంది సభ్యులు ఇప్పుడే ఇవ్వండి, ఇంకా లేట్ చేసినట్లయితే బాగుండదని చెప్పారు. మేము ఈ విషయమై ఈ నెలలోపే ఇవ్వవలసిందిగా స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం జరిగింది. విద్యా వాలంటీర్‌ను నియమిస్తున్నాము. అదీ చదువుల పండుగ లోపే ఈ 35 వేల మంది టీచర్స్‌ను నియమిస్తున్నామని తెలియజేస్తున్నాను. ఆ విధంగా మనం ముందుకు పోతున్నాము.

ఈ రాష్ట్రంలో ఉర్దూ స్కూల్స్ 2,034 ఉంటే , పోయిన సంవత్సరం 1012 స్కూల్స్‌లో, 2001-02 వ సంవత్సరంలో 1,012 స్కూల్స్‌లో టీచర్స్‌ని నియమించాము. 1550 మంది డిఎస్‌సి లో టీచర్స్‌ని నియమిస్తున్నాము. పోయిన సంవత్సరం 1693 మంది ఉర్దూ టీచర్స్‌ని నియమించిన విషయాన్ని సభ్యులు ఓవైసి గారు మరచిపోకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ డి.నాగేందర్ చే అంతరాయం)

ఫిజికల్ టీచర్స్‌కు సంబంధించి చూసినట్లయితే...... ( శ్రీ డి.నాగేందర్ వైపు చూస్తూ ) ఆయనకు తెలియకుండానే ఏదో చెబుతారు. మీరు ఏ పనీ చేయలేరు. కాబట్టే ఫ్రంట్ బెంచెస్ అన్నీ ఖాళీగా ఉన్నాయి. సెకండ్ బెంచ్‌లలో మాత్రమే ఉన్నారు. మీకు దేనికీ సీరియస్‌నెస్ రాదు. అందువల్లనే ఫస్ట్ బెంచ్‌లలో ఎవరూ లేరు. సెకండ్ బెంచ్‌లలో మాత్రమే ఉన్నారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఈ రోజు డిఎస్‌సి 2001 సంవత్సరంలో 1105 మంది టీచర్స్‌ను నియమించడం జరిగింది . 2002 సంవత్సరంలో డిఎస్‌సిలో 454 మందిని నియమించడం జరిగింది. ఆ విధంగా ఇప్పటికి కూడా వేయి మంది దాకా లేకపోతే రాబోయే రోజులలో పోస్ట్‌లు వస్తున్నాయని తెలియజేస్తున్నాను.

ఇక స్కూల్ భవనాలను గురించి మాట్లాడటం జరిగింది. డిపిఇపి ఫేజ్ – 1, ఫేజ్ –2, ఎస్‌ఎస్‌ఎ గానీ, పి.ఎం.జి.వై., టెంత్ ఫైనాన్స్ కమిషన్ గానీ, ఏరియా ఇంటెన్సిటీ ప్రోగ్రాం ద్వారా ఇన్ కంప్లీట్ బిల్డింగ్స్‌ను తీసుకుని పూర్తి చేయడం జరుగుతోంది. ఈ ఆరు సంవత్సరాల చరిత్రలో 28,076 స్కూల్స్‌ను ప్రారంభించడం జరిగింది. అలాగే 22,681 స్కూల్స్‌ను పూర్తి చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని తెలియజేస్తున్నాను.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కట్టకుండా కాదు. కట్టాలి . ఆ విధంగా కంప్లీట్ చేసి ఈ రోజు మేము ముందుకు పోతున్నాము. 19 జిల్లాలలో డిపిఇపి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ. 700 కోట్లు మేము ఖర్చు పెట్టాము. అదే విధంగా సర్వ శిక్ష అభ్యాన్ కార్యక్రమం కింద హైదరాబాద్, కృష్ణా, ఉభయ గోదావరి నాలుగు జిల్లాలలో ఈ సంవత్సరం రూ. 48 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఈ విధంగా డబ్బు ఖర్చు పెట్టాము. ఎక్కడెక్కడ వసతులు లేవన్న విషయాలను, ఇంకా ఏ విధమైన ఇబ్బందులు ఉన్నాయన్న వాటిని ఎనలైజ్ చేసి మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చేందుకు గాను హైదరాబాద్‌లో సర్వే చేస్తున్నాము. ఆ విధంగా ఎనలైజ్ చేసి మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడం కోసం మొత్తం రూ. 5 కోట్లు ఇవ్వడమే కాదు, బిల్డింగ్స్‌ను పూర్తి చేయడానికి కూడా వర్కౌట్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా ఒక విషయం మీరు గుర్తుంచుకోవాలి. చాలా మంది రాజకీయ నాయకులు ఆలోచన వేరే విధంగా ఉంది. ప్రజలలో కనక చైతన్యం వచ్చినట్లయితే , ప్రజలు బాగా చదువుకుంటే వారు తమ మాట వినరని వారిని మభ్య పెట్టాలని చూస్తున్నారు. ఆ ప్రయత్నం వద్దని తెలియజేస్తున్నాను. మీరు ఎప్పుడు బాగా అభివృద్ధి చేయగలుగుతారంటే, మీ నియోజక వర్గంలో లిటరసీ ఎంత పెరిగితే మీరు అంత అభివృద్ధిని సాధించినట్లు. మీ నియోజక వర్గాలలో లిటరసీ పెరుగక పోతే మీరు కావాలని అడ్డు పడడమే అవుతుంది. మీరు ప్రజలను చదువుకోకుండా చేసినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను.

స్కూల్స్‌ను పెంచడం కాదు. చదువులో క్వాలిటీని పెంచాలి 2000 సంవత్సరంలో 54.45 శాతం టెంత్ క్లాస్ విద్యార్థులు పాస్ అయ్యారు. ఈ రోజు అది 67.89 శాతంగా పెరిగింది. ఇవన్నీ కాకి లెక్కలు కావు. పదవ తరగతి పరీక్షలకు కూర్చుంటున్న వారు. 2000 సంవత్సరంలో 5.2 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు కూర్చుంటే, 2001 సంవత్సరంలో 5.75 లక్షల మందికి పెరిగారు. అదే 2002 సంవత్సరంలో 6.17 లక్షలకు పెరగడం జరిగిందని తెలియజేస్తున్నాను.

మరోచోట 100 శాతం ఫలితాలు గల స్కూల్స్ 1999 సంవత్సరంలో 170 ఉంటే అవి ఇప్పుడు 514కు పెరిగాయి. ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలను బాగా పెంచుకోగలిగాము. 2000 సంవత్సరంలో 23 శాతం వుంటే ఈ రోజు అది 100 శాతానికి పెరిగాయి. ఆ విధంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంత ముందుకు తీసుకుపోగలమో అంత ముందుకు తీసుకుపోతున్నామని తెలియజేస్తున్నాను.

ఆ విధంగా రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చూస్తే బ్రహ్మాండమైన ఫలితాలను 2000 సంవత్సరంలో 92.5 శాతం సాధిస్తే, అది 2002 సంవత్సరంలో 98 శాతానికి పెంచడం జరిగింది. జీరో శాతం ఫలితాలు వచ్చే స్కూల్స్ పర్ఫార్మెన్స్‌ను పెంచడం జరిగింది. ఆ విధమైన మెజర్స్‌ను తీసుకుని ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది.

సభ్యులు ఇంద్రసేనా రెడ్డి ఛైల్డ్ లేబర్ గురించి మాట్లాడుతున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు, అందులోనూ రాజకీయాలలోని ముఖ్యమైన లీడర్స్ యొక్క ఇళ్లలో ఈ ఛైల్డ్ లేబర్ ఉంటున్నారని చెప్పారు. ఈ విషయం పై నేను మిమ్మల్ని కోరేది మనలో మార్పు రావాలి మార్పు రావడమే కాదు మనం చట్టాన్ని రూపొందించే విధానంలో భాగస్వాములం, అలాంటి మనమే ఆ చట్టాన్ని వయొలేట్ చేయడం కరెక్టు కాదు. అందు వల్ల ఈ విధమైన కార్యక్రమాలలో పాల్గొన్న వారు ఎవరైనా సరే , వారి ఇండ్లలో ఛైల్డ్ లేబర్ ఉన్నారని తెలిసినట్లయితే వారిని వదిలే ప్రసక్తి లేదు. వారి పై కేసులు బుక్ చేయడం గానీ, ఎక్స్‌పోర్ట్ చేయడం గానీ చేసే వ్యక్తులకు ఫైన్ వేయడం జరుగుతుంది. ఆ విధంగా చేసినప్పుడు మాత్రమే సమస్య పరిష్కారం అవుతుంది తప్ప మరొకటి కాదని, ఈవిషయాలను అందరూ ఆలోచించాలని కోరుతున్నాను. బాల కార్మికులను పెట్టుకున్న వారు ఎవరైనా సరే, వారికి శిక్ష తప్పదని తెలియజేస్తున్నాను. నేను ఈ విధానంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

వన్ కిలో మీటరు స్కూల్స్ కొన్ని మిస్ యూజ్ చేయబడుతున్నాయని తెలిసింది. అలాంటి వాటిని ఎప్పటికప్పుడు ఎనలైజ్ చేసి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో చూసి అలాంటి చర్యలను తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

అలాగే స్కూల్ బిల్డింగ్స్ విషయంలో మనం ఆలోచిస్తున్నాము. మనకు వచ్చిన డబ్బులను వాటికి ఖర్చు పెట్టడం జరుగుతోంది. కొన్ని స్కూల్స్‌ను మనం చూసినట్లయితే ఈ విషయాలు స్పష్టమవుతాయి.

నేను మెదక్‌లోని స్కూల్స్‌ను విజిట్ చేయడం జరిగింది. అక్కడి వారు చాలా ఉత్సాహంతో, ప్రోత్సాహంతో తమంతట తామే కాంపౌండ్ వాల్స్ ను కూడా బ్రహ్మాండంగా కట్టారు. ఎలిమెంటరీ స్కూలు, హైస్కూలుకు కూడా బ్రహ్మాండంగా కాంపౌండ్ వాల్స్ కట్టుకుని వారు ముందుకు పోతున్నారు. ఇది చాలా మంచి పరిణామం .

సభ్యులు నాగేందర్ గారు చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో చాలా ముందుకు పోతున్నాము. కొత్త కార్యక్రమాలలో ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఏ విధంగా పెట్టాలో అలా పెడుతున్నామని తెలియజేస్తున్నాను.

సభ్యులు ఒవైసీ గారు ఒక మాట అన్నారు. ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రభుత్వం చేయాలని, హైస్కూల్ ఎడ్యుకేషన్‌కు మనం ఈ డబ్బును ఖర్చు పెట్టుకుంటూ పోతే కష్టం , ఈ పద్ధతి ప్రకారం అన్నీ గవర్నమెంటే చేసేందుకు సాధ్యం అయ్యే పని కాదు. కనుక గవర్నమెంటు పెట్టే ఖర్చు హైస్కూల్ ఎడ్యుకేషన్‌కు పెడుతున్నాము. జూనియర్ కాలేజీలను ప్రైవెటైజ్ చేస్తున్నాము. జూనియర్ కాలేజీలు గవర్నమెంటులో 667 ఉన్నాయి. ప్రైయివేట్ సెక్టార్‌లో 1769 ఉన్నాయి. రెసిడెన్షియల్, కోపరేటివ్, రైల్వేలు అన్నీ కలసి 279 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. మొత్తం 2,436 కాలేజీలు ఇచ్చాము. అందులో 9 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.

గత సంవత్సరం మారు మూల ప్రాంతాల గిరిజనులు, ఏజెన్సీ ఏరియాల గురించి ఆలోచించాము. బాగా వెనుకబడిన మండలాల గురించి ఆలోచించాము. ఆ విధంగా ఆలోచించి 144 గవర్నమెంట్ జూనియర్ కాలేజీలను అక్కడ ఇవ్వడం జరిగింది. ఏ మండలంలో కూడా జూనియర్ కాలేజీ లేదు అనే మాట లేకుండా అన్ని మండలాలలోనూ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఇవ్వడం జరిగింది. ఆ ఘనత టిడిపి ప్రభుత్వానికే చెందుతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ సంవత్సరం ఇన్సెంటివ్ జూనియర్ కాలేజ్లను 130 కాలేజ్లను ఇచ్చాము. ఇంకో 274 వేరే ప్రాంతాలలో వచ్చాయి. ఇంకా 106 కాలేజ్లు రావలసి ఉంది. అవి కొన్ని మండలాలలో రావాలి . రాబోయే సంవత్సరంలోగా ఇన్సెంటివ్ కాలేజ్లు అన్ని మండలాలలో వస్తాయని తెలియజేస్తున్నాను.

మ.2.20

ప్రభుత్వ పాలసీ ప్రతి ఒక కిలో మీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, మూడు కిలోమీటర్లకు ఒక ఉన్నత ప్రాథమిక పాఠశాల, 5 కిలోమీటర్లకు ఉన్నత పాఠశాల రావాలని, ప్రతి మండలానికి జూనియర్ కాలేజి, ప్రతియొక్క రెవెన్యూ డివిజన్లో ఇంజనీరింగ్ కాలేజి ఉండాలని, ప్రతి నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కాలేజి, రెసిడెన్సియల్ స్కూలు ఉండాలని, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజి, డెంటల్ కాలేజి, ఇలాంటివి అన్నీ పెట్టాలని అనుకొంటున్నాము. ఇవి అన్నీ కనుక వస్తే చాలావరకు ఎవరు ఏ కోర్సు చదువుకోవాలన్నా వారు చెప్పినటువంటి హ్యూమన్ డెవలప్మెంటు వస్తే ఒక లెట్రసీకాకుండా ఓవర్ఆల్ డెవలప్మెంటు వచ్చే అవకాశం వుంది. నేను ముఖ్యమంత్రి అయ్యేనాటికి 32 ఇంజనీరింగ్ కాలేజిలు వుంటే ఈ రోజుకి 215 ఇంజనీరింగ్ కాలేజిలు వచ్చాయి. 62,370 సీట్లు ఇంజనీరింగ్ కాలజిల్లో ఉన్నాయి, తమిళనాడుతో సమానంగా ఆంధ్రప్రదేశ్ ముందుకుపోయే పరిస్థితి వచ్చింది. ఇదేకాని కాంగ్రెస్ హయాంలో ఇంకా ముందుగా చేసివుంటే ఈరోజు హ్యూమన్ రిసోరుసెస్ డెవలప్మెంటు ఎంత అభివృద్ధి అయ్యేదో ఏ విధంగా పోయే వాళ్లమో అది వేరుగా వుండేది. ఆరోజు వారు చేయలేకుండా కాలేజిలు ఇచ్చి వుంటే మీరే ఇచ్చుకొని లేనిపోని సమస్యల్లో పడి ఉద్యోగాలు పోగొట్టుకున్నారు తప్ప ఇంకొకటికాదు.

(అంతరాయం)

983 డిగ్రీ కాలేజిలు ఉన్నాయి, ఓరియంటల్ కాలేజిలు 38 ఉన్నాయి, పాలిటెక్నికల్ కాలేజిలు 107 ఉన్నాయి, మెడికల్ కాలేజిలు కూడా ప్రయివేటు సెక్టారులో4 వచ్చాయి, ఈ సంవత్సరం 2 వచ్చాయి ఈ విధంగా అన్నీ జిల్లాలో మెడికల్ కాలేజి, ఎంబిఎ, ఎంసిఎ ఇలాంటివి అనేక కోర్సులు పెట్టుకొని మనం ముందుకు పోతున్నాము. నేను పోలీసు స్టేషన్కు పోలేదని అన్నారు. నేను పోలీసు స్టేషన్కు పోదల్చుకోలేదు, వీలైనంతవరకు పోలీసు స్టేషన్కు వారు కూడా పోకుంటే చాలా బాగుంటుంది, లా అండ్ ఆర్డర్ చాలా వరకు కంట్రోల్ అవుతుంది. ఎప్పుడైతే ఇంటర్ఫియరెన్సు ఎక్కువ అవుతుందో అక్కడే సమస్యలు వస్తాయి.ఆ విధంగా నేను కోరుకోను. ఈ రాష్ట్రంలో పోలీస్ స్టేషన్ల సంఖ్య తగ్గాలి, కోర్టుల సంఖ్య తగ్గాలి, స్కూల్సు బాగా పెరగాలి, బాగా చదువుకోవాలని అందరూ బాగుండాలని కోరుకుంటాను తప్ప లిటిగేషన్ పెంచాలనే ఉద్దేశ్యం లేదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఈ రోజు వేకెన్సీ పొజిషన్ చెప్పారు, నేను అవి అన్నీ పబ్లిసైజ్ చేస్తున్నాను. మీ అందరికి ఇన్ఫర్మేషన్ ఇస్తాను అవి అన్నీ చూసుకోవచ్చు. నాకు ఆశ్చర్యం వేసింది ఓవైసీగారు కంప్యూటర్ ఎడ్యుకేషన్ని హైస్కూల్సులో ఆపుచేసే పరిస్థితికి వచ్చారు. కాని మోడరన్ డేస్లో అవి కూడా అవసరం . నేను అన్నీ మెకనెజ్డుగా వెళ్లిపొమ్మని చెప్పలేదు. ఏది వచ్చినా మళ్లీ మనిషియొక్క పనితనంతోనే పనులు అవుతాయి. ఆ విధంగా చిన్నపిల్లలను కంప్యూటరైజెషన్తో ఓరియంటేషన్తో తీసుకుపోవలసిన అవసరం వుంది. ప్రపంచం అంతా ఆ డైరక్షన్లో పోయినప్పుడు మనం కూడా దీని మంచిచెడులు ఆలోచించుకొని ఏ విధంగా ప్రోత్సహించవలసిన అవసరం వుంది. నోముల నరసింహయ్యగారు డ్రాప్ఔట్సు లైవ్లీహుడ్ పెట్టారు వారి ఉద్దేశ్యం కమ్యునిజం పర్మినెంటుగా ఉండాలని ఎక్కడ అందరు అభివృద్దిఅయిపోతే సమస్యలు తగ్గి కమ్యునిజాన్ని మర్చిపోతారని భయంతోనే ఎప్పుడు పేదరికాన్ని పెట్టాలని ఆలోచిస్తూ వుంటారు . నేను అది ఆలోచించడం లేదు. అందరూ బాగా బాగా చదువుకొని అందరికి బాగా ఉపాధి అవకాశాలు వచ్చి ఈ రాష్ట్రంలో పేదరికంపోతే కమ్యునిజాన్ని దాని సిద్దాంతాలు మర్చిపోతారు బ్రహ్మాండంగా ముందుకుపోయే అవకాశం ఉంటుంది. ఆ విధంగా రష్యా, చైనా మర్చిపోతున్నాయి. చైనాలో కమ్యునిజం పెట్టుకొని పొల్టికల్ రిఫార్మ్స్ తేకుండా ఎకనమిక్ రిఫార్మ్స్ తెచ్చారు. రష్యాలో పొల్టికల్ రిఫార్మ్స్ కుపోయి ఎకనమిక్ రిఫార్మ్స్ మర్చిపోయారు. అందు వల్ల రష్యాదెబ్బతిన్నది, చైనా ప్రాస్పరస్ అవుతావుంది. ఇవి అన్నీ వక్రీకరించి మాట్లాడారు

నరసింహయ్యగారు. చరిత్రను మనకే నేర్పిస్తే ఎట్లా ఉంటుంది మీరు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. అది చరిత్ర, చరిత్రను మర్చిపోవద్దండీ ఇది వాస్తవం కూడా. అందుకని ఇంకొకప్రక్క చూస్తే రష్యాలో ఉండే సహజవనరులు ప్రపంచంలో ఎక్కడ లేవు. కాని అక్కడ వచ్చినటువంటి మార్పులు వల్ల వాళ్లు వూహించనటువంటి విధంగా పోయి దెబ్బ తిన్నారు తప్ప ఇంకొకటి లేదు. చైనా రైట్ డైరక్షన్‌లోపోయి పేదరిక నిర్మూలనకు, సంపదలో ముందుకు పోతున్నారు. చైనాలో ఉండే కమ్యునిజం అజేయం, ఇండియాలో ఉండే కమ్యునిజం మాత్రం ఉండదు, అదే డిఫరెన్సు. వారిని చైనా కమ్యునిజంలోకి రమ్మనిమని కోరుతున్నాను వారు మాత్రం వచ్చే పరిస్థితి లేదు. ఈరోజు కాని రేపు కాని ఇండియాలో ఉన్న కమ్యునిష్టులు చైనా ను ఫాలో అయితే తప్ప వారు సర్వైవ్ కాలేరు. అది వాస్తవం . వారు చూడ పోతున్నారు చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ప్రతి ఒక్క దానికి పేదరికం లింక్ చేస్తున్నారు. వేరే రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో లిట్రసీ తక్కువ వుంది కాని వేరే రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో పేదరికం కూడా తక్కువ వుంది. ఈ విషయాన్ని మర్చిపోకూడదు. నిన్న నేను చెబుతూ రూరల్ పావర్టీ మన రాష్ట్రంలో 11 శాతం వుంది అదే లిట్రసీ అయితే విపరీతంగా వుండే అవకాశం వుంది. ఈ రెండింటికి కొన్ని సంబంధాలు ఉన్నా ఎక్కడెక్కడ ఒరియంటేషన్‌చాలా ముఖ్యం మీకు తెలియచేసుకుంటున్నాను. కొన్ని సమస్యలు కూడా చెప్పారు. ఎంఆర్‌పిలు, ఎంఎల్‌ఒలు, ఎంయుఒలు కొంత డూప్లికేషన్ ఉంది వీళ్ల అందరిని పని చేయించాలని చెప్పారు అది కూడా తప్పకుండా ఎగ్జామిన్ చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. శాసన సభలో నేను చదవుల పండుగ పెట్టి అందరిని చదివిద్దామని అంటే మాకు జూనియర్ కాలేజిలు ఇస్తారా, డిగ్రీ కాలేజిలు ఇస్తారా? లేదా? అంటున్నారు. ఇవ్వవలసిన కాలేజిలు ఇచ్చాము, అవి కూడా పరిశీలిద్దాము, ఎప్పుడైనా అవకాశం వస్తే ఏ విధంగా ఇవ్వాలనో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. అచ్చన్నాయుడుగారు ఒక మంచి పాయింటు చెప్పారు. ప్రాజెక్ట్సు ఏరియాల్లో మొబైల్ లేబర్ ఉంటారు, టెంపరరీ స్కూల్సు పెట్టి వాళ్లను కూడా చదివిసే ఇల్‌లిట్రసీ కంట్రోల్ అయ్యే పరిస్థితి వస్తుంది అది చేయమని చెప్పడం జరిగింది. ఇది కూడా నేను ఎగ్జామిన్ చేస్తాను. ఆ విధంగా ఎక్కెడెక్కడ ప్రాజెక్ట్సు ఏరియాస్ ఉన్నాయో అక్కడ స్పెషల్ స్కూల్సు పెట్టి మొబైల్ స్కూల్సు పెట్టి మొత్తం ఆ విధంగాచేసే అవకాశం వుంది ఆ విధంగా ఆలోచిస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. విద్యా వాలంటరీస్‌ను 100 శాతం ఇప్పుడే రిక్రూట్ చేస్తు న్నాము. ఏ మాత్రం కూడా టైమ్ వేస్టు చేయకుండా చేస్తామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. పాపారావుగారు మాట్లాడినప్పుడు కౌన్సిలింగ్ కోసం టీచర్సు సమస్య వస్తావుంది లోకల్ పీపుల్‌ను వేయమని అడిగారు. కౌన్సిలింగ్ విషయంలో మనం పద్దతి ప్రకారం చేశాము. రిమోట్ ఏరియాను దృష్టిలో పెట్టుకొని అక్కడ నుంచి ఎవరైనా టీచర్‌పోతే కంపల్‌సరిగా ఈయనపోయి ఆయన్ను రిలీవ్ చేస్తేతప్ప రిలీవ్ చేయవద్దు అని చెప్పి ఆర్డర్సు ఇచ్చాము. వీలైతే విద్యావాలంటరీస్ అందరిని టౌన్ ఏరియాలో ఎక్కువగా పెట్టుకొని మారుమూల ప్రాంతంలో రెగ్యులర్ టీచర్‌ను పెట్టుకోమంటున్నాము. దానివల్ల కొంత సమస్యపరిష్కారం అవుతుంది అప్పటికి రాకపోతే విద్యా వాలంటరీస్‌ను పెట్టుకుంటామని మీకు తెలియచేసుకుంటున్నాను. బుద్దప్రసాద్ టీచర్సుయొక్క అసోషియేషన్సుతో మాట్లాడమన్నారు, ఇది మంచి సలహా తప్పకుండా మాట్లాడదాము, వాళ్లను కూడా ఇన్‌వాల్వు చేయవలసిన అవసరం వుంది, నేను కూడాఒక మీటింగ్‌కు పిలుస్తాను చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. వారు చైనా, మలేషియా, సింగ్‌పూర్‌లను ఈ దేశంతో కంపేర్ చేశారు. 20,30 సంత్సరాలకంటే ముందు వారు మన కంటే అద్వాన్నంగా ఉన్నారు. ఈరోజు వారు ముందుకు పోగలిగారు, మనందరం కూడా పట్టుదలతో వుంటే రాబోయో 5 సంవత్సరాలలో నాకు ఏమాత్రం అనుమానం లేదు వంద శాతం లిట్రసీ కాకుండా నాలెడ్జి స్టేట్ అనుకుంటున్నామో దీనికి ముందుకుపోయే అవకాశలు ఉన్నాయని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా తక్కువ లిట్రసీ ఉంది దానికి కారణం చాలామంది లేబరు వెళ్లి పోవడం, ఇంటిలో పిల్లలను వదిలివేసి వెళ్లడం కొంతమంది పిల్లలను కూడా తీసుకొని వెళ్లిపోవడం ఇలాంటివి అన్నీ జరుగుతున్నాయి. దీనిని కూడా మనం ఎగ్జామిన్ చేసుకొని ఏ విధంగా ఆ జిల్లాలో లిట్రసీ పెంచుతామో, స్కూలు, టీచర్ సమస్య లేదు. వారిని స్కూలుకు తీసుకురావలసిన అవసరం వుంది. ఎక్కువగా మాట్లాడి ప్రజల్లో ఎడ్యుకేషన్ తేవల్సిన అవసరం వుంది . ఈ రోజు లైబ్రసీ అన్నీ కూడా ఎక్కువ వుంటే పోస్టు లిట్రసీ ఇవి అన్నీ కూడా ఉంటాయి అని చెప్పడం జరిగింది, ఇది కూడా ఎగ్జామిన్ చేయించాలని మీకు తెలియచేసుకుంటున్నాను. బ్రిడ్జి స్కూల్సు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయి. రాష్ట్రంలో లో లెట్రసీ ఎక్కడ ఉన్నదో ఆడపిల్లలు ఎక్కడ చదువుకోలేదో అక్కడ ఈ బ్రిడ్జి

స్కూల్సు వారి కోసం  పెట్టాము చాలా వరకు ఇంప్రూవ్ అయినది .  ఇంకా ఈ అనుభావాలు తీసుకొని ఎక్కడెక్కడ అవసరమో చూసుకొని మనం చేసే అవకాశం వుంది. ఈ రోజు దగ్గర, దగ్గర 500 రెసిడెన్షియల్ స్కూల్సు, బ్రిడ్జి స్కూల్సు ఉన్నాయి.  భారత దేశంలో ఎక్కడ లేవు ఇంత పెద్ద ఎత్తున  ఆ విధంగా పెట్టుకొని దీని  ఫలితాలు స్పష్టంగా కనపడుతున్నాయని మీకు తెలియచేసుకుంటున్నాను.  ప్రతి మండలంలో రెసిడెన్షియల్ స్కూలు పెట్టమని శివరామిరెడ్డిగారు అడిగారు, ప్రతి మండలానికి పెట్టలేము కాని నియోజకవర్గంలో ఒక రెసిడెన్షియల్  స్కూలు అయితే  శాంక్షన్ చేస్తాము.   ఎక్కడైన గ్యాప్‌లు వుంటే ఫైనలైజ్ చేస్తామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. బుచ్చయ్యాచౌదరిగారు మాట్లాడుతూ డాక్వా సంఘాల గురించి చెప్పారు. ఈ రాష్ట్రంలో ఫిమేల్  లిట్రసీ బ్రహ్మాండంగా అభివృద్ధి కావడానికి కారణం డ్వాక్రా, డాక్వా సంఘాలు బ్రహ్మాండమైన అవేర్‌నెస్ వచ్చింది. వాళ్లు చదువుకుంటున్నారు, పిల్లలను చదివిస్తున్నారు,  భర్తలను చదువుకోమని  చెప్పి ప్రోత్సహించే పరిస్థితికి వచ్చారు. ఇది శుభ పరిణామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను.

మ.2.30

ఎడ్యుకేషన్ ఫండ్ పెట్టాలని, అవసరమైతే ఒక నెల శాలరీ ఇస్తామని చెప్పారు.  ఇది కూడా ఒక మంచి ఆలోచన.  క్రొత్తగా విద్యానిధిని తీసుకువస్తాము.  వాలంటరీగా దాతలనుండి, ప్రజలనుండి, ఇతరులనుండి వచ్చే విరాళాలు తీసుకుని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం వినియోగించుకోవచ్చు.  దీనిని తప్పకుండా పరిశీలిస్తాము.   టెక్స్ట్‌బుక్స్ విషయమై రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు.  సింగిల్ కలర్ బుక్స్ 97.3% వెళ్లాయి, మల్టి కలర్ బుక్స్ 75% వెళ్లాయి.  ఒక వారం రోజులలో అన్నింటికీ పుస్తకాలు వెళతాయి.  ఆవిధంగా కూడా యాక్షన్ తీసుకుంటున్నాము.  స్కూల్ బిల్డింగ్స్ కొన్ని కట్టుకున్నాము, ఇంకా చాలా కట్టుకోవాలి, అందుకు డబ్బు అవసరమున్నది. స్కూల్ బిల్డింగ్స్ కట్టుకోవటానికి ముందే టీచర్స్‌కు క్వార్టర్స్ కావాలంటే సాధ్యంకాదు.  నిన్నటివరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు.  మారుమూల ప్రాంతాల్లో ఉండి ఉద్యోగానికి వచ్చినవారు మరలా గ్రామీణ ప్రాంతాలోనే ఉండలేమనుకునే ఆలోచన మంచిది కాదు.  తప్పకుండా అక్కడే  ఉండాలి. ఉద్యోగం చేసేప్పుడు అక్కడే ఉండి పిల్లలకు చదువు చెప్పాలి.  అదేమాదిరిగా టీచర్ పోస్ట్స్, హైస్కూల్స్ విషయం చెప్పారు, అవన్నీ కూడా ఆలోచిస్తాము. ఎక్కడైతే వేకన్సీస్ ఉన్నాయో అవన్నీ వర్కౌట్ చేస్తున్నాము.  తప్పకుండా పాజిటివ్‌గా ఆలోచించి అన్ని స్కూల్స్‌లో ఉన్న ఖాళీలను భర్తీచేస్తాము.

అక్బరుద్దీన్ ఒవైసీగారు మాట్లాడుతూ పేదపిల్లలు గవర్నమెంట్ స్కూల్స్‌లో చేరటంలేదన్నారు.  ఎమ్.ఎల్.ఎ.లు, ఇతర ప్రజాప్రతినిధ పిల్లలు ఆ స్కూల్స్‌లో చేరితే చాలావరకు బాగుంటుందని వారు చెప్పారు.  ఇది వాస్తవం.  అటువంటి మంచి స్కూల్స్‌కు కొన్ని ఇన్సెంటివ్స్ ఇచ్చి ఏవిధంగా ప్రోత్సహించాలో ఆవిధంగా ప్రోత్సహిస్తామని చెబుతున్నాను.  హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ను ఒక ఎగ్జాంపుల్‌గా చెప్పారు.  భారతదేశం మొత్తంలో డెహ్రాడూన్ స్కూల్ తరువాత రెండవ స్థానంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఉండేది.  అనేక కారణాలవల్ల, అక్కడ కూడా రాజకీయాలు ఎక్కువై ఆ స్కూల్‌ను నేడు ఈ పరిస్థితికి తీసుకువచ్చాము. దీనిని  రివైవ్ చేసుకోవాలి.  హైదరాబాద్ పబ్లిక్ స్కూల్  మంచి సెంటర్‌లో ఉంది.  అంత మంచి సెంటర్ ఎక్కడా దొరకదు.  దీనిని ఎట్లాగైనా రివైవ్ చేసుకోవాలి.  అదేవిధంగా వారు ఉర్దూ రెసిడెన్షియల్ స్కూల్ విషయం చెప్పారు.  ల్యాండ్ కోసం కలెక్టర్‌గారికి ఇమ్మీడియెట్‌గా చెబుతాను.  మీరు కూడా చూస్తే ఇమ్మీడియెట్‌గా ఇస్తామని చెబుతున్నాను.

పుష్పలీలగారు మాట్లాడుతూ ఎడ్యుకేషన్‌కు టాప్ ప్రయారిటి ఇవ్వాలని చెప్పారు.  రాజకీయ నాయకుల ఆలోచనా విధానంలో మార్పురావాలి.  మీ అందరిలో మార్పు వచ్చి ఏ పార్టీ అయినాసరే 100% లిటరసీపట్ల నిబద్ధత కలిగి ఉన్నట్లయితే దేశంలో అన్ని రంగాల్లో డెవలప్‌మెంట్ ఆటోమేటిక్‌గా వస్తుంది.  ప్రపంచంలో ఎక్కడ చూసినా అభివృద్ధి చెందిన దేశాలు లిటరసీపైనే ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాయి.  విద్యకు ప్రయారిటి ఇచ్చి వారు అభివృద్ధి సాధించగలిగారు.  జలీల్‌ఖాన్‌గారు మాట్లాడుతూ ఉమెన్ జూనియర్ కాలేజ్ నేను ఇస్తానని చెప్పానన్నారు.  విజవాడవంటి ప్రాంతంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఇస్తానని

ఎప్పుడూ కూడా చెప్పి ఉండను. గిరిజన ప్రాంతాల్లో ఇస్తున్నాము. వారు నాకు రిప్రజెంటేషన్ ఇచ్చి ఉండవచ్చు. ఎన్.టి.ఆర్. చదివిన కాలేజీను నేను చూశాను, వారు కొంత చెప్పారు. అవన్నీ ఆలోచించుకుందాము. అది ప్రైవేట్ కాలేజ్ అనుకుంటాను.

శ్రీ జలీల్‌ఖాన్: కాదు సర్, అది గవర్నమెంట్ కాలేజ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇక్కడ మా అధికారులు ఉన్నారు. ఏవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలో తప్పకుండా ఆవిధంగా చేస్తాము. నేను చూసినప్పుడు ఆ ప్రెమిసిస్‌లో కొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయమని చెబుతాను. అన్నింటికంటే ముఖ్యంగా ఎమ్.ఎల్.ఎ.లలో తాము ఏమి చేయాలనే అనుమానం ఉన్నది. ఎమ్.ఎల్.ఎ.లు వారివారి నియోజవర్గాల్లోగల కాన్‌స్టిట్యుయెన్సీ లిటరసీ రెవ్యూ కమిటీకి ఛైర్మన్లు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: కన్వీనర్ ఎవరు? దానిపై ఇప్పటివరకు ఆర్డర్స్ ఇవ్వలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: డెప్యూటి డైరెక్టర్, అడల్ట్ ఎడ్యుకేషన్ కన్వీనర్‌గా ఉంటారు. అక్కడ మీకేమైనా ఇబ్బందులు ఉంటే I will send fresh orders today itself. కాన్‌స్టిట్యుయెన్సీ లెవెల్లో ఉన్న లిటరసీ రెవ్యూ కమిటీలో మీరందరూ వర్క్‌ౌట్ చేయండి. మీరు టీచర్స్‌తో మీటింగ్స్ పెట్టటం, ఎడ్యుకేషన్ కమిటీ మీటింగ్స్ పెట్టటం, మీటింగ్స్‌కు వెళ్లినప్పుడు దీనిపై మాట్లాడటం, చదువుల పండుగ వచ్చినప్పుడు మీరందరూ వెళ్లి ఎక్కడైనా ఛైల్డ్ లేబర్ ఉంటే గట్టిగా చెప్పి కేసులు బుక్‌చేయించటం, పెనాల్టీ కలెక్ట్ చేయించటం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. మొహమాటానికి వెళ్లి నాకెందుకులే అని అనుకోవటం మంచిది కాదు. లా వయొలేట్ చేసి చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరీ చేయిస్తే వారిని కంట్రోల్ చేయాలి. రాష్ట్రంలో ఉన్న ప్రజానీకాన్ని, ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులను కోరుతున్నాను. చదువు అనేది చాలా ముఖ్యమైనది. మనందరిలో ఒక ధ్యేయం ఉండాలి. 5 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరూ ఉండవలసిన స్కూల్ తప్ప మరొకటి కాదు. ఆవిధంగా కాకుండా ఎవరైనా చిన్నపిల్లలను కార్మికులుగా ఉపయోగించుకుంటే అది నేరం అవుతుంది. ఆఫీసు పనులకు, ఇంటి పనులకు వారిని ఉపయోగించుకుంటే నేరం అవుతుంది. 2వ తారిఖునుండి 11వ తారీఖువరకు జరిగే చదువుల పండగలో, ఎమ్.ఎల్.ఎ.లు, స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు, ఎన్.జి.ఓ.లు, టీచర్లు, జిల్లా యంత్రాంగం, ఇంటలెక్చ్యువల్స్ మొదలైనవారందరూ భాగస్వాములై ఈ రాష్ట్రంలో రాబోయే 2005 సంవత్సరం నాటికి నూటికి నూరుశాతం లిటరసి సాధించేవిధంగా ముందుకుపోవాలని కోరుతున్నాను. ఈ విషయం ప్రతి ఒక్క అసెంబ్లీ సమావేశాలలో రెవ్యూ చేసుకుందాం. ఈసారి జిల్లాలవారీగా కాకుండా నియోజకవర్గవారీగా లిటరసి ఫిగర్స్ ఇస్తాను. ఆ దిశలో మీరందరూ ప్రజలను చైతన్యవంతులను చేయాలి. చదువుకోకపోతే ఏమవుతుందిలే అనే నిర్లక్ష్య భావం ప్రజలలో ఉన్నది. అటువంటివారికి కూడా చదువు ఉపయోగం చెప్పి ముందుకుతీసుకుపోవాలి. ఇది చాలా మంచి కార్యక్రమం. దీనిలో మీరందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను.

Mr. DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 2.38 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 25th day of July, 2002)